శ్రీకాకుళం జెడ్‌పి కార్యాలయం వద్ద ఆందోళన

కదం తొక్కిన విద్యార్థి లోకం

- ఫీజు రీయంబర్స్‌మెంట్, జిఒ 77 రద్దు కోసం కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 27 | విజయవాడ, మంగళవారం 26 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 26 August 2025 | Rs

పసిడితో మెరిసిన మీరాబాయి

- కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్

8

పింఛన్లు తొలగించి మా పొట్టకొట్టొద్దు

రద్దు నోటీసులతో ఆత్మహత్యలు • శ్లాబుల మార్పులతో అన్యాయం

వికలాంగుల ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్లు

విశాఖ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు

ప్రజాశక్తి- యంత్రాంగం

అనర్హుల పేరుతో అసలైన వికలాంగుల పింఛన్లు తొలగించి తమ పొట్టకొట్టొద్దని వికలాంగులు తీవ్ర ఆవేదన చెందారు. పింఛను శ్లాబుల్లో మార్పులు చేసి తక్కువ పింఛను వచ్చే స్లాబుకు తమను పరిమితం చేయడంపై కన్నీటిపర్యంతమయ్యారు. కొద్ది రోజులుగా వికలాంగుల పింఛన్లు రద్దు చేస్తున్నట్టు పేర్కొంటూ ప్రభుత్వం నుంచి అందుతున్న నోటీసులపై వారంతా సోమవారం ఆందోళనలకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్), ఇతర వికలాంగుల సంఘాల ఆధ్వర్యాన పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను, బాధను వ్యక్తపరిచారు. అన్ని అర్హతలూ ఉండి పింఛను కోల్పోయిన వారు, వారి కుటుంబీకులు తరలివచ్చి రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాన్ని ఎత్తిచూపారు. వీల్‌ఛైర్లకు, మంచాలకు పరిమితమైన వారి పింఛన్లను సైతం చంద్రబాబు ప్రభుత్వం ఆపేసిందంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. పింఛను రద్దు నోటీసులతో తమ సహచరులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ల గ్రీవెన్స్‌ల్లో వినతిపత్రాలు అందజేశారు. విశాఖలో జరిగిన ధర్నాలో ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు లక్ష మంది పింఛన్లు రద్దయినట్టు వస్తున్న వార్తలతో వికలాంగులు తీవ్ర కలత చెందుతున్నారన్నారు. 85 శాతం కన్నా పైబడ్డ వారికి గతంలో రూ.15 వేలు ఇవ్వగా, ఇప్పుడు ఆ వైకల్య శాతాన్ని తగ్గించి పింఛను స్లాబ్‌ను రూ.6 వేలుకు మార్చివేశారని తెలిపారు. 60 ఏళ్ల వయస్సు పైబడ్డ వికలాంగుల పింఛన్లను రూ.15 వేలు, రూ.6 వేల కేటగిరీ నుంచి మార్చి వృద్ధాప్య పింఛను కేటగిరీ రూ.4 వేలుకు తగ్గించారన్నారు. అర్హులైన వికలాంగుల పింఛన్లు రాష్ట్ర వ్యాప్తంగా రద్దయ్యాయని తెలిపారు. అనకాపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నాలో వేదిక జిల్లా కార్యదర్శి బుగిడి నూకప్పారావు మాట్లాడారు. పింఛన్ల రద్దు నోటీసులు అందుకున్న వారు తిరిగి అప్పీలు చేసుకుని, వైకల్యాన్ని నిర్ధారించుకుంటే పింఛను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆ ప్రక్రియ కఠినతరంగా ఉందన్నారు. వికలాంగులను ఆఫీసుల చుట్టూ తిరగాలని చెప్పడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ధర్నాలకు వికలాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాజమహేంద్రవరం, అనంతపురం కలెక్టరేట్ల ఎదుట వికలాంగులు బైఠాయించి నిరసన తెలిపారు. తిరుపతి, కృష్ణా, భీమవరం, ఏలూరు, పార్వతీపురం మన్యం, విజయనగరం, నెల్లూరు కలెక్టరేట్ల వద్ద వికలాంగులు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. అనంతపురం కలెక్టరేట్ వద్ద మిగతా 7లో

రామలింగారెడ్డి (ఫైల్)

పింఛను తొలగింపుతో వికలాంగుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-ముప్పాళ్ల (పల్నాడు జిల్లా)

పింఛను నిలిపివేస్తున్నట్టు నోటీసులు ఇవ్వడంతో మనస్తాపం చెందిన వికలాంగుడు ఆత్మహత్య చేసుకున్నారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం చాగంటి వారిపాలెంలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఎం.రామలింగారెడ్డి (48)కి దృష్టిలోపం ఉంది. 40 శాతం లోపం ఉండడంతో రెండేళ్ల నుంచి పింఛను పొందుతున్నారు. సదరం ధృవపత్రాల పరిశీలనలో భాగంగా గత ఏప్రిల్‌లో రామలింగారెడ్డికి నోటీసులు ఇచ్చారు. వైద్య పరీక్షలకు వెళ్లగా 40 శాతం కన్నా తక్కువ అంధత్వం ఉందని వైద్యులు సర్టిఫికెట్ జారీ చేశారు. దీంతో ఈనెల 21న అధికారులు పింఛను నిలిపివేస్తున్నట్టు నోటీసులు ఇచ్చారు. ఈ వైద్య పరీక్షలపై సంతృప్తి చెందకపోతే మరోసారి వైద్య పరీక్షలకు వెళ్లాలని నోటీసులో పేర్కొన్నారు. పింఛను తొలగిస్తున్నట్టు ఇచ్చిన నోటీసుతో మనస్తాపం చెందిన రామలింగారెడ్డి.. చాగంటివారిపాలెంలో ఎన్ఎస్‌పి కార్యాలయ ప్రాంగణంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పింఛను తొలగించడంతో తన భర్త మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడనీ ఆయన భార్య రామలింగమ్మ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు పోలీసులు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమేశ్వరరావు తెలిపారు.

కుటుంబ కలహాలే కారణం : కలెక్టర్

ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాల నేపథ్యంలో రామలింగారెడ్డి బలవన్మరణానికి పాల్పడినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు.

మండలానికో జన ఔషధి స్టోర్

- అమరావతిలో నేచరోపతి యూనివర్సిటీ
- త్వరలో ఎన్టీఆర్ బేబి కిట్స్
- వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతి మండలంలోనూ జన ఔషధి స్టోర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చర్య ద్వారా పేదలపై భారం తగ్గుతుందని చెప్పారు. జన ఔషధి స్టోర్లు పెట్టేందుకు బిసి కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న వైద్య కళాశాలల పురోగతిపై ఆరా తీశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి వెయ్యిమందికి 3 బెడ్లు ఉండాలని సూచించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దీని ప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని, దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఆరోగ్య రథం ప్రతి పల్లెలోనూ మొబైల్ వైద్య సేవలు అందించాలని చెప్పారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. ఎన్టీఆర్ బేబీ కిట్స్‌ను పరిశీలించిన ఆయన త్వరలోనే దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆస్పత్రులకు రావడం కంటే అనారోగ్యం పాలవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడేలా ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. దీనికోసం యోగా, నేచరోపతిని ప్రోత్సాహించాలని తెలిపారు. యోగా ప్రచార పరిషత్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించాలని తెలిపారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెర్కిన్స్ ఇండియా-ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ ఏర్పాటుపై ఆ కంపెనీల సంస్థల ప్రతినిధులు చంద్రబాబును కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు.

పలు దేశాల వైద్య నిపుణులుసిఎంతో భేటీ

ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్‌కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులు సిఎంతో సోమవారం సమావేశమయ్యారు. వైద్య ఆరోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల మిగతా 7లో

సుదర్శన్‌రెడ్డిపై వ్యాఖ్యలు సరికాదు

- అమిత్ షాపై మాజీ న్యాయమూర్తుల విమర్శ

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాలు ఉమ్మడి అభ్యర్థిగా నిలిపిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పలువురు మాజీ న్యాయమూర్తులు తప్పుపట్టారు. సల్వాజుడుం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును షా తప్పుగా అర్థం చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పేరు పెట్టి విమర్శలు చేయవద్దని హితవు పలికారు. 'సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సాయం చేసిన వ్యక్తి. ఆయన సల్వాజుడుం తీర్పు ఇచ్చారు. ఆ తీర్పు ఇవ్వకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమై ఉండేది. సల్వాజుడుం తీర్పు ఇచ్చిన భావజాలం ద్వారా ప్రేరణ పొందిన వ్యక్తి ఆయన' అని అమిత్ షా తీవ్రమైన ఆరోపణ చేశారు. ఒకప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేసిన కురియన్ జోసెఫ్, మదన్ బి లోకుర్, జె.చలమేశ్వర్ సహా 18 మంది మాజీ న్యాయ మూర్తుల నుంచి అమిత్ షా ప్రకటనను తప్పుపడుతూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ రాజకీయవేత్త కోర్టు తీర్పుకు 'పక్షపాత పూరితంగా తప్పుడు అర్థాన్ని' ఇవ్వడం న్యాయ మూర్తులను కలవరపాటుకు గురిచేస్తుందని వారు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు నక్సలిజాన్ని కానీ, దాని భావజాలాన్ని కానీ స్పష్టంగా లేదా బలవంతపు సూచన ద్వారా సమర్థించలేదని గుర్తు చేసింది. 'భారత ఉప రాష్ట్రపతి పదవి కోసం జరిపే ప్రచారం సైద్ధాంతిక పరమైనదే అయినప్పటికీ దానిని నాగరికంగా, గౌరవప్రదంగా నిర్వహించవచ్చు. ఏ అభ్యర్థి భావజాలాన్ని అయినా విమర్శించడం తగదు' అని మాజీ న్యాయమూర్తులు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన మాజీ న్యాయమూర్తుల్లో ఎకె పట్నాయక్, అభయ్ ఓకా, గోపాల గౌడ, విక్రమ్‌జిత్ సేన్ కూడా ఉన్నారు. వీరితో పాటు హైకోర్టు మాజీ న్యాయమూర్తులు... కె.చంద్రు, అంజనా ప్రకాష్, సి.ప్రవీణ్ కుమార్, ఎ.గోపాల్‌రెడ్డి, జి.రఘురామ్, కె.కన్నన్, బి.చంద్రకుమార్, కైలాష్ గంభీర్, సీనియర్ అడ్వకేట్ సంజయ్ హెగ్డే, ప్రొఫెసర్ మోహన్ గోపాల్ కూడా సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు. అమిత్‌షా ప్రకటనపై సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ తీర్పు ఇచ్చింది సుప్రీంకోర్టు తీర్పు అని, దానిని హోం మంత్రి పూర్తిగా చదివి ఉంటే సందర్భాన్ని అర్థం చేసుకుని ఉండేవారని చెప్పారు. 2011లో సల్వా జుడుంపై తీర్పు ఇచ్చిన సుప్రీం బెంచ్‌లో సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జార్ సభ్యులు. సల్వాజుడుంను రద్దు చేయాలని బెంచ్ ఆదేశించింది. మావోయిస్టుల తిరుగుబాటును ఎదుర్కోవడానికి గిరిజన యువకులను ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించుకోవడం చట్టవిరుద్ధమని తీర్పు చెప్పింది.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు తిరుమల శ్రీదేవి ఎంపిక

ప్రజాశక్తి - భీమునిపట్నం (విశాఖపట్నం)

జివిఎంసి మూడో వార్డు పరిధిలోని పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల శ్రీదేవి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. 'ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ టీచింగ్' అంశాన్ని ఆధారంగా చేసుకుని జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక ప్రక్రియ జరిగింది. ఉపాధ్యాయ వృత్తిలో అనుభవం, బోధించే విధానం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న విద్యా శాఖ నిపుణుల బృందం జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది. జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖాధికారి, రాష్ట్ర స్థాయిలో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, జాతీయ స్థాయిలో కేంద్ర విద్యాశాఖ అధికారులతో కూడిన నిపుణుల బృందం పరిశీలన అనంతరం ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆమె సోమవారం తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన టీచర్స్ డే సందర్భంగా న్యూఢిల్లీలో రాష్ట్రపతి నుంచి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకోనున్నట్లు తిరుమల శ్రీదేవి చెప్పారు.

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ట్రంప్ ఆదేశాలకు లొంగిపోతున్నారు
- ఉపరాష్ట్రపతి రాజీనామా వెనుక రాజకీయ డ్రామా
- ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్న కేంద్రం
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నడూ లేనివిధంగా ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టబడిందని, దీనికి ఆర్ఎస్ఎస్-బిజెపి విధానాలే కారణమని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తెలిపారు. ప్రజల ఓటు హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభకు హాజరైన ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ప్రజా స్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు అత్యంత ప్రమాదంలో పడ్డాయన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం, వామపక్షాలు బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అత్యవసర రాజీనామాకు కారణాలను కేంద్రం దేశ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎందుకు నిర్వహిస్తున్నారు? ఏ రాజకీయ కారణంతో రాజీనామా చేయించారు? అని ప్రశ్నించారు. ఇండియా వేదిక అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పోటీలో నిలబెట్టామని, ఆయన రాజ్యాంగ హక్కుల పరిరక్షకుడని తెలిపారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పార్లమెంటు వంటి ప్రజాస్వామ్య నిలయాన్ని అబద్ధాల వేదికగా మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను నక్సలైట్ల పేరిట చంపేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెహల్గామ్ తీవ్రవాద దాడిని రాజకీయ ప్రయోజనా లకు వాడుకోవడం అత్యంత హేయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పగానే యుద్ధం ఆపిన మోదీ... కశ్మీర్ సమస్యను ఆయనతో పరిష్కరింపజేయాలనుకోవడం దేశానికి, దేశ సార్వభౌమాధికారానికి గొడ్డలి పెట్టువంటిదని తెలిపారు. మోడీని పావుగా ట్రంప్ వాడుకుం టున్నారని, రష్యా-భారత్ ఆర్థిక సంబంధాలను బలహీనపరచాలన్న ఉద్దేశమే దీని వెనుక ఉందని వివరించారు. దేశ సమైక్యతను మిగతా 7లో

కార్మికవర్గం ఐక్యంగా విస్తృత పోరాటాలు

- సిఐటియు జాతీయ అధ్యక్షులు కె హేమలత పిలుపు

మచిలీపట్నంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, మచిలీపట్నం అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తోన్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా చేస్తోన్న కుట్రలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత పిలుపునిచ్చారు. 'దేశంలో కార్మికులు, ఉద్యోగుల ముందున్న సవాళ్లు - పరిష్కార మార్గాలు' అనే అంశంపై కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో రైల్వేస్టేషన్ సమీపంలోని శుభం కల్యాణ మండపంలో సోమవారం జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. కృష్ణా జిల్లా కార్మికోద్యమ నిర్మాత కె.మధుసూదన్‌రావు స్మారక ఉపన్యాసంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.ధనుంజయరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ నేటి ప్రభుత్వాల అరాచక ఏలుబడిలో కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేయడం నేరంగా భావిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా, ర్యాలీ చేయాలంటే పోలీసులు అనుమతి కావాలంటున్నారని, ఉద్యమాలకు పిలిపిస్తే నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని వివరించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందన్నారు. కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్లు, నల్ల చట్టాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం ఒత్తిడి చేస్తోందని తెలిపారు. దేశంలో బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన వారుగా చిత్రీకరిస్తూ, దేశం నుంచి వెళ్లగొట్టేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. బీహార్‌లో ఎస్ఐఆర్ (సర్) పేరుతో లక్షలాది ఓట్లు తొలగించేందుకు పూనుకుంటోందని తెలిపారు. కేరళ వామపక్ష ప్రభుత్వం తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలూ కార్మికుల పని గంటలను పెట్టుబడి దారులు పెంచుకునేందుకు అనుకూలంగా చట్టాలు చేశాయన్నారు. సమానత్వం, ఉపాధి పెంపుదల పేరుతో మహిళలతో రాత్రి పూట కూడా విధులు నిర్వహించేలా పరిశ్రమలకు అనుకూలంగా ప్రభుత్వాలు జిఒలు తెస్తున్నాయని తెలిపారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, 25 ఏళ్లలోపు యువకులు, పట్టభద్రులు 43 శాతం మందికి ఏ విధమైన ఉద్యోగం, ఉపాధి లేకుండా పోయిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేదని, వ్యవసాయ కార్మికుల కుటుంబాలు పనులు లేక పట్టణాలకు వలస పోతున్నాయన్నాయని తెలిపారు. కార్మిక ఉద్యమాలను అణచివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను పెట్టుబడు దారులకు ధారదత్తం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కళ్లెం వెంకటేశ్వరరావు, మాదల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అలీఖాన్‌పై ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవద్దు

- ట్రయల్ కోర్టుకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : అశోక యూనివర్శిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్‌పై దాఖలైన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోరాదని ట్రయల్ కోర్టు న్యాయమూర్తినిటూ సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఆ చార్జిషీట్ ప్రాతిపదికన మహమూదాబాద్‌పై ఎటువంటి అభియోగాలు మోపవద్దని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జో మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ట్రయల్ కోర్టుకు తెలిపింది. ఛార్జిషీట్ కాపీలను మహమూదాబాద్ తరపు న్యాయవాదులు కపిల్ సిబల్, సిద్ధార్థ లూత్రాలకు అందజేయాల్సిందిగా కూడా బెంచ్ ఆదేశించింది.ఆపరేషన్ సిందూర్‌పై ప్రొఫెసర్ అలీఖాన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, వాటిలో ఒకదానిపై చార్జిషీట్ నమోదు కాగా, రెండోదానిపై పోలీసులు క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దాని ఆధారంగా అలీఖాన్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కోర్టు కొట్టివేసింది. తనకు అందిన చార్జిషీట్ కాపీని నిశితంగా పరిశీలించిన సిబల్ మాట్లాడుతూ, తన క్లయింట్ అయిన ప్రొఫెసర్‌పై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని సెక్షన్లు 152 (దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలు) కింద అభియోగాలు మోపారని తెలిపారు.

కృష్ణా జిల్లా పోరంకిలో స్మార్ట్ రైస్‌కార్డులను పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

స్మార్ట్ రేషన్ కార్డుల జారీ

- లబ్ధిదారులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- తొలి విడతలో తొమ్మిది జిల్లాల్లో పంపిణీ

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్, పెనమలూరు, అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సోమవారం ప్రారంభమైంది. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లక్ష్మీనగర్, కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పోరంకి బిజెఆర్ నగర్లలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. పలువురు ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ తొలివిడతలో రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో 1.46 కుటుంబాలకు సెప్టెంబర్ 15లోపు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మంది అందజేస్తున్నాని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.42 కోట్ల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. స్మార్ట్ రైస్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు పొందవచ్చుని, కార్డులోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే లబ్ధిదారుడు ఎప్పుడు సరుకులు మిగతా 7లో

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, తూర్పుగోదావరిలో ఎస్ఎఫ్ఐ నాయకులను బెదిరిస్తూ దూషణలకు దిగిన బొమ్మూరు సిఐ, విజయవాడ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

కదం తొక్కిన విద్యార్థి లోకం

- ఫీజు రీయంబర్స్‌మెంట్, జిఒ 77 రద్దు కోసం ఆందోళనలు
- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- రాజమహేంద్రవరంలో బెదిరింపులకు దిగిన బొమ్మూరు సిఐ
- అసభ్యపదజాలంతో దూషణలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకం కదం తొక్కింది. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జిఒ నంబరు 77 రద్దు చేయాలని, విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నినదించింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు, ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పోలీసులు అత్యుత్సాహంతో రాజమహేంద్రవరంలో, కర్నూలులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికారంలోకి వచ్చి 15 నెలల గడుస్తున్నా విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం లేదని, వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం కాకపోతే చలో విజయవాడ చేపడతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

పోలీసుల అత్యుత్సాహంతో రాజమహేంద్రవరంలో 'చలో కలెక్టరేట్' ఉద్రిక్తంగా మారింది. 'ఆందోళనలకు ఎటువంటి అనుమతీ లేదని పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం నాయకుల నుంచి హ్యాండ్ మైక్ లాక్కున్నారు. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల నుంచి సెల్‌ఫోన్లు లాక్కొన్నారు. అయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకులు నిరసనను కొనసాగించడంతో విద్యార్థి సంఘాల నాయకులపై పత్రికలో రాయలేని భాషతో బొమ్మూరు సిఐ విరుచుకుపడ్డారు. విద్యార్థుల వద్దకు వెళ్లి 'మీరు ఏ కాలేజీ, మిమ్మల్ని ఎవరు పంపించారు?' అంటూ బెదిరింపులకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నేతలను కొద్దిమందిని ఈడ్చి దూరంగా తీసుకెళ్లేందుకు విఫలయత్నం చేశారు.

అనంతరం విద్యార్థి సంఘం నాయకులతో డిఎస్‌పి భవ్యకిషోర్ మాట్లాడారు. డిఆర్ఒ టి.సీతారామయ్య ఆందోళన వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలను విన్నవించడంతోపాటు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలు రూ.మూడువేలు పెంచాలని డిమాండ్ చేశారు. జిఒ 77ను రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

కర్నూలులో కలెక్టరేట్ గేట్లు ఎక్కకుండా పోలీసులు కంచెను ఏర్పాటు చేసినప్పటికీ, గేట్లుఎక్కి లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని నిలువరించారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఎస్ఎఫ్ఐ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట కొనసాగింది. సమస్యలను విన్నవించాలని కలెక్టరేట్ ఎఒ శివరాముడు కోరినా ఎస్ఎఫ్ఐ నాయకులు ససేమిరా అన్నారు. చివరికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు.

విజయవాడ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నానుద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్లలో సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర హైకోర్టు సైతం పేర్కొందని, విద్యార్థులకు తగినన్ని టాయిలెట్స్ లేవని చెప్పినా ప్రభుత్వం స్పందించకపోతే సిగ్గుచేటన్నారు, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుపోతున్నారని, ఫీజులు కట్టలేని విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించిన పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, వేలాది మంది విద్యారులను సమీకరించి చలో విజయవాడ నిర్వహిస్తామని హెచ్చరించారు.

కడప కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలో ఏడు రోడ్ల కూడలి నుంచి జిల్లా పరిషత్ కార్యాయలం వరకూ ర్యాలీ చేపట్టారు. విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, అనంతరం అక్కడ పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకో చేశారు. కాకినాడ జిల్లాలో బాలాజీ చెరువు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతపురంలో సంగమేష్ సర్కిల్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరిలో కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు చేపట్టారు.

శ్రీకాకుళం జిల్లా బూర్జలో ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

యూరియా కోసం బారులు

- కొందరికి అందక ఉసూరుమంటూ వెనుదిరిగిన వైనం

ప్రజాశక్తి - యంత్రాంగం

పంటకు అవసరమైన దశలో యూరియా లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్‌ల వద్ద ఎరువుల నిల్వలు లేకపోవడంతో, ప్రయివేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వచ్చినా యూరియా అందని పరిస్థితి నెలకొంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని సచివాలయాల్లో, రైతుసేవా కేంద్రాలలో సోమవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు.

విజయనగరం జిల్లా రేగిడి మండలంలోని వ్యవసాయ అసిస్టెంట్లు యూరియా పంపిణీ చేస్తారని తెలుసుకున్న సంకిలి, బొడ్డవలస, చిన్నయ్యపేట గ్రామాల రైతులు వర్షానికి లెక్కచేయకుండా గొడుగులతో సంకిలి సచివాలయానికి చేరుకున్నారు. శుక్రవారం సచివాలయానికి 450 యూరియా వచ్చాయి. అయితే వాటిలో 225 యూరియా బస్తాలు వేరే పంచాయతీకి తరలించడంతో ఇక్కడ ఉన్న కొద్దిపాటి యూరియా బస్తాలను సోమవారం పంపిణీ చేశారు. రైతులకు రాయితీతో బస్తా రూ. 270 విక్రయించాల్సి ఉన్నా రూ. 290 తీసుకున్నారు. రేటు పెంచి, చాలీచాలని యూరియా పంపిణీ చేయడంతో వ్యవసాయ అధికారులతో రైతులు వాగ్వివాదానికి దిగారు. దీంతో వ్యవసాయ అసిస్టెంట్లు వెనుతిరిగి ఉంగరాడ సచివాలయానికి జారుకున్నారు. పార్వతీపురం మన్యంజిల్లా సాలూరు మండలం బోరబందలో కొందరికి ఎరువులు అందకపోవడంతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండల కేంద్రంలో ఒక ప్రయివేటు దుకాణానికి శనివారం వచ్చిన 120 యూరియా బస్తాలకు రైతుసేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పోలీసుల కాపలా నడుమ సోమవారం టోకెన్ల జారీ ప్రక్రియను చేపట్టారు. మిగతా రైతులకు అందకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరిగారు. అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం చౌడువాడ పిఎసిఎస్ వద్ద, మునగపాక పిఎసిఎస్ కార్యాలయం వద్దా ఉదయం ఆరు గంటల నుంచే రైతులు బారులు తీరారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదుట చాకిరేవుతో నిరసన తెలుపుతున్న రజకులు

హామీలు అమలు చేయండి

- కలెక్టరేట్ల ఎదుట రజక వృత్తిదారుల ఆందోళన

ప్రజాశక్తి- విజయవాడ, కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల ప్రణాళికలో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ, కర్నూలులో రజక వృత్తిదారులు ఆందోళనలు చేపట్టారు. ఆ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ... వృత్తిదారులు, బిసిలకు సామాజిక రక్షణ చట్టం తీసుకొస్తామని చెప్పి మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటుతో సరిపెట్టారని విమర్శించారు. జిఒ నంబర్ 27 ప్రకారం రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వేలాది దోబీ పోస్టులను భర్తీ చేయాలని, జిఒ నంబర్ 26 ప్రకారం రజక సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్ల అధ్యక్షతన ప్రతి మూడు నెలలకొకసారి సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఇస్త్రీ చేస్తున్న వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, వృత్తిదారులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన నిరసనలు టిడిపి కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరిక లాంటివన్నారు. అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. కర్నూలు కలెక్టరేట్ ముందు బట్టలు ఉతుకుతూ గాడిదలతో వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన చేశారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గురుశేఖర్ మాట్లాడుతూ... రజక కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించాలని, 50ఏళ్లు నిండిన ప్రతి రజకునికి రూ.ఐదువేల పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

' కరేడు రైతులకు అండగా నిలబడని ఎంపి, ఎంఎల్‌ఎలు రాజీనామా చేయాలి'

ప్రజాశక్తి - ఉలవపాడు (నెల్లూరు జిల్లా)

కరేడు రైతులకు అండగా నిలబడని ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే రాజీనామా చేయాలని కరేడు రైతు ఉద్యమ నాయకుడు, 139 బిసి కులాల జెఎసి రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రామం రైతు ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. కరేడులో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా గతంలో ఎంపిని కలిసి వినతిపత్రం సమర్పించినా ఎలాంటి ప్రయోజనమూ లేకుండా పోయిందన్నారు. . బిపిసిఎల్, ఇండోసోల్ పరిశ్రమల కోసం వేల ఎకరాలను కేటాయిస్తున్న సందర్భంగా ఎంపి వాటా ఎంత అని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు నాగేశ్వరరావు గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయకుండా తమ పార్టీ కార్యకర్తలు కొంతమందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ అధిష్టానానికి తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారని విమర్శించారు. రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా వ్యవహరిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30లోపు పోలీసులు విధించిన ఆంక్షలు ఎత్తివేయకపోతే కరేడు నుండి కలెక్టరేట్ వరకు శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించాల్సి వస్తుందని, రైతులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కోడిగుడ్ల వ్యాన్‌తో పరారవుతూ.. పోలీసులను ఢీ కొట్టిన ఆగంతకుడు

ప్రజాశక్తి - సంతనూతలపాడు (ప్రకాశం జిల్లా)

చీమకుర్తిలో కోడిగుడ్ల వ్యాన్‌ను దొంగలించి.. పరారవుతుండగా.. అడ్డుకున్న పోలీసులను ఢీకొట్టిన ఘటన సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చీమకుర్తి జవహర్ హాస్పిటల్ సమీపంలో కోడిగుడ్ల వ్యాన్ నుంచి ఆ వాహనదారుడు లోపల వైపునున్న తన షాపులోకి వెళ్లిన సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆ వాహనాన్ని తీసుకొని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఆ వాహనం సంతనూతలపాడు వైపు వస్తుందని సమాచారం రావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద కానిస్టేబుళ్లు ఆపడానికి ప్రయత్నించారు. ఆగంతకుడు వాహనాన్ని ఆపకుండా కానిస్టేబుళ్లపైకి పోనిచ్చాడు. వాహనం పోలీస్‌స్టేషన్ పక్కనున్న స్థలంలోకి వెళ్లి.. ఆగిపోయింది. వాహనం దిగి నిందితుడు పరారయ్యాడు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ నారాయణరెడ్డి కాలు ఫ్రాక్చర్ అయ్యింది. మరో కానిస్టేబుల్ షరీఫ్ అహ్మద్‌కు గాయాలయ్యాయి. వారిద్దరినీ ఒంగోలు కిమ్స్‌లో చేర్పించారు. నిందితుడు ఒడిశాకు చెందినవాడుగా అనుమానిస్తున్నారు.

3,317.5 ఎకరాల్లో ఐరన్ ఓర్ తవ్వకాలకు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లాలో 3,317.5 ఎకరాల్లో (1,327 హెక్టార్లు) ఐరన్ ఓర్ తవ్వకాలు చేపట్టేందుకు బళ్లారికి చెందిన సౌత్ వెస్ట్ మైనింగ్ లిమిటెడ్‌కు అనుమతి ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గనులశాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని బొమ్మనహాళ్ మండలం, నమకల్లు గ్రామం, డి హరేహాల్ మండలంలోని హరిదహాళ్, ఓబులాపురం గ్రామాల పరిధిలో ఈ భూములు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. 2023లో నిర్వహించిన ఈ ఆక్షన్‌లో సెక్సెస్ ఫుల్ బిడ్డర్‌గా ఎంపికైనట్లు వెల్లడించారు. తవ్వకాలు చేపట్టేందుకు సంబంధిత భూ యజమానులు, విభాగాల నుంచి అనుమతి, ఆమోదం పొందాలని సూచించారు. అటవీశాఖ నుంచి కూడా ఖనిజాన్వేషన పనులకు క్లియరెన్స్ ఇచ్చినట్లు వెల్లడించారు.

కోరుకున్న చోట భూములు అప్పగింత

- పర్యాటక ప్రాజెక్టులకు భూ కేటాయింపు పాలసీ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యాటక రంగంలో పెట్టుబడిదారులు కోరుకున్న చోట భూములు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. భూములు అప్పగించేందుకు పర్యాటక భూ కేటాయింపు (2024-29) పాలసీని పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సోమవారం విడుదల చేశారు. రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంక్ పేరుతో ప్రభుత్వం వేలాది ఎకరాలు సేకరించిన విషయం తెలిసిందే. వీటి వివరాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ (ఎపిటిఎ) తన వెబ్‌సైట్‌లో పొందుపరుస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఈ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడిదారులు తమకు అవసరమైన చోట భూములను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఒకేచోట ఉన్న భూములను వేర్వేరు కంపెనీలు ఆయా కంపెనీలకు సంబంధించిన టర్నోవర్, నెట్వర్క్, ఇప్పటికే నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రాజెక్టులు, అనుభవం, పెట్టుబడి వంటి 14 అంశాలను బేరీజు వేస్తుంది. ఈ అంశాల్లో ఏ కంపెనీ బాగుంది అనుకుంటే ఆ కంపెనీకి కేటాయిస్తుంది. ఈ 14 అంశాలను బట్టి ఆ కంపెనీని రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు, మంత్రివర్గానికి ప్రతిపాదిస్తోంది. ఎమ్యూజ్‌మెంట్ కేంద్రాలు, వినోద కేంద్రాలు, గోల్ఫ్ కోర్సులు వంటి ప్రాజెక్టులకు 15 ఎకరాలకు మించి భూములు అప్పగించొచ్చని తెలిపింది. ఒక కంపెనీకి కేటాయించిన భూమిని ఇతరులకు బదలాయించడం, లీజుకు, అమ్మడం వంటి వాటిని చేయకూడదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూములు పొందిన కంపెనీ మూడు నెలల్లోనే ప్రాజెక్టులను ప్రారంభించాలని నిబంధన విధించింది. పెద్ద ప్రాజెక్టులు రెండేళ్లలో, మెగా ప్రాజెక్టులు మూడేళ్లలో, అల్ట్రా మెగా ప్రాజెక్టులు నాలుగేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. పెట్టుబడిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులు, డిపిఆర్‌లను తిరస్కరించే హక్కు, మార్పులు చేసే అవకాశం ఎపిటిఎకు ఉంటుందని తెలిపింది.

ఉచిత బస్సులకు లైవ్ ట్రాకింగ్

- చంద్రబాబు ఆదేశం
- బస్సులకు ముందు, వెనుక బోర్డులు
- పైలట్ ప్రాజెక్టుగా గుంటూరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉచిత బస్సులు (స్త్రీ శక్తి పథకం)కు లైవ్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబునాయుడు ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఆయన ఆర్‌టిసి పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం కింద తిరిగే బస్సులన్నింటికీ ముందు, వెనుక వైపున బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీశక్తి పథకం కింద తిరుగుతున్న 8,458 బస్సులకు బోర్డులు తప్పనిసరి అని అన్నారు. సీట్ల కోసం మహిళలు పోటీ పడితే ఆర్‌టిసి సిబ్బంది సంయమనం పాటించాలన్నారు. రెండు మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని, అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా దీనిని విస్తరించాలన్నారు. మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని సిఎం తెలిపారు. ఈ పథకం ఎలా అమలవుతుందని ఆర్‌టిసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగింది? స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని సిఎం అధికారులను అడిగారు. ఉమ్మడిరాష్ట్రంలో తాను సిఎంగా ఉండగానే డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పించడం జరిగిందని, ప్రస్తుతం స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించినట్లు సిఎం వెల్లడించారు.. గతంలో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చామని, ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చామన్నారు. ఆర్‌టిసి బస్సులో వెళ్తే భద్రత కూడా ఉంటుందని సిఎం పేర్కొన్నారు.

ఉత్తమ విద్యార్థినికి మెమొంటోను అందిస్తున్న సిఎం చంద్రబాబు

స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు అవసరం ఉంటేనే ప్రయాణిస్తూ, పథకాన్ని చక్కగా ఉపయోగించుకోవడం పట్ల సిఎం కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌టిసిసిబ్బందికి ప్రయాణీకులు సహకరించాలని సిఎం కోరారు.

ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ గతంలో ఆర్‌టిసిలో ఆక్యుపెన్సీ రేషియో 68నుంచి 70 శాతంగా ఉండేదని, స్త్రీ శక్తి పథకం అమలుతో 60 డిపోల పరిధిలో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని, అలాగే 13 జిల్లాల్లో 100 ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని సిఎంకు వివరించారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణంకోసం ఇబ్బందులు, గందరగోళం లాంటి సంఘటనలు తలెత్తడం లేదని , ఉచిత బస్సును మహిళలు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారని ద్వారకా తిరుమలరావు తెలిపారు.

7 కొత్త ఐఐటి, నీట్ కొచింగ్ సెంటర్లు ఏర్పాటుకు ఆదేశం

మరింత కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని, భవిష్యత్ ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతోపాటు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల్లో చదివి ఈ ఏడాది ఐఐటి, నీట్‌లలో విజయం సాధించిన 55 మంది విద్యార్థులను సచివాలయంలో ఆయన సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యా సంస్థలు రూపుదిద్దుకోవాలన్నారు. రాష్ట్ర విదార్థుల్లో ప్రతిభ కొదవ లేదన్నారు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీపడే సత్తా ఉందన్నారు. సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి 4 రెట్లు పెరగాలన్నారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్‌టిఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని ఐఐటి - నీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారన్నారు. ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్తగా ఏర్పాటుచేసే సెంటర్లతో 1,411 మంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ మెమోంటోలు, రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, సాంఘిక సంక్షేమశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పలు సంస్థలతో మెప్మా ఒప్పందాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎమ్‌డి తేజ్ భరత్ ఆధ్వర్యాన కుదుర్చుకున్న మెప్మా ఒప్పందం

పట్టణాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆర్థిక స్వావలంభన కోసం, డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ఐదు సంస్థలతో మెప్మా అవగాహన ఒప్పందాలను సోమవారం కుదుర్చుకుంది. విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఎమ్‌డి తేజ్ భరత్ ఆధ్వర్యాన ఈ ఒప్పందాలు జరిగాయి. యుపిఐ, క్యూఆర్ కోడ్, వాలెట్ చెల్లింపుల సమగ్ర వినియోగం, రియల్ టైమ్ లావాదేవీలపై సమాచారం, నివేదికలను సులభతరం చేసేందుకు పేటిఎంతో మెప్మా ఒప్పందం కుదుర్చుకుంది.

డిజి లక్ష్మీ పథకంలో అవుట్‌లెట్లు ఏర్పాటు చేసేందుకు బ్యాంకింగ్ సేవలను సులభతరం చేయడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం కోసం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపిపిబి)తో మెప్మా మరో ఒప్పందం కుదుర్చుకుంది. డ్వాక్రా సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, స్థిరమైన జీవనోపాధులను కల్పించడం కోసం దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి)తోనూ మెప్మా ఒప్పందం చేసుకుంది. నైపుణ్యాల పెంపునకు సాంకేతిక సహకారం, మార్కెట్ ప్రాధాన్యత కల్పించడం, సిఎస్‌ఆర్ నిధులతో ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నిర్మాణ్ సంస్థతో మెప్మా ఒప్పందం చేసుకుంది. నో యువర్ మనీ పేరుతో ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి వాగన్స్ స్కిల్ ఫౌండేషన్‌తోనూ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందాల వల్ల పట్టణ ప్రాంతాల్లో 5 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అర్హులైన వారికి ప్రయోజనం చేకూరుతుందని మెప్మా ఎమ్‌డి తేజ్ భరత్ వెల్లడించారు.

ఎమ్మెల్సీ రాజీనామా లేఖపై వివరాలివ్వండి

- మండలి కార్యదర్శికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ శాసనమండలి ఛైర్మన్‌కు ఇచ్చిన లేఖపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా ఉత్తర్వులివ్వాలంటూ జయమంగళ వెంకట రమణ వేసిన పిటిషన్‌పై హైకోర్టు సోమవారం విచారించింది. మండలి ఛైర్మన్ నుంచి రాతపూర్వక వివరాలు తీసుకొని తమకు అందజేయాలని శాసనమండలి కార్యదర్శి, ఛైర్మన్ తరపున న్యాయవాది గింజుపల్లి సుబ్బారావును ఆదేశించింది. విచారణను ఈ నెల 30కు వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఇటీవల ఆదేశించారు. వైసిపి తరపున ఎమ్మెల్సీగా జయమంగళ వెంకట రమణ ఎన్నికయ్యాక కొద్దికాలానికి వ్యక్తిగత కారణాలతో ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి గతేడాది నవంబరు 23న రాజీనామా చేశారు. న్యాయవాది ఎన్ అశ్వనీకుమార్ వాదనలు వినిపిస్తూ, మండలి చట్ట నిబంధన 186, అధికరణ 190 (3)(బి) ప్రకారం రాజీనామాపై మండలి ఛైర్మన్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజీనామాను ఆమోదించడమో లేక తిరస్కరించడమో చేయాలని, అయితే గత తొమ్మిది నెలలుగా రాజీనామా లేఖపై మండలి ఛైర్మన్ ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు.

యూరియాపై శ్వేతపత్రం : ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో యూరియా దిగుమతి, పంపిణీ, తదితర విషయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. యూరియా, ఎరువుల విషయంలో వాస్తవాలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి నుంచి అధికారుల వరకూ ప్రకటనలు చేయడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 1.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించినట్లుగా తెలుస్తుందన్నారు. గత నెల 18 నాటికి 49,485 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరిందన్నారు. అనంతరం యూరియా కొరత రావడంతో ఈ నెల 21 నాటికి మరో 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారన్నారు. అయినప్పటికీ రైతులకు యూరియా అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. మరోవైపు కేంద్రం సబ్సిడీ భారాన్ని తగ్గించుకోవడానికి నానో యూరియాను ప్రోత్సహిస్తూ రైతులకు బలవంతంగా అంటగడుతుందని తెలిపారు. 500 మిల్లీ లీటర్ల పరిమాణం కలిగిన నానో యూరియా బాటిల్స్ 12.24 కోట్ల బాటిళ్లను పంపగా, ఇప్పటి వరకూ 9.90 కోట్ల బాటిళ్లను రైతాంగానికి బలవంతంగా అమ్మినట్లు చెప్పారు. లూథియానాలో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల్లో నానో యూరియా వినియోగం వల్ల దిగుబడి తగ్గుతున్నట్లు గుర్తించారని వెల్లడించారు. వరి, గోధుమల్లో ప్రోటీన్ శాతం తక్కువగా ఉత్పత్తవుతున్నట్లు రుజువైందన్నారు. నానో యూరియా వాడిన పంటలో దుబ్బు చేయడం, మొక్క ఏపుగా పెరగడం లేదని రైతులు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో రైతులకు అవసరమైనంత యూరియాను అందుబాటులో ఉంచి నిర్ణయించిన ధరకే అమ్మేటట్లు, బ్లాక్ మార్కెట్‌కు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఇతర సంఘాలను కలుపుకుని ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై పోరాటం

- సిపిఐ రాష్ట్ర మహాసభలో 67 తీర్మానాలు ఆమోదం
- స్థానిక ఎన్నికల్లో పోటీ : రాజా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజాసమస్యలపై మరింత దృఢంగా పోరాటం చేయాలని సిపిఐ రాష్ట్ర మహాసభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రెండు రోజులుపాటు ఒంగోలు ఎస్‌జివిఎస్ కల్యాణ మండపంలో 'కామ్రేడ్ పూల సుబ్బయ్య సభా ప్రాంగణం"లో జరిగిన మహాసభలో మొత్తం 67 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మతోన్మాదాన్ని పెంచుతూ, ప్రజాస్వామ్య సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. బిజెపి బాటలో ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ నడుస్తూ, ప్రజా సమస్యలను పక్కనబెట్టారని విమర్శించారు. వామపక్షాలు బలపడినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షితమవుతుందని, లౌకిక రాజ్యాంగం కాపాడబడుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అన్నిచోట్లా పోటీ చేస్తోందని తెలిపారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా దేశ పాలన సాగుతుందని, రాజ్యాంగ విరుద్ధంగా జాతీయ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. బిజెపితో జట్టు కట్టి రాష్ట్రానికి ఏం సాధించారో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పాలని సవాలు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. గృహ స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేపడతామని ప్రకటించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మానవాళి ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందని తెలిపారు.

పసికందును అమ్మకానికి పెట్టిన తండ్రి

- నిందితుడిని విచారిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - ఒంగోలు సబ్‌అర్బన్

ఐదు రోజుల పాపను తండ్రే అమ్మకానికి పెట్టిన ఘటన ఒంగోలులో సోమవారం వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం... పొదిలి ప్రాంతానికి చెందిన మానసిక స్థితి సరిగా లేని ఓ మహిళ 10 రోజుల క్రితం ప్రసవం కోసం ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు వచ్చారు. ఈ నెల 21న ఆమె పాపకు జన్మనిచ్చారు. ఈమెకు గతంలో ఒక ఆరు సంవత్సరాల పాప కూడా ఉంది. భర్త సంతోష్‌తో పాటు వీరు వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ ఉంటారు. సంతోష్‌కి ఈమె మూడో భార్య. సంతోష్ మద్యం తాగే అలవాటుంది. రిమ్స్‌లో ఉన్న తన ఐదురోజుల బిడ్డను అమ్మేందుకు పలువురిని కలిశారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రిమ్స్‌లోని ఐసిటిసి కౌన్సిలర్ ఆమె బి.ఇంద్రావతి దృష్టికి వెళ్లింది. వెంటనే ఆమె ఈ విషయాన్ని ఒంగోలు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్‌కు తెలిపారు. సాగర్ ఈ విషయాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఈ ఇద్దరూ కలిసి సంతోష్ ప్రవర్తనపై రెండు రోజులు రహస్యంగా పరిశీలన చేశారు. చివరికి సంతోష్ వద్దకు సాగర్, దినేష్ వెళ్లి 'మీ పాపను అమ్ముతావా.?' అని అడగ్గా కొంత ధనానికి 'నేను అమ్ముతాను' అని చెప్పి.. ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒకవేళ ఈ పాపని 'మీరు కొనకపోతే.. వేరేవాళ్లకు అమ్మేస్తాన'ని, లేకుంటే పారేసి వెళ్లిపోతా'ను' అని చెప్పాడు. ఈ పాపను తాను పెంచలేనని, అనారోగ్యంగా పుట్టిందని అన్నాడు. సాగర్ ఈ విషయాన్ని ఒంగోలు వన్‌టౌన్ సిఐ వై.నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తన సిబ్బందితో సంతోష్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సంతోష్ భార్యను, ఇద్దరు బిడ్డలను ఒంగోలు రిమ్స్ వైద్యులు సఖి సెంటర్‌కు రక్షణ నిమిత్తం పంపించారు. తదుపరి ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వారికి పూర్తి సంరక్షణ కల్పిస్తామని అధికారులు తెలిపారు.

పి-4కు ఆంక్షల కత్తి

- బంగారు కుటుంబాల సంఖ్య తగ్గించడమే లక్ష్యమా?
- తొలి ప్రాధాన్యతలో కేవలం 2.5 లక్షలకే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

'బంగారు కుటుంబాలు' పథకాన్ని ప్రారంభిస్తున్న సియం చంద్రబాబు (ఫైల్)

పి-4 పథకంలో భాగంగా లబ్ధిదారుల (బంగారు కుటుంబాలు) ఎంపికకు ప్రభుత్వం పెట్టిన నిబంధనలు చర్చనీయాంశంగా మారాయి. విద్యుత్ కనెక్షన్, గ్యాస్ సిలిండర్,బ్యాంకు ఖాతా, స్వచ్ఛమైన తాగునీరు, ఉపాధి వంటివి ఏవీ లేని వారిని ఈ పథకం కింద లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది. ఈ ఐదు లేని వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. వీటిలో ఏ ఒక్కటి ఉన్నా ప్రాధాన్యత తగ్గుతుంది. రెండు సౌకర్యాలు ఉంటే ప్రాధాన్యత స్థాయి మరింతగా తగ్గుతుంది! ఇలా నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. దీంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బంగారు కుటుంబాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ఈ నిబంధనలను రూపొందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారిక సమాచారం ప్రకారమే ఈ ఐదు లేకుండా తొలి ప్రాధాన్యత కింద ఎంపికైన వారి సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా కేవలం 2.5 లక్షలు మాత్రమే! ఈ సంఖ్యపై కూడా కొందరు అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కరెంటు,గ్యాస్ లేకుండా....!?

మన రాష్ట్రంలో దాదాపుగా నూరుశాతం విద్యుదీకరణ జరిగింది. మారు మూల గ్రామాలకు, కొండలపైన నివసించే వారికి కూడా విద్యుత్ అందుబాటులో ఉంది. పైగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఉచిత విద్యుత్ అందుతోంది. సోలార్ విద్యుత్ సౌలభ్యం కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో కరెంటు కనెక్షన్ లేని కుటుంబాలు ఎన్ని ఉంటాయి? ఎక్కడ ఉంటాయి? అన్నది చర్చగా మారింది. గ్యాస్ కనెక్షన్లది కూడా ఇదే పరిస్థితి. రకరకాల పథకాల పేర్లతో గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. గ్యాస్ కనెక్షన్ లేని వాళ్లు అరుదుగా తప్ప కనిపించని పరిస్థితి ఏర్పడింది. పి-4 కింద లబ్ధిదారుల ఎంపికకు ఈ రెండు లేకపోవడం కీలక కొలబద్దలు కావడం గమనార్హం. ఈ రెండు నిబంధనలను అమలు చేస్తే పెద్దఎత్తున వడబోత ఖాయమన్న అభిప్రాయం అధికార వర్గాల్లోనే వ్యక్తమవుతోంది.

బ్యాంకు ఖాతాల్లేని వారు ఎందరు?

ప్రభుత్వం అందించే పింఛన్ల నుంచి, రైతులకు, విద్యార్థులకు, ఇతర రంగాలవారికి అందించే ఆర్థిక సాయం కూడా నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతున్న సంగతి తెలిసిందే. దీనికోసం అధికారులే దగ్గరుండి ప్రజలతో బ్యాంకు ఖాతాలను తెరిపించారు. చివరకు ఉపాధి హామీ పనులకు కూడా బ్యాంకు ఖాతా తప్పనిసరిగా మారింది. డిజిటల్ లావాదేవీలు పెరిగిన తరువాత బ్యాంకు ఖాతా తప్పనిసరిగా మానింది. ఈ పరిస్థితుల్లో బ్యాంకు ఖాతా లేకపోవడాన్ని కూడా ఒక కొలబద్దగా ప్రభుత్వం పేర్కొంది.

తాగునీరు కూడానా...

రాష్ట్రంలో అందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 80 శాతం వరకు రక్షిత నీరు ఇస్తున్నట్లు గణాంకాలతో సహ వెల్లడిస్తున్నారు. ఇప్పుడు ఆ స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం లేని వారికే బంగారు కుటుంబాల పేరిట సాయం అందిస్తామంటూ ఒక నిబంధన రూపొందించడం కూడా చర్చనీయాంశంగా మారింది. చివరి ఆంక్షగా ఉన్న ఉపాధి అన్నది కేవలం ప్రభుత్వ ఉద్యోగానికే పరిమితం చేయడం వల్ల దీని ప్రభావం బంగారు కుటుంబాల ఎంపికపై ఎక్కువగా ఉండదని అధికారులు చెబుతున్నారు.

లబ్ధిదారుల్లో కోతలు

బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులు చొరవ చూపించడం లేదు. కొద్దిమంది స్వీయ ఆసక్తితో ముందుకు వస్తుండగా. ఎక్కువ మంది మాత్రం అధికారులు, ప్రజాప్రతినిధుల వత్తిడితోనే ముందుకొస్తున్నట్లు భావిస్తున్నారు. అందుకే బంగారు కుటుంబాల సంఖ్య కూడాను కూడా తగ్గిస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తం 31 లక్షల కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించగా, అందులో తొలి దశలో 15 లక్షల కుటుంబాలకు సాయం అందించేందుకు నిర్ణయించారు. ముందుగా 20 లక్షల మందికి తొలి విడత సాయం అందిస్తామని ప్రకటించగా, తాజాగా ఇది 15 లక్షలకు కుదించడం విశేషం. ఇక ఐదు ప్రాధాన్యతలను అమలు చేస్తే ఈ సంఖ్య మరింత తగ్గిపోతుందని అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. తొలి ప్రాధాన్యతలో 2.5 లక్షల కుటుంబాలకు మార్గదర్శుల నుంచి సాయం అందించాలని నిర్ణయించారు. వీరికి అందిన తరువాతే మిగిలిన ప్రాధాన్యతలతో సాయం అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

విశాఖలో సామూహిక దీక్ష చేస్తున్న సచివాలయ గ్రేడ్ 3 ఎఎన్ఎంలు

ఉద్యోగోన్నతి కోసం గ్రేడ్ 3 ఎఎన్ఎంల సామూహిక దీక్ష

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

తక్షణమే ఉద్యోగోన్నతులు కల్పించాలని, రీ డిప్లొయ్‌మెంట్ నుంచి సచివాలయ ఎఎన్ఎంలను మినహాయించాలని డిమాండ్ చేస్తూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గ్రేడ్ 3 ఎఎన్ఎంలు సోమవారం సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. వారినుద్దేశించి ఎపి యునైటెడ్ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ సచివాలయాల్లోని వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ 3 ఎఎన్ఎంలకు ఎంపిహెచ్ఎ(ఎఫ్)లుగా ఉద్యోగోన్నతి కల్పించాలని ఆరు నెలల క్రితం ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఉత్తరాంధ్ర జిల్లాలో ఆ ప్రక్రియ ఇప్పటికీ చేపట్టలేకపోవడం శోచనీయమన్నారు. సమస్య పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జిఒ నెంబర్ 124 ప్రకారం సచివాలయ ఎఎన్ఎంలకు ఇతర డిపార్ట్‌మెంట్ల పనులు అప్పజెప్పరాదన్నారు. ఇతర పనులు చేయకుంటే జీతాలు ఆపుతామని వేధింపులకు పాల్పడుతున్న సచివాలయ అధిపతులపై జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లా విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవకి మాట్లాడుతూ పబ్లిక్ హాలీడేస్ వర్తింపచేయాలని కోరారు.

యూనియన్ జిల్లా అధ్యక్షులు సుభాషిణి మాట్లాడుతూ జిఎస్ఎం శిక్షణ పొందిన వారిని వెంటనే స్టాఫ్ నర్సులుగా నియమించాలన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు పి మణి మాట్లాడుతూ విశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జూమ్ మీటింగ్‌లో ఎఎన్ఎంలపై తీవ్ర దుర్భాషలాడుతున్నారని, ఆయన వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి ఆయన తగు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి చుక్కల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు రాము, కృష్ణ మోహన్, రత్నం, భాగ్యలక్ష్మి, పసన్న, శైలజ, రాజ్యలక్ష్మి, జగ్గమ్మ, నాగలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా కోసం 175 డిటి పోస్టులు కొనసాగింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ, ఓటర్ కార్డుల జారీ ప్రక్రియ కోసం ఎన్నికల కమిషన్ ఆధీనంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ పోస్టులను వచ్చే ఏడాది మార్చి 31 వరకు కొనసాగిస్తూ ఆర్థికశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లోని తహశీల్దారు కార్యాలయాల్లో ఈ పోస్టులను ఎన్నికల అవసరాల కోసం కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. వాస్తవానికి గత ఏప్రిల్‌లోనే ఈ పోస్టుల కాలపరిమితి పూర్తయినప్పటికీ, తిరిగి వచ్చే మార్చి వరకు కొనసాగించాలని నిర్ణయించారు. జాబితా సవరణ, కార్డుల జారీ ప్రక్రియ ముగిసేంత వరకు లేదా మార్చి 31వ తేదీ వరకు ఈ పోస్టులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నుల యూరియాను ఒడిశాలోని ధమ్రా పోర్టులో దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జిఓ ఇచ్చిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యూరియాను యుద్ధ ప్రాతిపదికన పంపాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా గంగవరం పోర్టుకు సెప్టెంబరు 6న 15 వేల మెట్రిక్ టన్నులు, సెప్టెంబరు రెండో వారానికి కాకినాడ పోర్టుకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిస్తామని కేంద్రం హామీనిచ్చినట్లు పేర్కొన్నారు.

ఎరువుల సరఫరాకు ఐఎఫ్ఎంఎస్ విధానం

రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఎస్)తో పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల అవసరం, సరఫరా, తదితర వివరాలు రియల్ టైమ్‌లో అందుతాయని మరో ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండగా, ఇప్పటి వరకూ 21.34 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరినట్లు తెలిపారు.

ముందస్తు చర్యల్లో భాగంగా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచినట్లు పేర్కొన్నారు. ఇంకా 79,633 మెట్రిక్ టన్నులు డిపోల్లో నిల్వ ఉండగా, అవసరమైన ప్రాంతాలకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ కేంద్రం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 47 వేల మెట్రిక్ టన్నులు రాబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 75 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వచ్చాయని, మరో 90 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

7వ అమ్మకపు ప్రకటన

రిజిస్టర్డు ఆఫీసు: 23-16-44, జైగోపాల్ భవన్ హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్, పిన్-533105, ఇండియా.
లిక్విడేటర్ చిరునామా: ఇంటి నెం.1-1-380/38, అశోకనగర్ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500020. సంప్రదించండి: + 91 9849995678;
ఇ-మెయిల్: rp.kruturiceramics@gmail.com, bnagabhushan@yahoo.com

ఇ-వేలం

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద

మెస్సర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) CIN: U26933AP2010PTC117739 కు సంబంధించి దిగువ పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన యొక్క కింది అసెట్స్ మరియు ఆస్తులను లిక్విడేటర్ ద్వారా "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "నో రికోర్స్ ప్రాతిపదికన' అనే ఇ-వేలం ద్వారా విక్రయించబడును. అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫామ్ (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో): https://ibbi.baanknet.com/eauction-ibbi/home ద్వారా జరుగుతుంది.

ఆస్తి వివరణ	రిజర్వ్ ధర రూ.	ఈఎండి మొత్తం రూ.లలో	బిడ్ ఇంక్రిమెంటల్ విలువ (రూ.లలో)
కంపెనీ ప్లాంట్ మరియు మెషినరీ అమ్మకం (స్టాండ్అలోన్ ప్రాతిపదికన ఆస్తుల అమ్మకం)	4,95,49,220/-	49,54,922/-	5 Lakhs

అర్హత పత్రాల సమర్పణకు చివరి తేదీ	07.09.2025
లిక్విడేటర్‌కు రెండు రోజుల ముందు సమాచారంతో తనిఖీకి చివరి తేదీ	07.09.2025
ఈఎండి కోసం చివరి తేదీ	09.09.2025
ఇ-వేలం తేదీ మరియు సమయం	11.00 A.M to 04.00 P.M of 12.09.2025

1) నిర్ణీత బిడ్డరుదారులు ఎలక్ట్రానిక్ వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ, కోడ్ యొక్క సెక్షన్ 29ఏ కింద అర్హత ప్రకటనతో సహా అవసరమైన పత్రాలను సమర్పించాలి.
2) ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం పోర్టల్ యొక్క నియమ& నిబంధనల వివరాలు, ఇ-వేలం బిడ్ ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ప్రకటన, అవసరమైన ఈఎండి మొదలైన పూర్తి ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవడానికి https://ibbi.baanknet.com/eauction-ibbi/home వద్ద తమను తాము నమోదు చేసుకోవచ్చు. ఆసక్తిగల బిడ్డరుదారులు ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రంలో సూచించిన విధంగా వారి అర్హత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. అదనపు సమాచారం కోసం అభ్యర్థన, ఏదైనా ఉంటే, ఇ-మెయిల్ ఐడి: rp.karuturiceramics@gmail.com (ప్రక్రియకు నిర్దిష్టమైనది)కు పంపాలి.
3) నిర్ణీత బిడ్డరుదారులు https://ibbi.baanknet.com/eauction-ibbi/home వెబ్‌సైట్ ద్వారా ధరావత్తు (ఈఎండి)ని జమ చేయాలి.
4) వేలం ప్రక్రియ తర్వాత అనర్హులుగా తేలితే, అత్యధిక బిడ్డర్ యొక్క ధరావత్తు (ఈఎండి) జప్తు చేయబడుతుంది.
5) బిడ్డర్లు కంపెనీ రిజర్వ్ ధర మరియు పెరుగుతున్న మొత్తం కంటే తక్కువ విలువకు బిడ్ వేయలేరని గమనించాలి.
6) లిక్విడేటర్‌కు ఎప్పుడైనా ఇ-వేలం యొక్క ఏవైనా నియమ& నిబంధనలను అంగీకరించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి హక్కు ఉంది. లిక్విడేటర్‌కు ఎటువంటి కారణాలు చెప్పకుండానే ఏదైనా బిడ్‌ను తిరస్కరించే హక్కు ఉంది మరియు/లేదా ఎప్పుడైనా ఇ-వేలాన్ని రద్దు చేయవచ్చు.
7) ఇ-వేలం ప్లాట్‌ఫామ్: ఆసక్తిగల బిడ్డర్లు https://ibbi.baanknet.com/eauction-ibbi/home వెబ్‌సైట్‌ను సందర్శించి బిడ్‌ను సమర్పించి పత్రాలను అప్‌లోడ్ చేయమని అభ్యర్థించబడింది.
8) జిఎస్టీ& ఇతర సుంకాలు, పన్నులు ఏవైనా ఉంటే, ఏవైనా ఉంటే, బిడ్డర్ రిజర్వ్ ధర/తుది అమ్మకపు ధర మొదలైన వాటికి అదనంగా చెల్లించాలి.

తేదీ: 25-08-2025
ప్రదేశం: హైదరాబాద్

నాగ భూషణ్ భగవతి
లిక్విడేటర్
మెస్సర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI Reg. No.: IBBI/IPA-001/IP-P00032/2016-17/10085

సమస్యలు పరిష్కరించండి

- ట్రాన్స్‌కో జెఎమ్‌డికి ఎపి పవర్ జెఎసి వినతిపత్రం
- 15 నుంచి నిరసనలకు పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. ఈ మేరకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరిని విజయవాడలోని విద్యుత్ సౌధలో కలిసిన జెఎసి నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం జెఎసి ఛైర్మన్ ఎస్ కృష్ణయ్య, కన్వీనర్ ఎంవి రాఘవరెడ్డి, కో-ఛైర్మన్ కెవి శేషారెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో సిబ్బంది కొరత వల్ల ఉన్నవారిపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భారం తగ్గించేందుకు ఫీడర్ కేడర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని, పిఆర్‌సి-2022 ఎరియర్స్ బకాయిలు చెల్లించాలని, పెండింగ్ డిఎలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1999 ఫిబ్రవరి ఒకటి నుంచి 2004 ఆగస్టు 31వ తేదీ వరకు చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ సౌకర్యం కల్పించి, నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు దళారి వ్యవస్థను రద్దు చేసి, నేరుగా జీతాలు చెల్లించాలని, వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పదేళ్ల సర్వీస్ దాటిన వారికి సర్వీస్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. కారుణ్య నియామకాలు కల్పించడంలో కొత్త పేర్లు పెట్టి ఇస్తున్న కన్సోలిడేట్ పేను వెంటనే రద్దు చేసి పద్ధతి ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులకు రెగ్యులర్ జెఎల్ఎంలుగా కన్వర్షన్ కల్పించాలని కోరారు. ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి శాశ్వత బదిలీ అవకాశం కల్పించాలన్నారు.

పెన్షన్, గ్రాట్యూటీ ట్రస్టులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని విద్యుత్ సంస్థల యాజమాన్యానికి, ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని తెలిపారు. పరిష్కరిస్తామని హామీ తప్ప వాటిని అమలు పరచడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 15, 16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామన్నారు. 17, 18 తేదీల్లో భోజన విరామ సమయంలో ప్రదర్శనలు, 19, 20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. 22న శాంతియుతంగా ర్యాలీ నిర్వహించిన అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందిస్తామని వెల్లడించారు. అప్పటికీ తమ సమస్యలను విద్యుత్ సంస్థల యాజమాన్యాలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెఎసి కో-ఛైర్మన్లు ఎ శ్రీనివాస్ కుమార్, వైస్ ఛైర్మన్లు బిఆర్ రెడ్డి, కె శ్రీనివాస్, నాయకులు బి నాగేశ్వరరావు, టి రామకృష్ణ, ఎంవి గోపాలరావు పాల్గొన్నారు.

కర్నూలు మార్కెట్‌కు భారీగా ఉల్లి

- యార్డును సందర్శించిన జెసి డాక్టర్ బి.నవ్య

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

వ్యాపారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

కర్నూలు మార్కెట్‌కు సోమవారం అత్యధికంగా 12903 క్వింటాళ్ల ఉల్లి వచ్చింది. క్వింటాలుకు గరిష్ట ధర రూ.1329, మధ్యస్థ ధర రూ.1075, కనిష్ట ధర రూ.510 పలికింది. అత్యధికంగా ఉల్లి రావడంతో పరిశీలించేందుకు కర్నూలు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య వచ్చారు. మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన ఉల్లిపాయలను నాణ్యతను బట్టి కొనుగోలు చేయించాలని మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్.జయలక్ష్మిని ఆదేశించారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శితో కలిసి మార్కెట్ యార్డ్‌లో ఉల్లిపాయల వ్యాపారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ మార్కెట్ యార్డ్‌కు వచ్చే ఉల్లిపాయలను రైతులకు నష్టం జరగకుండా ఏ రోజుకారోజు ఆ వ్యాపారులు కొనుగోలు చేయాలని సూచించారు. ఉల్లిపాయలను పరిమాణాన్ని బట్టి రెండుసార్లు టెండర్లు పిలవాలని కార్యదర్శిని ఆదేశించారు.

రైతులు మార్కెట్‌కు తెచ్చిన ఉల్లి, ఒకటి రెండు రోజుల్లో వ్యాపారులు కొనుగోలు చేయలేని పరిస్థితి వస్తే రైతు బజార్ల ద్వారా కూడా విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రేవ్ పార్టీపై మెరుపు దాడి

- నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ గచ్చిబౌలి పోలీసుస్టేషన్ పరిధిలో రేవ్‌పార్టీ నిర్వహిస్తున్నరనే పక్కా సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి 20 గ్రాముల కొకైన్, ఎనిమిది గ్రాములు ఎండిఎంఎ, ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డిసిపి వినీత్ వెల్లడించారు. 'ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన తేజ, విక్రమ్, నీలిమ.. కామన్ ఫ్రెండ్స్. వారందరికీ కొకైన్ తాగే అలవాటు ఉంది. వారు బెంగళూరుకు ఒకసారి వెళ్లినప్పుడు, తేజ బెంగళూరులోని సోనునగర్‌కు చెందిన కొకైన్ సరఫరా చేసే రాహుల్‌ను కలిశాడు. అప్పటి నుంచి రాహుల్ నుంచి తేజ కొకైన్ తీసుకొని విక్రమ్, నీలిమతో కలిసి తాగేవారు. వారు జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చి కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో ఒక సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. అక్కడ కొకైన్ తాగేవారు. తేజ ప్రతి లావాదేవీని రాహుల్ ఇచ్చిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు డబ్బును పంపేవారు' అని తెలిపారు. ఈ క్రమంలో వారుండే అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించామన్నారు. వారి నుంచి డ్రగ్స్‌తోపాటు ఎండిఎంఎను స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో చందన్, పురుషోత్తంరెడ్డి, భార్గవ్ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్టు సమాచారం. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని డిసిపి తెలిపారు.

డిప్యూటీ స్పీకరు రఘురామకు సుప్రీంలో ఊరట

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

డిప్యూటీ స్పీకరు రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించింది. రఘురామ, ఆయన కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్, ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరితో కూడిన ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామ కృష్ణరాజు నివాసం వద్ద ఎస్‌కె ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడి, ఆధార్ కార్డులు చూపించాలని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పిఎ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తరువాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపి రఘురామ కృష్ణరాజుతోపాటు మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతోపాటు తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. దీనిని సవాల్ చేస్తూ 2022 జులై 12న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఫరూక్ సైతం ఎపికి, హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల దూరం ఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించుకోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2025-26 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 25/08/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-09-2025 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh - 531 001, Ph. No. 08924-222910 :- 13536400060370,13536900006204,13536400060404,13536400060529,13536400060537,13536400060628,13536400060644,13536400057178,13536400059984,13536400058838,13536400059901,13536400059927,13536900005644,13536400057608,13536100393956,13536100394194,13536400059620,13536100392818.

Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari-Disrict, Andhra Pradesh- 534 202, Ph: 08816 231000 :- 22796400064348,22796400052442,22796900003598,22796100000949,22796400064330,22796900004984,22796400063860,22796400053515,22796400064355,22796900000701,22796400057235,22796400064819,22796900005312,22796400066384,22796400056625,22796400065360,22796900004265,22796900000610,22796400063910,22796400064025,22796400065311,22796400056286,22796900003481,22796400064447,22796400066764,22796400063845,22796400064421,22796400064413,22796400062169,22796900003127,22796400064264,22796400064363,22796400051345,22796400057425,22796900004661,22796900001030,22796900002319,22796900005650,22796100000923,22796400063209,22796400044878,22796400028343,22796100001244,22796400028368,22796100001269.

Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, AP- 522 017 :- 22486100006167,22486400063850,22486400064205,22486400067323,22486400053075,22486400059353,22486400065939,22486400066069.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph. No. 0891-2709828 :- 16876400054750,16876400066796,16876400054826,16876400066077,16876400068651,16876400068669,16876100110092,16876400044587,16876400048026,16876400070947,16876400069717,16876900001186,16876400071317.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph. No. 0866-2436163 :- 11526100573378,11526400101805,11526400114907,11526100573584,11526400103983,11526400115094,11526100574251,11526400112380,11526400115177,11526400094109,11526400113776,11526400115367,11526400097912,11526400114444,11526400115821,11526400101797,11526400114899,11526400115888,11526400115896,11526400117595,11526400117967,11526400115938,11526400117884,11526900002123,11526400116001,11526400117892,11526900002131,11526400116100,11526400117934,11526400116563,11526400116175,11526400117942,11526400116571,11526400116811,11526400117959,11526400116589.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph. No. 0866-24775442 :- 14606100283827,14606400212450,14606400213615,14606500032469,14606100284320,14606400212740,14606400213664,14606500032485,14606400184527,14606400212757,14606400213755,14606500032881,14606400188544,14606400213094,14606400214258,14606500033004,14606400205710,14606400213177,14606500032154,14606500033053,14606400210983,14606400213185,14606500032303,14606500035900,14606400211056,14606400213359,14606500032394.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam, Andhra Pradesh- 530 002, Ph. No. 0891-2744377 :- 12356900006299,12356900006786,12356100495904,12356400036101,12356100495409,12356400037984,12356400039220,12356400034163,12356400034312,12356100495029,12356100495847,12356100495714,12356900007909,12356400037778,12356400038412,12356400040327,12356900006935,12356400039204,12356100495755,12356400037463,12356900007222,12356900007230,12356900007248,12356900006182,12356900007511.

Br. Visakhapatnam / NAD: Door No. 58-1-426, S. No. 23/1D1, Shanthi Nagar, Butchirajupalem, NAD - Kotha Road, Visakhapatnam, Andhra Pradesh -530 009 :- 23976100000524,23976100000342,23976400028845,23976400030445,23976100000615,23976400026138,23976400028878,23976400032532,23976400006437,23976400026260,23976400029116,23976400032987,23976400011759,23976400026823,23976400029603,23976400025924,23976400013615,23976400027102,23976400030502,23976400028381,23976400022574,23976400027839,23976400032326.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400028732.

Br. Chittoor: 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road, Mittoor, Chittoor- 517 001, Ph No. 08572-229177 :- 16736400124575,16736400096963,16736400116910,16736400124906,16736400124914,16736400124930,16736400120136,16736400120144,16736400124575,16736400120995,16736400094059,16736400094679,16736400120136,16736400120144.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur, Andhra Pradesh - 522 002, Ph no. 0863-2332277 :- 16716400090661,16716400075829,16716400094895,16716400092444,16716400075332,16716400074335,16716900002141,16716400084300,16716400092451,16716400075357,16716400074343,16716400090141,16716400071851,16716400088319,16716400076322,16716400089275,16716400089168,16716400095215,16716400090919,16716900002364,16716400089291,16716400089754,16716400084318,16716100052102,16716400095454,16716400089309,16716400089697,16716400091065,16716400097070,16716400095447,16716400058403,16716900001549,16716400091057,16716400075340,16716400085513,16716400085505,16716400094325,16716400092881,16716400073220,16716400091933,16716400067594,16716400091925,16716400092840,16716400091677,16716400095181,16716900002810,16716400088475,16716400090851,16716900002323,16716400095256,16716400091461,16716400092808,16716400092907,16716400091404,16716400095868,16716400093582,16716400092915,16716400092873,16716100051963,16716900002109,16716400087154,16716400092758,16716900002570,16716100051955,16716400095736,16716400088483,16716400092741,16716900001432,16716400095363,16716400095660,16716400095991,16716400096304,16716400095983,16716400096106,16716400096361,16716400095975,16716400096353,16716400096114.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, Cuddapah, Andhra Pradesh- 516 001 :- 23246400017747,23246400020758,23246400019941,23246400019982,23246400018919,23246400019933,23246400021103,23246400018794,23246400020634,23246400018380,23246400018398,23246400018406,23246400019453,23246100000365,23246400020568,23246400020576.

Bangalore 25-08-2025 Vice President & Zonal Head

సంపాదకీయం

పింఛన్ పరేషాన్

రాష్ట్రంలో సామాజిక భద్రత పింఛన్ల పున:పరిశీలన పేరిట టిడిపి కూటమి ప్రభుత్వం నడుంకట్టి ఇప్పటి వరకు పింఛన్ పొందుతున్న లక్షల మంది పేదల గుండెల్లో మంట పెట్టింది. కనీసమాత్రపు కనికరం లేకుండా అనర్హత వేటు వేసి పెద్ద ఎత్తున వికలాంగుల పింఛన్లను సైతం రద్దు చేయబూనడం ప్రభుత్వ అమానుషానికి నిదర్శనం. తమ కుటుంబ పోషణకు కాస్తంత ఆసరా అవుతున్న పింఛన్ ఉంటుందో ఊడుతుందోనన్న భయాందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా అలముకున్నాయి. ఆ పర్యవసానమే పింఛన్ల తొలగింపులకు నిరసనగా రోజురోజుకూ మిన్నంటుతున్న ఆందోళనలు. కూటమి ప్రభుత్వం రాగానే ఎన్నికల హామీ మేరకు వివిధ తరగతులకు ఇస్తున్న పింఛన్ మొత్తాలను పెంచడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పెన్షన్ పెరిగిందన్న ఆనందం పేదల్లో ఎంతోకాలం నిలవలేదు. రీ వెరిఫికేషన్ పేరిట గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లక్షల మందికి అనర్హులంటూ నోటీసులు జారీ చేస్తుండటంతో ఒక్కసారిగా కలకలం బయలుదేరింది. నోటీసులు అందుకున్న వారు తమ పింఛన్‌ను నిలుపుకునేందుకు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. వికలాంగులది మరీ దయనీయ పరిస్థితి. పింఛన్ పోతుందన్న బాధతో గుండెలు ఆగిపోతున్నవారు, కుంటుంబ సభ్యులతో సామూహిక బలవన్మరణాలకు పాల్పడుతున్న అభాగ్యులను చూస్తుంటే ఎంతటి పాషాణ హృదయాలైనా చలిస్తాయి. కానీ ప్రభుత్వం మాత్రం ఆ మరణాలకు, పింఛన్‌కు సంబంధం లేదని నివేదికలు తయారు చేయించడం ఘోరాతి ఘోరం. శనివారం శ్రీకాకుళం జిల్లా గార మండలంలో దంపతుల ఆత్మహత్య ఉదంతంలో సర్కారు ఇటువంటి దారుణానికి పాల్పడం సమాజానికే సిగ్గుచేటు.

పింఛన్ల కోసం బోలెడన్ని నిధులు ఖర్చు చేస్తున్నామని ప్రతి నెలా పింఛన్ల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులు, కూటమి గణాలు ఆకాశమే హద్దుగా ప్రచారం చేస్తున్నాయి. కూటమి సర్కారు అధికారంలోకొచ్చేనాటికి వివిధ కేటగిరీలన్నింటికీ కలిపి 66.34 లక్షల మందికి పెన్షన్లు అందుతుండగా ఈ ఆగస్టులో పంపిణీ చేసిన పింఛన్లు 62.19 లక్షలు. కూటమి ప్రభుత్వం మొదటి వార్షికోత్సవానికి తగిలించిన ట్యాగ్ లైన్ 'సుపరిపాలనలో ముందడుగు'. నాలుగున్నర లక్షల పేదల పింఛన్లకు నిర్దాక్షిణ్యంగా కోతపెట్టి ఆ మాట మాట్లాడటం తగదు కాక తగదు. మంచి పరిపాలన అసలే అనిపించుకోదు. ధనవంతుల పింఛన్లు తీసేస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అనర్హత పేరిట అర్హులైన పేదల పింఛన్లకు ఎసరు పెట్టడం వల్లనే నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పదేళ్లుగా పింఛన్ పొందుతున్న వికలాంగులకు ఇప్పుడు అంగవైకల్యం కొలతలేసి అనర్హులుగా ప్రకటించి నోటీసులివ్వడం దుర్మార్గం. అప్పీల్ ప్రక్రియ ఒక పట్టాన లేదు. అన్నేసి కార్యాలయాలకు వికలాంగులు, మంచం పట్టిన వారు, దీర్ఘకాలిక రోగగ్రస్తులు తిరగలేరు. అటువంటి వారి రోదనలను అగచాట్లను నిత్యం మీడియా కళ్లకుకడుతున్నా ప్రభుత్వం తన ఏరివేతలపై ముందుకేననడం ప్రభుత్వ అమానవీయతకు అద్దం పడుతుంది.

అర్హులు ఆందోళన చెందవద్దంటూనే, గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అనర్హులు చేరారని, వారి పింఛన్లను తొలగిస్తామని ముఖ్యమంత్రే ప్రకటించి పేదల ఆసరాపై రాజకీయాలు ప్రేరేపించడం తగనిపని. ఇటువంటి ప్రకటనలు అడ్డగోలుగా పింఛన్లను తొలగించి పేదలను కడగండ్లపాల్జేస్తున్న అధికారులకు, సిబ్బందికి మరింత ఫ్రీహ్యాండ్ ఇచ్చి గో ఎహెడ్ అని నడిపిస్తాయి. ప్రతి నెలా పింఛన్లకు రూ.2,580 కోట్లు, ఏడాదికి రూ.31 వేల కోట్లు వ్యయం చేస్తున్నామంటూ, తమంతటి సంక్షేమపిపాసులు ఈ భూమ్మీద మరెవ్వరూ లేరని కూటమి నేతలు తమ వీపులు తామే చరుచుకుంటున్నారు. అదే నిజమైతే లక్షల సంఖ్యలో పింఛన్ల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్ ఎందుకు? ఈ చర్యతో పింఛన్లను తగ్గించే ఉద్దేశం అర్థం కావట్లేదా? సామాజిక పింఛన్లు ప్రభుత్వం వేసే భిక్ష కాదు. ప్రజల హక్కు. పి-4 పథకం ద్వారా నిరుపేదలను పైకి తీసుకొస్తామంటున్న కూటమి ప్రభుత్వం, ఆ పేదలకు ప్రభుత్వం ద్వారా దక్కే కాస్తంత భరోసాకు గండికొట్టడాన్ని బట్టి ప్రభుత్వ అసలు నైజం బోధ పడుతుంది. పింఛన్ల ఏరివేతను ప్రభుత్వం తక్షణం నిలిపేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయాలి. సార్వజనీన ప్రయోజనం కోసం నిబంధనలు సరళీకరించాలి.

మహనీయుల మాట

ప్రతి మనిషికి
మరణం వుంటుందిగానీ...
మానవత్వానికి కాదు.
- మదర్ థెరిస్సా

జననం : 26.8.1910
మరణం : 5.9.1997

ప్రజాప్రస్థానం

మోడీ 'దీపావళి కానుక'

> **ఈ కానుక వలన ఆర్థిక వ్యవస్థ ఏ మేరకు విస్తరించే అవకాశం ఉంది అన్నది...ఈ కానుక ద్వారా కోల్పోనున్న ఆదాయాన్ని ఏవిధంగా భర్తీ చేయబోతున్నారన్న అంశం మీద ఆధారపడి వుంటుంది. జి.ఎస్.టి లో పన్ను రాయితీలు ఇచ్చిన కారణంగా ప్రభుత్వం ఆదాయం తగ్గి, ఆమేరకు ప్రభుత్వం తన వ్యయాన్ని గనుక కుదించుకున్నట్లైతే (బడ్జెట్‌లో ద్రవ్య లోటు పెరిగిపోకుండా ఉండడం కోసం ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవాలి) ఈ కానుక వలన ఎంత మార్కెట్ విస్తరిస్తుందో, అంత మేరకు మార్కెట్ మొత్తంగా ముడుచుకు పోతుంది కూడా. నికరంగా మార్కెట్‌లో పెరుగుదల ఏమీ ఉండదు. ప్రజలపై పన్నుల భారం ఎంత మేరకు తగ్గుతుందో అంతమేరకు ప్రభుత్వ వ్యయం విద్య, వైద్యం తదితర రంగాలలో తగ్గుతుంది. అందువలన ఈ ప్రకటించిన పన్ను రాయితీలు అటు వృద్ధికీ తోడ్పడవు, అటు సంక్షేమ ఖర్చునూ పెంచవు.**

> **నిజంగానే ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నట్లైతే, అప్పుడు అది ప్రభుత్వ వ్యయాన్ని గణనీయమైన మోతాదులో పెంచవలసి వుంటుంది. మొదటి చర్యగా విద్య, వైద్యం రంగాల్లో ఉన్న ఖాళీ పోస్టులను శిక్షణ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి (ఈ ప్రభుత్వానికి పెంపుడు జంతువులుగా వ్యవహరించే వారితో కాదు). ఇందుకయ్యే ఖర్చును భర్తీ చేయడానికి సంపద పన్నును, వారసత్వ పన్నును విధించాలి.**

అనుకున్నట్టుగానే నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం పచ్చి అబద్ధాలతో కొనసాగింది. బిజెపి పాలనా కాలంలో దేశంలో సరుకుల ఉత్పత్తి రంగం చాలా గొప్పగా పురోగమించిందని మోడీ మాట్లాడారు. కాని అంతకు ముందు పదేళ్ళతో పోల్చితే బిజెపి పాలనలో వస్తూత్పత్తి రంగంలో వృద్ధి 17.5 శాతం నుండి 12.6 శాతానికి దిగజారింది ! ఈ స్థాయిని మన దేశం ఎప్పుడో 1960లోనే దాటేసి ముందుకు పోయింది. మోడీ పాలనలో అక్కడి నుండి దిగజారిపోయామన్నమాట. ఇటువంటి దిగజారుడునే మన ఆర్థికవేత్తలు పరిశ్రమల మూసివేత (డీ-ఇండస్ట్రియలైజేషన్) అని అంటారు. పరిశ్రమలు మూతబడుతున్న ఈ దుస్థితినే "పారిశ్రామిక రంగంలో సాధించిన గొప్ప పురోగతి" అంటూ చెప్పుకోవడం ప్రధాని మోడీకే చెల్లింది.

స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రత్యేకించి ఆర్.ఎస్.ఎస్ ను ప్రశంసలతో ముంచెత్తడం కూడా సత్యాన్ని పూర్తిగా మరుగుపరచడమే. స్వాతంత్ర్య పోరాటంలో ఆర్.ఎస్.ఎస్ ఏనాడూ పాల్గొలేదన్న వాస్తవం అందరికీ తెలుసు. అంతేకాదు, ఒకవేళ భారతదేశానికి స్వతంత్రం వచ్చినా, ఆ దేశం తన వ్యవహారాలను తాను నిర్వహించజాలదని, మళ్ళీ పాలనను నిర్వహించడానికి బ్రిటిష్ వాళ్ళనే ఆశ్రయించాల్సి వుంటుందని ఆ సంస్థ నాయకుడు ఎం.ఎస్.గోల్వాల్కర్ తన అంచనాను ప్రకటించాడు (రామ్ పునియానీ రచనల్లో దీని గురించి పేర్కొన్నారు).

ఇక మోడీ ఆర్థిక రంగానికి సంబంధించి చేసిన ప్రధాన ప్రకటన దగ్గరికి వద్దాం. అది వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి)లో ఇవ్వనున్న రాయితీలకు సంబంధించినది. 12 శాతం, 28 శాతం శ్లాబులను ఎత్తివేస్తున్నట్టు ఆయన ప్రకటించాడు. ఇంతవరకూ 12 శాతం శ్లాబు వర్తిస్తున్న సరుకులు ఇకముందు 5 శాతం శ్లాబులోకి వస్తాయి. అలాగే ఇప్పుడు 28 శాతం శ్లాబులో ఉన్నవాటికి ఇకముందు 18 శాతం వర్తిస్తుంది.



ప్రభాత్ పట్నాయక్

దీనిని ఒక "దీపావళి కానుక"గా చెప్పడం పాలకుల ఫ్యూడల్ భావజాలపు మానసిక స్థితిని సూచిస్తుంది. పన్నులు చెల్లించేది ప్రజలు. ఆ ప్రజల సొమ్ము నుంచే ప్రభుత్వానికి పన్ను ఆదాయాలు సమకూరుతాయి. అటువంటి పన్ను రేటును తగ్గించడం అనేది ప్రభుత్వం నుండి ప్రజలకు ఇచ్చే కానుకగా చెప్పుకోవడంతో హేతువు తిరగబడినట్టైంది. ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయాలు ఏవో వారి ప్రైవేటు ఆదాయాలైనట్టు మాట్లాడుతున్నారు. లూయీ-14 అనే ఫ్రెంచి రాజు "రాజ్యం అంటే నేనే" అని ప్రకటించినట్టు ఇప్పుడు మోడీ మాట్లాడుతున్నారు. ఈ ఎన్డీయే ప్రభుత్వం నుంచి ఇటువంటి తలకిందుల ధోరణిని తప్ప మరేం ఆశించగలం? ఆ కూటమి సీనియర్ నేతల్లో కొందరు ఆ మధ్య భారత సైన్యాన్ని "మోడీ గారి సైన్యం" అని ప్రకటించలేదా?

ఇప్పుడు ప్రకటించిన 'కానుక' గురించి పూర్తిగా తెలుసుకుందాం. ఇప్పుడు 28 శాతం శ్లాబులో ఉన్న సరుకుల నుండి జి.ఎస్.టి గా వస్తున్న ఆదాయం మొత్తం జి.ఎస్.టి ఆదాయంలో కేవలం 11 శాతం మాత్రమే. ఈ శ్లాబును 18 శాతానికి తగ్గించినందువలన ఇప్పుడు లభిస్తున్న ఆదాయంలో 10 శాతం మాత్రమే తగ్గుతుంది. 11 శాతంలో 10 శాతం అంటే 1.1. శాతం అన్నమాట. అంటే దీనివలన జి.ఎస్.టి ఆదాయంలో కేవలం 1.1 శాతం మాత్రమే తగ్గుతుంది. అదే విధంగా 12 శాతం శ్లాబు నుండి 5 శాతం శ్లాబుకి తగ్గించినందువలన ఈ శ్లాబు ద్వారా వచ్చే మొత్తం జి.ఎస్.టి ఆదాయంలో 7 శాతం మాత్రమే తగ్గుతుంది. అంటే అన్ని రకాల శ్లాబుల ద్వారా వచ్చే జి.ఎస్.టి ఆదాయంలో కేవలం 0.35 శాతం మాత్రమే తగ్గుతుంది. ఈ రెండు రకాల రాయితీలూ కలిపితే మొత్తం జి.ఎస్.టి లో ప్రభుత్వానికి తగ్గేది కేవలం 1.45 శాతం మాత్రమే. ఆ మేరకు ప్రజలకు మిగులుతుంది. 2024-25 లో మొత్తం జి.ఎస్.టి ఆదాయం రూ. 22.08 కోట్లు. అందులో 1.45 శాతం అంటే రూ.32,016 కోట్లు మాత్రమే. 2024-25 సంవత్సరానికి గాను అంచనా వేసిన జి.ఎస్.టి లో ఇది కేవలం 0.0967 శాతం మాత్రమే. దానిని రౌండ్‌ఫిగర్ చేసి 0.1 శాతం అని అనుకుందాం.

అధికారప్రతినిధులు మాత్రం ఈ 'కానుక' ఇచ్చిన ఫలితంగా మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరించడానికి దారులు తెరుచుకుంటాయి అని చాలా ఊదరగొడుతున్నారు. ఈ కానుక వలన ఆర్థిక వ్యవస్థ ఏ మేరకు విస్తరించే అవకాశం ఉంది అన్నది ఈ కానుక ద్వారా కోల్పోనున్న ఆదాయాన్ని ఏవిధంగా భర్తీ చేయబోతున్నారన్న అంశం మీద ఆధారపడి వుంటుంది. జి.ఎస్.టి లో పన్ను రాయితీలు ఇచ్చిన కారణంగా ప్రభుత్వం ఆదాయం తగ్గి, ఆమేరకు ప్రభుత్వం తన వ్యయాన్ని గనుక కుదించుకున్నట్లైతే (బడ్జెట్‌లో ద్రవ్య లోటు పెరిగిపోకుండా ఉండడం కోసం ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవాలి) ఈ కానుక వలన ఎంత మార్కెట్ విస్తరిస్తుందో, అంతమేరకు మార్కెట్ మొత్తంగా ముడుచుకు పోతుంది కూడా. నికరంగా మార్కెట్‌లో పెరుగుదల ఏమీ ఉండదు. ప్రజలపై పన్నుల భారం ఎంత మేరకు తగ్గుతుందో అంతమేరకు ప్రభుత్వ వ్యయం విద్య, వైద్యం తదితర రంగాలలో తగ్గుతుంది. అందువలన ఈ ప్రకటించిన పన్ను రాయితీలు అటు వృద్ధికీ తోడ్పడవు, అటు సంక్షేమ ఖర్చునూ పెంచవు.

ఒకవేళ ప్రభుత్వ వ్యయంలో కోత పెట్టకుండా పన్ను రాయితీలకు ముందు ఉన్న స్థాయిలోనే దానిని కొనసాగించినట్లయితే, అప్పుడు ఆ మేరకు అది ద్రవ్య లోటును పెంచుతుంది. ప్రజలకు ఇచ్చిన పన్ను రాయితీల వలన ప్రజలు చేసే ఖర్చు ఆ మేరకు పెరుగుతుంది. ఐతే, దాని ప్రభావం ద్విగుణీకృతంగా ఉంటుంది (సాధారణ ప్రజానీకం చేయగల ఖర్చు పెరిగినప్పుడు వారు కొనుగోలు చేసే వినిమయ వస్తువుల పరిమాణం పెరుగుతుంది. ఆ వస్తువులను తయారు చేయడానికి పనుల్లో కార్మికులను వినియోగించడం పెరుగుతుంది. ఈ కార్మికులు కూడా వారి ఆదాయాలను తిరిగి ఖర్చు చేస్తారు. ఆ విధంగా మార్కెట్‌లో విస్తరణ రెట్టింపు, ఒక్కోసారి అంతకన్నా కూడా ఎక్కువగా జరుగుతుంది. ఇప్పుడు ప్రకటించిన పన్ను రాయితీలు కేవలం పేదలకు మాత్రమే వర్తించవు కనుక మార్కెట్ విస్తరణ రెండు రెట్లు కన్నా ఎక్కువగా ఉండకపోవచ్చు). ఈ పెరుగుదల మన వార్షిక వృద్ధిరేటును అదనంగా 0.2 శాతం మాత్రమే పెంచగలదు. ఇది చాలా చాలా చిన్న పెరుగుదల. కేవలం జిడిపిలో 0.1 శాతం మేరకు రాయితీలను ప్రకటించి దానినే 'దీపావళి' కానుకగా చెప్పుకుంటూ లేని గొప్పలకు పోవడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది.

నిజంగానే ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నట్లైతే, అప్పుడు అది ప్రభుత్వ వ్యయాన్ని గణనీయమైన మోతాదులో పెంచవలసి వుంటుంది. మొదటి చర్యగా విద్య, వైద్యం రంగాల్లో ఉన్న ఖాళీ పోస్టులను శిక్షణ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి (ఈ ప్రభుత్వానికి పెంపుడు జంతువులుగా వ్యవహరించే వారితో కాదు). ఇందుకయ్యే ఖర్చును భర్తీ చేయడానికి సంపద పన్నును, వారసత్వ పన్నును విధించాలి.

మనం ఇంత కాలమూ భావిస్తున్న దానికన్నా ఎక్కువ మోతాదులో సంపద అసమానతలు ఈ దేశంలో ఉన్నాయి. దేశంలోకెల్లా అత్యధిక సంపద కలిగిన 1 శాతం సంపన్నుల వద్ద మొత్తం దేశ సంపదలో 40 శాతం వరకూ పోగుబడిందని ఇంతకాలమూ మనం భావిస్తున్నాం. కాని ఇటీవల బెర్న్‌స్టీన్ అనే ఒక అమెరికన్ మేనేజ్‌మెంట్ సంస్థ ప్రకటించిన తాజా అంచనాలు ఈ 1 శాతం సంపన్నులు దేశ సంపదలో ఏకంగా 60 శాతం సంపదను కలిగివున్నారని తెలుస్తోంది. బహుశా ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే సంపద అసమానతలు మన దేశంలోనే అత్యధికంగా ఉన్నాయి. పైగా అవి అనునిత్యమూ మరింత పెరుగుతూనే వున్నాయి.

అందుచేత ఆర్థిక వ్యవస్థను పుంజుకునేట్టు చేయాలి అంటే ఈ సంపద అసమానతలను తగ్గించేందుకు పూనుకోవాల్సిందే. నిజానికి అసమానతలు ప్రజాస్వామిక విలువలకు పూర్తిగా వ్యతిరేకం. స్వాతంత్ర్య దినోత్సవ సందేశం అనేది ప్రధాని తన ఆర్థిక వ్యూహాన్ని ప్రకటించడానికి ఒక మంచి అవకాశం. కాని మోడీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ కోలుకోడానికి దోహదం చేసే వ్యూహాన్ని దేనినీ ప్రకటించలేదు. చాలా అట్టహాసంగా 'దీపావళి' కానుకను ప్రకటించింది. దేశాభివృద్ధికి తోడ్పడే చర్యలను చేపట్టేబదులు వొట్టి కబుర్లతో ప్రజలను మభ్యపెట్టే ఈ ప్రభుత్వం నుండి ఇంతకన్నా ఏమి ఆశించగలం?

విద్య, వైద్యం పూర్తిగా వ్యాపారమయం అయిపోయాయని, వాటి ఖరీదు బాగా పెరిగిపోయి సామాన్యులకు అందనంత ఎక్కువ అయిపోయిందని ఇటీవల ఆర్.ఎస్.ఎస్ అధినేత మోహన్ భగవత్ అంగీకరించాడు. ఈ విధంగా ఒప్పుకోవడం అంటే ఈ రెండు ముఖ్యమైన రంగాలను నిర్వహించే ప్రధాన బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని, నయా ఉదారవాద వ్యూహంలో భాగంగా ప్రైవేటీకరించడం మానుకోవాలని దానర్థం.

ఐతే మోహన్ భగవత్ మొత్తం వాస్తవంలో ఒక భాగాన్ని మాత్రమే అంగీకరించాడు. రెండో వైపు నుంచి ప్రభుత్వం నిర్వహించే విద్య, వైద్య సంస్థలను అతడి అనుచర గణంలోని గూండాలు, చట్టాన్ని అతిక్రమించేవారు ఆక్రమించుకుంటూ వాటిని ఒక పథకం ప్రకారం నాశనం చేస్తున్నారు. యూనివర్సిటీలలో ఆర్.ఎస్.ఎస్ అనుబంధ విద్యార్థి సంస్థల గూండాలు చెలరేగి అక్కడ ఎటువంటి ప్రజాస్వామిక చర్చలను గాని, స్వేచ్ఛగా భావాలను వ్యక్తం చేయడం గాని అనుమతించకుండా అడ్డుకుంటున్నారు. కనీస అర్హతలు కూడా లేని వారిని బోధనా విభాగపు పదవుల్లో నియమిస్తున్నారు. తాము ఎంపిక చేసినవారిని రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమిస్తున్నారు. ఆ గవర్నర్లే యూనివర్సిటీలకు చాన్సలర్లుగా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటీల పాలనా విభాగాధిపతులుగా కూడా ఆర్.ఎస్.ఎస్ వారినే నియమిస్తున్నారు. యూనివర్సిటీల నాణ్యతను కావాలనే ఈ విధంగా నాశనం చేస్తూంటే ఏ తల్లిదండ్రులైనా తమ బిడ్డల్ని అటువంటి యూనివర్సిటీలకు ఎందుకు పంపుతారు? ప్రభుత్వ నిర్వహణలో ఉన్న యూనివర్సిటీలకు ఒకవైపు నుండి నిధులలో కోత పెట్టడమేగాక మరొకవైపు నుండి పనిగట్టుకుని మరీ వాటి నాణ్యతను దెబ్బ తీయడం చూస్తున్నాం (ఇదంతా మోహన్ భగవత్‌గారి ఆధ్వర్యంలోని ఫాసిస్టు సంస్థల పుణ్యమే).

దీని ఫలితంగా విద్యారంగం పూర్తిగా దెబ్బ తినిపోయింది. వైద్య వ్యవస్థ దెబ్బతినిపోయింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ఉపాధి కల్పన పథకాలు దెబ్బతినిపోయాయి. 79 సంవత్సరాల స్వతంత్రం తర్వాత ఈ దేశం చాలా అస్తవ్యస్థ పరిస్థితులను చవిచూస్తోంది. నయా ఉదారవాద విధానాలు, దాని పర్యవసానంగా బలపడ్డ ఫాసిస్టు శక్తుల ఉమ్మడి ప్రభావమే ఇది. మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఈ ముప్పు గురించిగాని, దాని నుండి బైటపడే మార్గం గురించి కాని ఎటువంటి ప్రస్తావనా లేదు.

(స్వేచ్ఛానుసరణ)

వ్యాఖ్య

ఆత్మనిర్భరత-ఎరువుల కొరత

శ్రీకాకుళం జిల్లా బూర్జలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

> **దేశంలో యూరియా నిల్వలు అంతగా పడిపోవటానికి కారకులు ఎవరు? మోడీ సర్కార్ కాసుల కక్కుర్తే. పిసినారి వాళ్లకు కూడా ముందు చూపు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి అది కూడా ఉన్నట్లు లేదు. ఇప్పుడు చైనా నుంచి అధిక ధరలకు దిగుమతి చేసుకొనేందుకు నిర్ణయించినట్లు చెబుతున్నారు, అది రావాలన్నా కనీసం నెలన్నర పడుతుందని వార్తలు. చేతి చమురు వదులుతున్నది, రైతాంగం నుంచి విమర్శలు సరేసరి. ప్రభుత్వాల నుంచి అనేక రాయితీలు పొందిన కాకినాడ నాగార్జున ఎరువుల కంపెనీ మామూలు యూరియా బదులు గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేసి లాభాలు పొందుతున్నదని వార్త. ప్రభుత్వమే పట్టనట్లు ఉంటే ప్రైవేటు కంపెనీల గురించి చెప్పేదేముంది!**

ఎరువుల కొరత! దీనికి ఎవరిని తప్పు పట్టాలి? దేశంలో ఏం జరిగినా చివరికి సూర్యుడు తూర్పున ఉదయించినా, పడమర అస్తమించినా నరేంద్రమోడీ కారణంగానే జరుగుతోందని చెబుతున్నారు కదా! మరి ఎరువుల కొరతకు నెహ్రూ కారణమని చెబుదామా, కుదరదే !! కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సమాచారం ప్రకారం 2025 ఆగస్టు ఒకటవ తేదీ నాటికి యూరియా నిల్వలు 37.19 లక్షల టన్నులు ఉంది. అంతకు ముందు ఏడాది అదే తేదీతో పోలిస్తే 49.24 లక్షల టన్నులు తక్కువ. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తగినంతగా నిల్వ చేయని కారణంగా యూరియా కొరత తప్ప కేంద్రానిది తప్పేమీ లేదని చెప్పే బిజెపి నేతల ధైర్యానికి మెచ్చుకోవాలి! ఆంధ్రప్రదేశ్ కొత్తగా రెండింజన్ల పాలనలోకి వెళ్లింది. అక్కడ కూడా యూరియా రావాల్సినంత రాలేదని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రానికి మొరపెట్టుకున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని ఎంతగా దాచిపెట్టినా వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. గల్లీ నుంచి ఢిల్లీ నేతల వరకు బుకాయిస్తున్న బిజెపి నేతలవి నోళ్లా మరొకటా అని రైతులు అనుకుంటున్నారు.

ఎం. కోటేశ్వరరావు

దేశంలో యూరియా నిల్వలు అంతగా పడిపోవటానికి కారకులు ఎవరు? మోడీ సర్కార్ కాసుల కక్కుర్తే. పిసినారి వాళ్లకు కూడా ముందు చూపు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి అది కూడా ఉన్నట్లు లేదు. మే నెలలో టన్ను యూరియా దిగుమతి ధర నాలుగు వందల డాలర్లకు అటూ ఇటూ ఉండగా ఇప్పుడు 530 ఉన్నట్లు వార్త. ఎవడబ్బ సొమ్మని రామచంద్రా అని కంచర్ల రామదాసు అన్నట్లుగా...తక్కువకు దొరికినప్పుడు కొనకుండా ఇప్పుడు దిగుమతులకు హడావుడి పడటం దేనికి? ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా పడతాయని వాతావరణ శాఖ చెప్పింది, అదే జరిగితే పంటల సాగు పెరుగుతుందని గ్రహించటానికి కేంద్రంలో వ్యవసాయం గురించి తెలిసిన వారు ఉంటేగా! ఇప్పుడు చైనా నుంచి అధిక ధరలకు దిగుమతి చేసుకొనేందుకు నిర్ణయించినట్లు చెబుతున్నారు, అది రావాలన్నా కనీసం నెలన్నర పడుతుందని వార్తలు. చేతి చమురు వదులుతున్నది, రైతాంగం నుంచి విమర్శలు సరేసరి. ప్రభుత్వాల నుంచి అనేక రాయితీలు పొందిన కాకినాడ నాగార్జున ఎరువుల కంపెనీ మామూలు యూరియా బదులు గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేసి లాభాలు పొందుతున్నదని వార్త. ప్రభుత్వమే పట్టనట్లు ఉంటే ప్రైవేటు కంపెనీల గురించి చెప్పేదేముంది!

ఒక్క యూరియా విషయంలోనే కాదు అన్ని ఎరువుల పరిస్థితి కాస్త అటూ ఇటూగా అంతే. డిఏపి నిల్వలు గతేడాది 15.82 లక్షల టన్నులుండగా ఆగస్టు ఒకటి నాటికి ఈ ఏడాది 13.9 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 46.99 లక్షల టన్నులకుగాను 34.97 ల.టన్నులు, ఎంఓపి 8 లక్షలకు గాను 6.27 లక్షల టన్నులు ఉండగా సూపర్‌గా రైతులు పిలిచే ఎస్ఎస్‌పి మాత్రం గతేడాది కంటే స్వల్పంగా ఎక్కువగా నిల్వలు ఉన్నాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పలువురు ఎంపీలు ఎరువుల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. యూరియా తరువాత ఎక్కువగా వినియోగించేది డిఏపి. చైనా నుంచి 2023-24లో 22.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకోగా మరుసటి ఏడాది 8.47 ల.టన్నులు, ఈ ఏడాది జులైలో కేవలం 97 వేల టన్నులు మాత్రమే దిగుమతి చేసుకున్నట్లు ఎరువులు, రసాయనాల సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లోక్‌సభకు రాతపూర్వక సమాధానంలో చెప్పారు. చైనా ప్రభుత్వ తనిఖీ నిబంధనలే దీనికి కారణమన్నారు. పోనీ ఇతర దేశాల నుంచి ఆమేరకు దిగుమతి చేసుకున్నారా అంటే అదీ లేదు. అసలు కారణం ఏమంటే అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా ధర పెరగటమే, ఆ మొత్తాన్ని సబ్సిడీ రూపంలో ప్రభుత్వం భరించాలి గనుక అసలు దిగుమతులే నిలిపివేశారు. ఇదీ రైతుల పట్ల నరేంద్రమోడీ సర్కార్ శ్రద్ధ. కేంద్ర మంత్రి సమాచారం ప్రకారమే 2024 ఏప్రిల్‌లో టన్ను డిఏపి దిగుమతి ధర 542 డాలర్లు కాగా 2025 జులైలో అది 800 డాలర్లకు చేరింది. మరోసారి 2022 నాటి పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. నాడు డిఏపి ధర టన్ను 900 నుంచి వెయ్యి డాలర్లు ఉండగా ఈ ఏడాది దాని తయారీలో కీలకమైన ఫాస్ఫరిక్ యాసిడ్ ధర 2025 జనవరి నుంచి మార్చి నెలలో 1,055 డాలర్లకు పెరగ్గా...జులై, సెప్టెంబరు మాసాలకు 1,258 డాలర్లకు పెరిగిందట. పులి మీద పుట్ర మాదిరి ధరలు పెరగటమే కాదు, మన రూపాయి విలువ పతనం కావటంతో అది కూడా అదనపు భారాన్ని మోపుతున్నది.

ఫాస్ఫేట్, పొటాష్, డిఏపి వంటి ఎరువుల దిగుమతి మీద ఎలాంటి ఆంక్షలు లేవు. వాటిని ప్రైవేటు వారు తయారు చేయవచ్చు లేదా దిగుమతి చేయవచ్చు. ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డా లోక్‌సభకు రాతపూర్వకంగా తెలిపిన సమాచారం ప్రకారం గత ఐదు సంవత్సరాలలో చూస్తే మూడు సంవత్సరాలు డిఏపి ఉత్పత్తి తగ్గింది. 2022లో 43.47, 2023లో 42.93, 2024లో 37.69లక్షల టన్నుల (ఐదేళ్ల నాటి స్థితి) చొప్పున ఉత్పత్తి జరిగింది. 2023 జూన్ ఒకటి నాటికి 33.2, 2024లో 21.6, 2025 జూన్ నాటికి నిల్వలు 12.4 లక్షల టన్నులకు తగ్గాయి. దీంతో అనేక ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ లేదా అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. నరేంద్రమోడీ ఎంతో ముందు చూపుగల నేత, 2014లో నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించిన గొప్ప యోధుడని పొగుడుతున్నారు కదా! అన్నీ కాంగ్రెసే చేసిందనే బొమ్మరిల్లు డైలాగులు వల్లించటం తప్ప పదకొండేళ్లలో చేసిందేమిటి! ఎరువుల కొరత, అనిశ్చితికి పునాది కాంగ్రెస్ హయాంలో నూతన ఆర్థిక విధానాలలోనే పడింది. వాటిని మరింత సమర్ధవంతంగా, వేగంగా అమలు జరుపుతున్నట్లు మోడీ చెప్పుకుంటున్నారు. చైనా నుంచి వస్తువులను చౌకగా దిగుమతి చేసుకొని తన పరిశ్రమలను అమెరికా మూసివేసింది లేదా పక్కన పెట్టింది. మన పాలకులు వారు కాంగ్రెస్ అయినా బిజెపి అయినా అదే విధంగా ప్రభుత్వ రంగ ఎరువుల పరిశ్రమలను పక్కన పెట్టారు (మూసివేసిన రామగుండం ఫ్యాక్టరీని తెరవటం తప్ప కేంద్ర ప్రభుత్వం కొత్తగా పెట్టింది లేదు). కోళ్లను పెంచటం ఎందుకు? గుడ్లు, మాంసం దిగుమతి చేసుకుంటే పోలా! అన్నట్లుగా... పెట్టుబడి, కార్మికులు, వేతనాలు, ఒప్పందాలు ఇవన్నీ ఎందుకు దిగుమతి చేసుకుంటే పోలా! అని మన పాలకులు అటువైపు చూశారు. ప్రపంచంలో పరిస్థితులన్నీ ఒకే విధంగా ఉండవనే లోకజ్ఞానాన్ని కోల్పోయారు.

నేడు ప్రతిదీ రాజకీయాలతో ముడి పెడుతున్న తీరు ప్రపంచమంతటా ఉంది. అందుకే ఎవరి మీదా ఆధార పడకుండా స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం మరింత పెరిగింది. చైనాతో సాధారణ సంబంధాల పునరుద్ధరణకు పూనుకున్న తరువాత అక్కడి నుంచి ఎరువుల దిగుమతికి అవకాశం దొరికిందనే వార్తలు వచ్చాయి. గాల్వన్ లోయ ఉదంతాల తరువాత మనదేశం చైనా యాప్‌ల నిషేధం, పెట్టుబడుల మీద ఆంక్షలను విధించిన సంగతి తెలిసిందే. దీనికి తోడు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతో కలసి క్వాడ్‌గా చైనా వ్యతిరేకతకు పూనుకున్న సంగతి కూడా తెలిసిందే. దానికి ప్రతిగా చైనా మనం దిగుమతి చేసుకుంటున్న ఎరువులు, విలువైన ఖనిజాలు, విద్యుత్ వాహనాలకు అవసరమైన మాగ్నెట్లు, ఇతర విడి భాగాల మీద ఆంక్షలు విధించటం బహిరంగ రహస్యం. ఇరుగు పొరుగు దేశాలతో మన జాగ్రత్తలో మనముండటం తప్పు కాదు గానీ మన స్వతంత్ర విదేశాంగ విధానంలో భాగంగా ఎవరితోనూ శతృత్వం పెంచుకోవాల్సిన అవసరం లేదు. మనం చర్చించుకున్నది ఎరువుల గురించి గనుక ఈ రంగంలో ముందుచూపు లేక కోట్లాది మంది రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఇబ్బందుల్లోకి నెట్టింది. మన ఆహార పంటల దిగుబడులు, భద్రతకూ ఈ వైఖరి నష్టదాయకం. జనం ఆలోచించాలి మరి!

★

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

పాత పెన్షన్ అమలు చేయాలి

- డిఎస్సి-2003 ఉపాధ్యాయుల ఆందోళన
- మద్దతు తెలిపిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిఎస్సి-2003 ఫోరమ్ చేపట్టిన మహాధర్నాకు పలు ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఎమ్మెల్సీలు మద్దతు తెలిపారు. విజయవాడలోని ధర్నా చౌక్‌లో నిర్వహించిన ఈ ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కూడా మద్దతు తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఏఎస్ రామకృష్ణ, ఎపి ఎన్జీవో అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ఫ్యాప్టో అధ్యక్షులు సాయిశ్రీనివాస్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, పిఆర్‌టియు అధ్యక్షులు మిట్ట కృష్ణయ్య, ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు కె శ్రీనివాసరావు, ఎపి సిపిఎస్ఇఎ అధ్యక్షులు దాస్, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్సి-2003 నోటిఫికేషన్ విడుదల చేసిన సమయంలో పాత పెన్షన్ విధానమే అమల్లో ఉందని తెలిపారు. నియామక ప్రక్రియ ఆలస్యం కావడంతో తమను బలవంతంగా నూతన పెన్షన్ విధానంలోకి 2005లో మార్చారని, దీనివల్ల ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానపరమైన లోపాల వల్ల నష్టపోయిన వారికి కేంద్రప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పాత పెన్షన్‌లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖవద్ద పూర్తి వివరాలు ఉన్నప్పటికీ, నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 16 రాష్ట్రాలు కేంద్ర ఉత్తర్వులను అమలు చేశాయని చెప్పారు. ఈ సమస్య కేవలం ఉపాధ్యాయులతో పాటు పోలీస్, ఇతర శాఖలకు చెందిన మొత్తం 11వేల మంది ఉద్యోగులకు ఉందన్నారు. మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయకుండా రాష్ట్రప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ నాయకులు ఎం శివశంకరరావు, తమ్ము నాగరాజు, కె లక్ష్మీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్‌పై జోనల్ కమిషనర్ దాడి

- నిరసనగా సహచర డ్రైవర్లు ఆందోళన

ప్రజాశక్తి - భీమునిపట్నం (విశాఖపట్నం)

జివిఎంసి రెండో వార్డు ఆదర్శ నగర్ - 2 సచివాలయం పరిధిలో సోమవారం విధుల్లో ఉన్న క్లాప్ వాహన డ్రైవర్ ఇంటి శ్రీనివాస్‌పై జివిఎంసి జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్ప నాయుడు చేయి చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న సహచర క్లాప్ వాహన డ్రైవర్లు వాహనాలను నిలిపివేసి జోనల్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. రోజువారీ ఆకస్మిక పర్యటనలో భాగంగా ఆదర్శనగర్‌లో జెడ్‌సి పర్యటించారు. చెత్త సేకరణలో భాగంగా ఇంటింటికీ వాహనం రావాల్సి ఉండగా ఒకే చోట వాహనం నిలిపివేసి చెత్త సేకరిస్తున్నారంటూ సదరు డ్రైవరుపై కొందరు స్థానికులు జెడ్‌సికి ఫిర్యాదు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ అక్కడే ఉన్న క్లాప్ వాహన డ్రైవర్ శ్రీనివాస్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా నేరుగా అతని చెంప చెల్లుమనిపించారు. సమాచారం తెలుసుకున్న సహచర డ్రైవర్లు జోనల్ కార్యాలయం వద్దకు ఉన్న పళంగా వచ్చి బైఠాయించి ఆందోళనకు దిగారు. వారికి సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి మద్దతు తెలిపి మాట్లాడారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే మందలించడమో, షోకాజ్ నోటీసు ఇవ్వడమో చేయాలి తప్ప

జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన క్లాప్ డ్రైవర్లు

చేయి చేసుకోవడం తగదన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో జెడ్‌సి తన కార్యాలయానికి రాగా ఆయన ఛాంబర్‌ను డ్రైవర్లు చుట్టుముట్టారు. దాడి ఘటనపై డ్రైవర్ శ్రీనివాస్‌కు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. అందుకు జెడ్‌సి వివరణ ఇస్తూ విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్న ఫిర్యాదుతో ఆగ్రహం పట్టలేక చేయి చేసుకున్నాను తప్ప, ఉద్దేశ పూర్వకంగా చేయలేదని చెప్పుకొచ్చారు. ఇక నుంచి ఇటువంటి పొరపాట్లు జరగవని తెలిపారు. దీంతో డ్రైవర్లు ఆందోళన విరమించి విధుల్లోకి వెళ్లారు.

ఎన్‌డిఎలో వైసిపి అనధికారిక భాగస్వామి

- సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌డిఎ కూటమిలో అనధికార భాగస్వామిగా వైసిపి మారిందని సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణకు వైసిపి మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీ తీరు మరోసారి బయటపడిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ నిర్ణయాన్ని ఆ పార్టీ ఎంపిలు, ఇతర నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి ప్రయత్నిస్తున్న ఇండియా బ్లాక్‌కు అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతును అందించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు ఎన్‌డిఎ కూటమి పార్టీలకు హానికరమని వ్యాఖ్యానించారు.

డిగ్రీ అడ్మిషన్లకు 1.17 లక్షల మంది నమోదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిగ్రీ అడ్మిషన్లకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 17 వేల మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. నమోదైన వారిలో 1,13,299 మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. మొత్తం ఇప్పటి వరకు 51,495 మంది తమ దరఖాస్తులను పూర్తిచేశారు. వీరిలో 15,510 మంది 53,997 వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. కేవలం ఒక్క విద్యార్థి మాత్రమే కళాశాలలకు వెళ్లి 13 వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చాలా ఆలస్యమవుతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసేందుకు చాలా సమయం పడుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సర్టిఫికెట్ కోసమే కనీసం 40 నిమిషాలు పడుతుందని చెబుతున్నారు. కళాశాలలకు లాగిన్ ఐడి, పాస్‌వర్డులను ఇ-మెయిల్ ద్వారా ఉన్నత విద్యామండలి పంపింది.

శ్రీశైలానికి తగ్గిన వరద

- తొమ్మిది గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్,గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలకు వరద ప్రవాహం సోమవారం తగ్గుముఖం పట్టింది. జూరాల నుంచి 2,67,527 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 9,039 క్యూసెక్కులతో పాటు శ్రీశైలం జలాశయానికి 2,76,566 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. బ్యారేజీ తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,39,868 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 881.90 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకు గాను ప్రస్తుతం 198.3623 టిఎంసిలుగా నమోదైంది. నాగార్జున సాగర్‌కు 2.50 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా 26 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2.22 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 82,436 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి వచ్చే ప్రవాహంతో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే వరదనీటితో ప్రకాశం బ్యారేజీకి 3.23 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. వచ్చిన నీటిని వచ్చినట్లు 70 గేట్ల ద్వారా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.



శ్రీశైలం తొమ్మిది గేట్ల ద్వారా నీటి విడుదల

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. వినాయక ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లోని పందిర్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు లోకేష్‌ను కోరారు. దీనిపై స్పందించిన లోకేష్, సిఎం చంద్రబాబు కలిసి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు. లోకేష్ వినతిపై సానుకూలంగా స్పందించిన సిఎం... ప్రత్యేకంగా జిఓ విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాబోయే విజయదశమి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటుచేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

చేనేతకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెస్తాం

- చేనేత,హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ హ్యాండ్ మేడ్‌తో తయారైన చేనేత, హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల తెలిపారు. విజయవాడలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో సోమవారం 'గాంధీ బునకర్ మేళా' (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025)ను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వారం రోజుల పాటు కొనసాగే చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలకు చెందిన స్టాళ్లను పరిశీలించారు. ఒక్కో చీర తయారీకి ఎన్ని రోజులు పడుతుంది? ఎంత మంది చీర తయారీలో పాల్గొంటారు? తదితర విషయాలను స్టాళ్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మన వస్తువులకు ఎలా బ్రాండింగ్ చేయాలి, వాటికి ఆదరణ ఎలా పెంచాలనే విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. వన్

చేనేత వస్త్ర ప్రదర్శనలో వస్త్రాలను పరిశీలిస్తున్న సుచిత్ర ఎల్ల

డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ కింద మొత్తం 30 అవార్డుల్లో మన చేనేతకు 10 అవార్డులు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు, రాష్ట్రంలో 9 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖా రాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ రాజారావు, డిప్యూటీ డైరెక్టర్ బి.నాగేశ్వరరావు, ఎడిలు హరికృష్ణ, వనజ, 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి పాల్గొన్నారు.

మెగా సిటీగా తిరుపతి

- తుడా టవర్స్ వేగవంతం చేయాలి : మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దినదినాభివృద్ధి చెందుతున్న తిరుపతిని మెగా సిటీగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం తుడా కార్యాలయంలో తుడా టవర్స్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్రమశిక్షణ లేకుండా టౌన్‌ప్లానింగ్ చేశారన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించగా అనేక లేఅవుట్లు, భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్లు గుర్తించామన్నారు. అందుకే ప్రజలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీం (బిపిఎస్) అవకాశాలు కల్పించామని తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించామని, భవిష్యత్ తరాలకు అవసరమైన అభివృద్ధికి అనుగుణంగా నగర నిర్మాణ నిబంధనలను సరళతరం చేశామన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రాంతాల్లో టిడిఆర్ బాండ్ల సమస్య పెరుగుతోందన్నారు. తణుకు ప్రాంతంలో రూ.50 కోట్ల విలువైన టిడిఆర్ బాండ్లను రూ.750 కోట్లకు జారీ చేశారని, ఇది పెద్ద స్కాం అని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఇఇలు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే

- వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆరోపణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పింఛన్లు అందక మానసిక ఒత్తిడితో జరుగుతున్న మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆడంబరాలకు పెట్టే ఖర్చుతో వికలాంగులకు పెన్షన్లు ఇవ్వొచ్చని తెలిపారు. ప్రభుత్వం కళ్లుండీ వికలాంగులను చూడలేకపోతోందని, రాజకీయం చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. అభాగ్యుల పట్ల ప్రభుత్వం దయతో వ్యవహరించాలని, ఎవరూ బలవన్మరణానికి పాల్పడవద్దని పేర్కొన్నారు.

ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం : టిజెఆర్

పాన్‌షాపులు, కిరాణా కొట్లు, వీధిచివర ఎక్కడ చూసినా మద్యమే కనిపిస్తోందని వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. ప్రజల మాన, ధన, ప్రాణాలను దోచుకుంటున్న ప్రభుత్వానికి పేద మహిళల ఉసురు తగులుతుందని అన్నారు. ఒకవైపు అందీ అందని పథకాలు ఇస్తూ మరోవైపు రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ లేదు : నలమారు

కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు రక్షణ లేదని, నిత్యం ఉద్యోగులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని వైసిపి ఎంప్లాయీస్ వింగ్ అధ్యక్షులు నలమారు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. స్పీకరు స్థానంలో ఉన్న అయ్యన్నపాత్రుడు పోలీసులపై బూతుపురాణం ఎత్తుకున్నారని అన్నారు. మచిలీపట్నంలో జనసేన నేతలు హోంగార్డుపై దాడి చేశారన్నారు. శ్రీకాకుళంలో వీడియోకాల్స్‌తో మహిళను టిడిపి ఎమ్మెల్యే వేధించారని తెలిపారు. శ్రీశైలంలో అటవీశాఖ అధికారులపై టిడిపి ఎమ్మెల్యేలు దాష్టీకానికి పాల్పడ్డారని వివరించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ బొల్లా సుబ్బారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, డి నెం.71-1-18/1, కోనేరు వారి వీధి, బాస్కర్ డిజిటల్ స్టూడియో దగ్గర, పటమట, విజయవాడ-520010.
2. శ్రీ బొల్లా సుబ్బారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, నిరిక్ హైట్స్, 1వ అంతస్తు, రామకుంట నగర్, పుద్దుల ఆశ్రమం దగ్గర, కానూరు, విజయవాడ-520007.
3. శ్రీమతి కోసేటి ప్రవంత, తండ్రి : ఓంకార్, డి నెం.71-1-18/1, కోనేరు వారి వీధి, బాస్కర్ డిజిటల్ స్టూడియో దగ్గర, పటమట, విజయవాడ-520010.
4. శ్రీమతి కోసేటి ప్రవంత, తండ్రి : ఓంకార్, నిరిక్ హైట్స్, 1వ అంతస్తు, రామకుంట నగర్, పుద్దుల ఆశ్రమం దగ్గర, కానూరు, విజయవాడ-520007.

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేదీ	ఈ తేదీ నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు (2% పీనల్ వడ్డీతో కలిపి)
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000571174	రూ. 55,48,000/- తేదీ. 03.02.2022	రూ. 55,55,129.28/-	10.25%

తేది: 18.08.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అనకాపల్లి మెయిన్ బ్రాంచ్ (00805)
నెహ్రూ చౌక్ జంక్షన్, అనకాపల్లి గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా-531001. ఇ-మెయిల్ : 00805@sbi.co.in

ఋణగ్రహీతలు & హామీదారుల కొరకు సంక్షిప్త డిమాండు నోటీసు

4) డిమాండు నోటీసు తేదీ : 11.08.2025 — ఎన్‌పిఏ తేదీ : 08.08.2025

తేదీ : 11.08.2025, ప్రదేశం : అనకాపల్లి — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు: టవర్-3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070. రీజినల్ ఆఫీసు: 4వ అంతస్తు, జానకీ అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్-500016.
సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన
ఏదైతే, క్రింది సంతకందారు నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) ఆర్డినెన్స్, 2002 (ఆర్డర్ 3 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద ...
తేది: 26.08.2025.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు
తేది : 26.08.2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన
ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

క్ర. సం.	ఋణగ్రహీత(ల) పేరు/ ఋణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	గురునాథ చిన్న హనుమన్ / గురునాథ మహి / LBJAP00005212798	... 20/08/2025	18.05.2025 Rs. 10,47,756.00/-	జగ్గయ్యపేట

తేది: 26 ఆగస్టు, 2025, ప్రదేశం: జగ్గయ్యపేట — అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్: 1వ అంతస్తు, శ్రీహరి టవర్స్, #59A-1-5/1, మేరీ స్టెల్లా కాలేజీ ప్రక్కన, పి.పి. నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520 008, ఫోన్ నం: 0866-2429130.
నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013, CIN L65920MH1994PLC080618 Website: www.hdfcbank.com
స్వాధీనతా ప్రకటన
ప్రదేశం: విజయవాడ, తేది: 26/ఆగస్టు/2025 — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తరపున

ఇండోనేషియా పార్లమెంట్ ముట్టడి

- కదంతొక్కిన విద్యార్థి లోకం
- ఎంపీల అలవెన్స్‌ల పెంపునకు వ్యతిరేకంగా నిరసనలు
- పోలీసుల కాల్పులు, పలువురు విద్యార్థుల అరెస్ట్

ఇండోనేషియా పార్లమెంట్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

జకార్తా : ఇండోనేషియా పార్లమెంట్ భవనాన్ని సోమవారం నాడు విద్యార్థులు ముట్టడించారు. పార్లమెంట్ భవనం వద్ద మంటలు రాజేసి నిరసన తెలిపించారు. పోలీసులు కాల్పులు జరపటంతో ఘర్షణ తీవ్రమయింది. పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నామని, పార్లమెంట్‌కు వెళ్లే రహదారులను మూసేశామని, పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు. రోడ్లన్నీ మూసేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాజధాని స్తంభించిపోయింది. ఈ నిరసనలకు ఆల్ ఇండోనేషియన్ స్టూడెంట్ యూనియన్, ఇండోనేషియా విశ్వవిద్యాలయాల యూనియన్‌లు నాయకత్వం వహించాయి. వీరితో పాటు పౌర సంఘాలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఆగ్నేయాసియా దేశాల్లో ఇండోనేషియా పెద్ద ఆర్థిక వ్యవస్థ. అధ్యక్షుడు ప్రబోవో సబియాంటో ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని, కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించి పేదల సంక్షేమానికి కోత పెట్టారు. మరో వైపు 580 మంది పార్లమెంట్ సభ్యుల గృహ అలవెన్స్‌లను 50 లక్షల రూపియాలకు (రూ.35,000) పెంచారు. ఇప్పటికే ఎంపీలు తీసుకుంటున్న నెలవారీ జీతం ఒక కోటి రూపియాలకు ఇది అదనం. సామాన్య పౌరుడి సగటు ఆదాయం కంటే ఎంపీల గృహ అలవెన్స్ 20 రెట్లు ఎక్కువ. ఈ పెంపు ఇండోనేషియన్లకు ఆగ్రహం కలిగించింది. పార్లమెంట్ స్పీకర్ పువాన్ మహారాణి ప్రస్తుత ధరలను జాగ్రత్తగా పరిశీలించి గృహ అలవెన్స్‌ను నిర్ణయించామని తెలపటం గమనార్హం.

ప్రధాని మోడీ డిగ్రీ వివాదంపై సిఐసి ఉత్తర్వులను కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ గ్రాడ్యుయేషన్ పట్టాపై కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి) జారీ చేసిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ప్రధాని నరేంద్ర మోడీ గ్రాడ్యుయేట్ అయిన సంవత్సరం 1978లో ఢిల్లీ యూనివర్శిటీ బిఎ రికార్డులను తనిఖీ చేయడానికి ఆర్‌టిఐ కార్యకర్త నీరజ్‌కి అనుమతినిస్తూ 2016 డిసెంబర్ 21న సిఐసి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాని మోడీ గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి ఆర్‌టిఐ కార్యకర్త నీరజ్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

సిఐసి ఉత్తర్వులను సవాలు చేస్తూ ఢిల్లీ యూనివర్శిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సచిన్ దత్తా ఫిబ్రవరి 27న తీర్పును రిజర్వ్ చేశారు. దానిపై సోమవారం సిఐసి ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు. "ప్రజా ప్రయోజనాల రీత్యా, అన్న అంశానికి, ప్రజలకు ఆసక్తి వుందన్న అంశానికి చాలా తేడా వుందని, ఈ రెండు అంశాలు కూడా పూర్తి భిన్నమైనవని జస్టిస్ సచిన్ దత్తా వ్యాఖ్యానించారు.

త్వరలో భారత్-చైనా మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులు

న్యూఢిల్లీ : భారత్, చైనా మధ్య సంబంధాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో త్వరలోనే ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసుల పునరుద్ధరణ చోటు చేసుకోనుందని తెలుస్తోంది. కరోనా సమయంలో 2020 నుంచి రెండు దేశాల మధ్య డైరెక్ట్ విమాన సర్వీసులు నిలిపివేయబడ్డాయి. ఇటీవల చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి భారత్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు వాణిజ్య అంశాలపై ఇరు దేశాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. అందులో విమానయానానికి సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి భారతీయ విమానయాన సంస్థలతో పాటు చైనా విమానయాన సంస్థలు ఇరు దేశాల రాకపోకలకు సంబంధించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఆసక్తిగా ఉన్నాయి. భారత్, చైనా మధ్య ప్రత్యక్ష విమానాలు లేకపోవడం వల్ల ఇరు దేశాల విమానయాన సంస్థలు ప్రయాణికుల డిమాండ్‌ను కోల్పోయాయి. దీంతో థర్డ్ పార్టీ ఆసియా దేశాల విమానయాన సంస్థలు లాభపడుతున్నాయి. ఇప్పుడు వీసా సౌలభ్యం, డైరెక్ట్ విమానాలతో ఈ మార్గంలో ప్రయాణ సమయం, ఖర్చు తగ్గనుంది. తద్వారా రెండు దేశాల విమానయాన సంస్థలకు లాభదాయక అవకాశాలు పెరగనున్నాయి.

బేయర్ నుంచి 'కామాలస్' కీటక నాశని

హైదరాబాద్ : వ్యవసాయోత్పత్తుల కంపెనీ బేయర్ కొత్తగా కీటకనాశని 'బేయర్ కామాలస్'ను ఆవిష్కరించినట్టు తెలిపింది. ఇది ఉద్యానవన రైతుల కోసం రూపొందించిన విశాల శ్రేణి క్రిమిసంహారక మందు అని పేర్కొంది. ఇది ఆకు, కాయ తొలిచే, రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నియంత్రిస్తుందని ఆ కంపెనీ పేర్కొంది.

సుప్రీంకోర్టు జడ్జీలుగా అలోక్ ఆరాధే, విపుల్ పంచోలి

- కొలీజియం సిఫార్సు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రస్తుత బాంబే, పాట్నా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు అలోక్ ఆరాధే, విపుల్ మనుభాయ్ పంచోలిలను కొలీజియం సిఫార్సు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం ఈ సిఫార్సు చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో ఆరాధే మూడో స్థానంలోనూ, పంచోలి 19వ స్థానంలోనూ ఉన్నారు.

సంజయ్‌కుమార్‌పై క్రిమినల్ చర్యలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : సెఫాలజిస్ట్ (ఎన్నికల సర్వేలు నిర్వహించే వ్యక్తి), 'సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సిఎస్‌డిఎస్)' కో డైరెక్టర్ సంజయ్ కుమార్‌కు అరెస్ట్ నుండి సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై తప్పుడు విశ్లేషణ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు ఆయనపై తీసుకోదలచిన క్రిమినల్ చర్యలపై సుప్రీం స్టే విధించింది. తనపై చర్యలను కొట్టివేయాలంటూ కుమార్ పెట్టుకున్న పిటిషన్‌పై సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆయనకు అరెస్ట్ నుండి రక్షణ కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంజయ్‌కుమార్ ఆ పోస్టును తొలగించి, బహిరంగ క్షమాపణలు చెప్పినప్పటికీ ఆయనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని కుమార్ తరఫున సీనియర్ న్యాయవాదులు వివేక్ టంఖా, సమీర్ సోధిలు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ఈ వ్యక్తి అత్యంత గౌరవనీయుడని, ఇది పొరపాటు అందువల్ల సంజయ్ కుమార్‌పై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. సోషల్‌మీడియాలో పోస్టుల ద్వారా మహారాష్ట్ర ఓటర్ల జాబితాకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆరోపిస్తూ మహారాష్ట్ర పోలీసులు, భారత ఎన్నికల సంఘం సంజయ్‌కుమార్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశాయి. వాటిపై సంజయ్ కుమార్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

నాజర్ ఆస్పత్రిపై ఇజ్రాయిల్ దాడి

- ఐదుగురు జర్నలిస్టులు, పలువురు వైద్యులు సహా 20 మంది మృతి
- గాజాలో గత 24 గంటల్లో 58 మంది బలి

గాజా, దేర్ అల్ బలాహ్ : ఆసుపత్రులపై సైతం ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. దక్షిణ గాజాలోని నాజర్ ఆస్పత్రిపై దాడిలో ఐదుగురు జర్నలిస్టులతో సహా 20మంది మరణించారని అధికారులు సోమవారం తెలిపారు. మృతుల్లో పలువురు డాక్టర్లు, పౌర రక్షణ సభ్యులు కూడా ఉన్నారు. అంతకుముందు జరిగిన దాడుల్లో గాయపడిన వారికి చికిత్సనందిస్తుండగా ఈ దాడి జరగడంతో వారంతా మరణించారు. డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. గత 24గంటల్లో గాజా వ్యాప్తంగా జరిగిన దాడుల్లో మృతి చెందిన వారి సంఖ్య 58కాగా, 308మంది గాయపడ్డారు. వీరిలో 28మంది ఆహారం కోసం వెళ్లి మృత్యువాత పడినవారే, ఆ దాడుల్లో 184మంది గాయపడ్డారు. ఆస్పత్రిపై దాడులు క్రిమినల్ చర్యలని, ఇదేదో ప్రమాదవశాత్తూ జరిగిన దాడి కాదని ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్న దాడులని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాజర్ ఆస్పత్రిపై దాడిని ఇజ్రాయిల్ ఆర్మీ ధ్రువీకరించింది. ఆస్పత్రిని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారనే విషయమై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

పలు పత్రికలకు చెందినవారు

మృతుల్లో అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి)లో ఫ్రీలాన్సర్‌గా విధులు నిర్వహిస్తున్న మరియం దగ్గా (38) కూడా ఉన్నారు. గాజా యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి మరియం దగ్గా ఎపిలో ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా కేవలం ఆకలితో మృత్యువుకు దగ్గరవుతున్న చిన్నారులను కాపాడేందుకు నాజర్ ఆస్పత్రి వైద్యులు తీవ్రంగా కృషి చేస్తున్నారని గతంలో దగ్గా వార్తా కథనాలు ఇచ్చారు. నాజర్ ఆస్పత్రిపై దాడిలో తమ జర్నలిస్ట్ మహమ్మద్ సలాం మృతి చెందారని అల్‌జజీరా ధ్రువీకరించింది. కాంట్రాక్ట్ కెమెరామెన్ హుస్సామ్ అల్-మస్రీ కూడా మరణించారని రాయిటర్స్ పేర్కొంది. మరో కాంట్రాక్ట్ ఫొటోగ్రాఫర్ హతేమ్ ఖలీద్ గాయపడ్డారని తెలిపింది.

192మంది జర్నలిస్టులు మృతి

22 నెలలుగా కొనసాగుతున్న గాజా దాడుల్లో మొత్తంగా 192మంది జర్నలిస్టులు మరణించారని కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సిపిజె) తెలిపింది. రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటివరకు 18మంది మరణించారని సిపిజె పేర్కొంది. గాజా నగరంలోని జీటూన్, సాబ్రా ప్రాంతాల్లో ఇజ్రాయిల్ ఆర్మీ దాడులను ఉధృతం చేసింది. మొత్తంగా నగరాన్ని స్వాధీనం చేసుకోవాలన్న తన ప్రణాళికలతో ముందుకు కదులుతోంది. మరోవైపు యెమెన్ రాజధాని సానాపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఆరుగురు మరణించగా, 86మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ కృత్రిమంగా కల్పించిన కరువుతో చిన్నారులు చనిపోకుండా తామేం చేయలేకపోతున్నామని డాక్టర్లు చేతులెత్తేస్తున్నారు.

హిజ్బుల్లా ఆయుధాలు వదిలితే లెబనాన్ నుండి వైదొలగుతాం : నెతన్యాహు

హిజ్బుల్లా ఆయుధాలు విడనాడితే తాము లెబనాన్ నుండి వైదొలగుతామని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. గత 14మాసాలుగా కొనసాగుతున్న దాడిలో పోరాడిన ఈ గ్రూపును నిరాయుధురాలిని చేయాల్సిందిగా అమెరికా నుండి ఒత్తిడి పెరుగుతోంది. దీంతో ఈ ఏడాది చివరికల్లా అందుకోసం కృషి చేస్తామని లెబనాన్ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది, దాన్ని నెతన్యాహు స్వాగతించారు.

చట్టసభల గౌరవాన్ని కాపాడుకుందాం!

- సభ్యులకు, రాజకీయ పార్టీలకు స్పీకర్ ఓం బిర్లా విజ్ఞప్తి
- క్షీణిస్తున్న గౌరవ మర్యాదల పట్ల ఆందోళన

న్యూఢిల్లీ : చట్టసభల గౌరవం క్షీణించడం తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఈ విషయంలో అందరూ ఆలోచించి వ్యవహరించాల్సిన అవసరం వుందంటూ ఉభయ సభల సభ్యులతోపాటూ రాజకీయ పార్టీలను ఆయన కోరారు. ఢిల్లీ అసెంబ్లీ ఆతిథ్యమిచ్చిన అఖిల భారత స్పీకర్ల మహాసభలో ఆయన సోమవారం ముగింపు ఉపన్యాసం చేశారు. ప్రిసైడింగ్ అధికారులు సమావేశాలకు అధ్యక్షత వహించే సమయాల్లో వివాదరహితంగా, స్వతంత్రంగా, న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం వుందని అన్నారు. "సభలో ఏదైనా చివరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగానైనా మాట్లాడే హక్కును మన రాజ్యాంగ నిర్మాతలు హామీ కల్పించారు. అయితే, ఈ స్వేచ్ఛ వెనుక గల ఉద్దేశం క్షీణిస్తోంది. అది మనందరికీ ఆందోళన కలిగించే అంశం." అని ఆయన అన్నారు. తమను ఎన్నుకున్న ప్రజల అంచనాలు, ఆకాంక్షలపై దృష్టి పెట్టాలని చట్ట సభల సభ్యులను కోరారు. సభ లోపల, వెలుపల మర్యాదను కాపాడుకోవడం, గౌరవప్రదమైన భాషను ఉపయోగించడం ప్రధానమని అన్నారు. "విభేదించడం ప్రజాస్వామ్యం యొక్క బలం. కానీ, సభ్యులు సభలో, వెలుపల ప్రవర్తనా నియమావళిని కొనసాగించాలి. మన మాటలను, చర్యలను ప్రజలు గమనిస్తూ వుంటారు." అని ఆయన పేర్కొన్నారు. చట్టసభల హుందాతనాన్ని, గౌరవాన్ని పరిరక్షిస్తూనే భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

సిఆర్ఐ పంప్స్‌కు రూ.320 కోట్ల ఆర్డర్

న్యూఢిల్లీ : మహారాష్ట్రలోని పిఎం కుసుమ్ పథకం కింద రూ.320 కోట్ల విలువైన ఆర్డర్‌ను దక్కించుకున్నట్లు సిఆర్ఐ పంప్స్‌కు చెందిన సిఆర్ఐ సోలార్ వెల్లడించింది. ఇందులో భాగంగా 10,714 ఆఫ్‌గ్రిడ్ డిసి సోలార్ ఫోటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ (3 హెచ్‌పి, 5 హెచ్‌పి, 7.5 హెచ్‌పి) ఆర్డర్‌ను పొందినట్లు పేర్కొంది. ఈ సిస్టమ్స్‌లో ఐఒటీ రిమోట్ మానిటరింగ్ సిస్టమ్, 5 ఏళ్ల వారంటీతో అందించనున్నామని ఆ కంపెనీ ప్రతినిధి జి సౌందరరాజన్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సౌలభ్యం, నీటిపారుదలఉ పెంచి, వ్యవసాయ ఉత్పాదకతను బలోపేతం చేస్తుందన్నారు.

కార్మిక, కర్షక హక్కుల రక్షణ కోసం పోరాటం

- 16న ఢిల్లీలో అఖిల భారత సదస్సు
- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రామిక ప్రజల వ్యతిరేక విధానాలకు ప్రతిఘటించేందుకు, దేశవ్యాప్తంగా ఉమ్మడి ఉద్యమాలను ఉధృతం చేసేందుకు సెప్టెంబరు 16న ఢిల్లీలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఉమ్మడిగా అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తెలిపారు. సోమవారం లక్నోలో జరిగిన ఉత్తరప్రదేశ్ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్, కమ్యూనల్ విధానాలకు వ్యతిరేకంగా ఉత్పత్తిలో కీలకమైన కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, వృత్తిదారులు, గ్రామీణ పట్టణ పేదలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో 12 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని అన్నారు. వ్యవసాయ, గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీని కేంద్రం బలహీన పరిచిందని, బడ్జెట్‌లో కేటాయింపునకు భారీగా కోతలు విధించిందని అన్నారు. ఆధార్ కార్డు అనుసంధానం పేరుతో 7 కోట్ల లబ్ధిదారులను ప్రభుత్వం రద్దు చేసిందని, రెండు పూటలా హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చిందని విమర్శించారు. పేదలకు భూ పంపిణీ చేయకపోగా, ఉన్న భూములను అభివృద్ధి పేరుతో బలవంతంగా ప్రభుత్వమే లాక్కుంటోందని విమర్శించారు.

రేపటి నుంచే 50 శాతం అమెరికా సుంకాలు

- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావాన్ని తక్కువగా చేసి మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. సోమవారం ఫిక్కీ-ఇండియన్ బ్యాంకింగ్ అసోసియేషన్ (ఐబిఎ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఐబిఎసి 2025 వార్షిక బ్యాంకింగ్ సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. "మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదు." అని మల్హోత్ర అన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటుందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందుకెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుందన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

రష్యా నుంచి భారీగా తగ్గిన చమురు దిగుమతులు

ముంబయి : భారతదేశ చమురు దిగుమతులు 18 నెలల కనిష్టానికి పడిపోయాయి. ఈ ఏడాది జులైలో 1.85 కోట్ల మెట్రిక్ టన్నుల చమురు దిగుమతి జరిగింది. ఇంతక్రితం నెల దిగుమతులతో పోల్చితే 8.7 శాతం తగ్గడం ద్వారా.. ఫిబ్రవరి 2024 కనిష్ట స్థాయికి పడిపోయాయి. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు చేసుకోవడం వల్లే భారత్‌పై అదనంగా 25 శాతం టారిఫ్‌లు వేస్తున్నామని ఇటీవల ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా ఆంక్షల మేరకే కేంద్రం రష్యా నుంచి చమురు దిగుమతిని తగ్గించిందనే విమర్శలున్నాయి. దేశీయ రిఫైనరీలలో నిర్వహణ కోసం షట్‌డౌన్‌లు, డిమాండ్‌లో సీజనల్ మంద గమనం, గ్లోబల్ ఆయిల్ ధరలలో హెచ్చుతగ్గులు దిగుమతులకు ప్రధాన కారణమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గడిచిన జులైలో రష్యా నుంచి దిగుమతులు భారీగా తగ్గాయి. సౌదీ అరేబియా, ఇరాక్ నుంచి సరఫరా స్థిరంగా ఉంది. దేశీయ ఇంధన డిమాండ్‌లో కూడా స్వల్ప తగ్గుదల కనిపించింది. ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ వినియోగం లో ఈ పరిస్థితి భారతదేశ ఆర్థిక వ్యవస్థపై స్వల్ప ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

ఫోన్‌పేలో రూ.181 నుంచే గృహ బీమా

హైదరాబాద్ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్ పే కొత్తగా గృహ బీమా ప్లాన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఇందులో రూ.181 నుంచి ప్రీమియంతో రూ.10 లక్షల నుంచి రూ.12.5 కోట్ల వరకు కవరేజ్ ఉంటుందని వెల్లడించింది. మంటలు, వరదలు, భూకంపం, దొంగతనం వంటి 20 పైగా రిస్క్‌లను కవర్ చేస్తుందని ఫోన్‌పే ప్రతినిధి విశాల్ గుప్తా తెలిపారు. పేపర్‌వర్క్ లేకుండా ఫోన్‌పే యాప్‌లో సులభంగా అందుబాటులో ఉంటుందన్నారు.

దట్స్ రికవరీ ట్రిబ్యునల్-2
బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్, 4వ అంతస్తు, టెలిఫోన్ హౌస్, రాజ్‌భవన్ రోడ్, బెంగళూరు-560 001.
ఓ.ఏ.నం.686 ఆఫ్ 2022
వీరి మధ్య: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్ అసెట్స్ రికవరీ బ్రాంచి, నం.11/90, 3వ అంతస్తు, పాత శివాజీ థియేటర్ దగ్గర, జెసి రోడ్, బెంగళూరు-560 002.
.....అభ్యర్థి
మరియు
1. **శ్రీ ప్రదీప్ కసిలింక,** వయసు: సుమారు 37 సం॥లు, తండ్రి శ్రీ రామకృష్ణ కసిలింక, నివాసం: నం.101, గ్రౌండ్ ఫ్లోర్, ఆదిత్య ఎంక్లేవ్, 5వ లైన్, బాలాజీ నగర్, గుంటూరు, ఆం.ప్ర-522 034. మరియు: **శ్రీ ప్రదీప్ కసిలింక,** డిప్యూటీ మేనేజర్, ఎంప్లాయీ నం.36.383, పడమర వైపు, (ట్రెంట్ లిమిటెడ్/ ఒక టాటా ఎంటర్‌ప్రైజెస్ యొక్క ఒక యూనిట్), ఇ.నం. 5-87-34/8&9, లక్ష్మీపురం రోడ్, బాటా షోరూమ్ తరువాత, గుంటూరు, ఆం.ప్ర-522 007.
మరియు: శ్రీ ప్రదీప్ కసిలింక, నం.10-75, దుర్గానగర్, ఎం.ఆర్.ఓ ఆఫీసు ఎదురుగా, ఆకివీడు మండలం, మధిరవాడ, వెస్ట్ గోదావరి, ఆం.ప్ర-522 034.
2. **శ్రీమతి పవన దీప్తి కావూరి,** వయసు: సుమారు 32 సం॥లు, భర్త శ్రీ ప్రదీప్ కాసిలింక, నివాసం: నం.101, గ్రౌండ్ ఫ్లోర్, ఆదిత్య ఎంక్లేవ్, 5వ లైన్, బాలాజీ నగర్, గుంటూరు, ఆం.ప్ర-522 034.
మరియు: శ్రీమతి పవన దీప్తి కావూరి, నం.10-75, దుర్గానగర్, ఎం.ఆర్.ఓ ఆఫీసు ఎదురుగా, ఆకివీడు మండలం, మధిరవాడ, వెస్ట్ గోదావరి, ఆం.ప్ర-522 034.
మరియు: శ్రీమతి పవన దీప్తి కావూరి, ఎంప్లాయీ నం. 47, క్యూటిపిఐ ప్రైవేట్ లిమిటెడ్, నం.21, సర్వే నం.165, కాన్‌కోర్డ్ సిలికాన్ వ్యాలీ, దూదతాగూర్ గ్రామం, బెంగూర్ హోబ్లి, బెంగళూరు-560 100.
...ప్రతివాది
దట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993 యొక్క రూల్ 23(8) క్రింద జారీచేయబడిన నోటీసు.
ఏదైతే, అభ్యర్థి **రూ.81,43,425/-** (రూపాయలు ఎనభై ఒక లక్షల నలభై మూడు వేల నాలుగు వందల ఇరువై ఐదు మాత్రమే) మరియు ఇతర పరిహారాలు యొక్క మొత్తాలను రికవరీచేయుట కొరకు మీకు విరుద్ధంగా రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ & ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 19 క్రింద దరఖాస్తును దాఖలుచేశారు. అందుకుగాను, పై ప్రతివాదులను వారికి మంజూరుచేయరాదని ప్రాధేయపడుతూ ప్రచురణ తేది నుండి 30 రోజుల్లో లేదా **24.10.2025న ఉ॥ 10.30గం.లకు** షోకాజ్‌ను వారి ప్రతివాదన మద్దతులో స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా లేదా అధీకృత ఏజెంట్స్ ద్వారా కాని ట్రిబ్యునల్ సమక్షంలో హాజరుకావలసిందిగా ఆదేశించుట జరుగుతుంది.
గమనించండి: డిఫాల్ట్ చెందిన విషయంలో, మీ గైర్హాజరులో దరఖాస్తు పై విచారణ జరిపి నిర్ణయం తీసుకోబడుతుంది.
ఈ ట్రిబ్యునల్ సీలు వేసి **17 జూన్, 2025న** నా స్వహస్తాలతో ఇవ్వబడినది.
సం/- రిజిస్ట్రార్
దట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, బెంగళూరు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE RANGAREDDY DISTRICT AT :: KUKATPALLY INSOLVENCY PETITION NO. 5 OF 2021
BETWEEN:
Rachamallu Raghu, ... PETITIONER
AND
Mallaiah &41 Others ... RESPONDENTS
To,
R-02. Syed Basheer, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Private Service. C/o. HAKS Electricals, Door No.30-15-1, 2 nd Floor, GKR Towers, Leela Mahal Junction, Daba Gardens, Visakhapatnam-530020.
R-05. Desu Anjaneyulu, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Pvt. Service C/o, Pokuri Sreenivasa Rao, Janata Printers, Door No.10-18-110, Pattivari Street, Near Bandla Metta Masjid, Ongole, Andhra Pradesh-523001.
R-08. Bokkisam Murali, S/o. late B.Shankar Rao, Age: Major, Occ: Pvt. Service Daivalaravur (PO), Korisapadu (Mandalam), Prakasam (Dist), Andhra Pradesh-523212.
R-09. Desu Suryanarayana, S/o. late D.Venkateswarlu, Age: Major, Occ: Business, Daivalaravur (PO), Korisapadu (Mandalam), Prakasam (Dist), Andhra Pradesh-523212.
R-20. Nagandla Sreenu, S/o. N. Venkateswarlu, Age: Major, Occ: Pvt. Service, Daivalaravur (PO), Korisapadu (Mandalam), Prakasam (Dist), Andhra Pradesh-523212.
R-21. Pokuri Venkata Murali Krishna, S/o. Not Known to Petitioner, Age; Major, Occ: Govt. Employee, C/o Janata Printers, Door No.10-18-110, Pattivari Street, Near Bandla Metta Masjid, Ongole, Andhra Pradesh -523001.
R-30. K. Venkat Rao, S/o. Not Known to Petitioner, Age: Major, Occ: Service C/o. Irrigation Department, A.P. Secretariet, Velagapudi, Andhra Pradesh- 522503.
... RESPONDENTS
Sir/Madam,
Please take notice that the above named Petitioner filed the above Petition seeking the relief of Insolvency. Summons and notices could not be served against you and the Honourable Court was pleased to permit the Petitioner for publication for service of notices by way of substituted service. You are hereby directed to enter appearance either in person or through your counsel duly authorized to represent you on **24.09.2025** at **10.30**am before the Honorable Court mentioned above, else, the Honorable Court will be pleased to set you ex-parte and decide the Petition on merits as per the material evidence available on record before the court.
(BY ORDER OF THE COURT)
K. SUKUMAR
ADVOCATES
2-2-1055/76/A/4, New Govt. High School Lane M/s. Thakur Anoop Thakur Amberpet, Hyderabad - 500013.

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2433379, 2436365
వస్తువుల తొలగింపు కొరకు నోటీసు
రుణగ్రహీతకు నోటీసు: సంజీవి కనకమ్మ, W/o నందన్, మెయిన్ బ్రాంచ్/ తనఖా లోన్/ 012213008737. Crl.MP.No.286/2025 ఉత్తర్వులు క్రింద సీజ్ చేసిన ఆస్తి అనగా డోర్ నెం. 53-4-31, అమ్మ కళ్యాణ మండపం దగ్గర, క్రీస్తురాజుపురం మెయిన్ రోడ్, సున్నపుభట్టిల సెంటర్, గుణదల విజయవాడ-08లోని వస్తువులను తీసుకోవాలని అభ్యర్థన.
పై లోను బకాయిదారులు బకాయి చెల్లించుటలో విఫలమైనందున, లోన్ ఖాతా NPA కేటగిరీ కింద పరిగణించబడింది. కావున, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్-14 ప్రకారం గౌరవనీయులైన చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ద్వారా నియమించబడిన అడ్వకేట్ కమీషనర్, మీ ఇంటిని స్వాధీనము చేసుకొనుటకు, మీకు తగినంత సమయం మరియు అవకాశం కల్పించి మీ వస్తువులను తీసివేయమని మీకు తెలియజేశారు, కానీ మీరు విఫలమయ్యారు. కాబట్టి, అడ్వకేట్ కమిషనర్ ఆస్తిని ఇన్వెంటరీతో సహా బ్యాంక్‌కు అప్పగించారు. మీ ప్రస్తుత నివాస చిరునామా బ్యాంక్‌కు తెలియనందున మరియు తెలిసిన పై నివాస చిరునామా ఇల్లు బ్యాంక్ భౌతిక ఆధీనంలో ఉన్నందున, మీ వస్తువులను తీసివేయడం కోసం లేదా లోన్ బకాయిలను క్లియర్ చేయడం కోసం బ్యాంక్ మీకు చాలాసార్లు ఫోన్ ద్వారా తెలియజేయటమైనది. కానీ మీరు స్పందించలేదు. ఈ పరిస్థితులలో, ఈ నోటీసు తేదీ నుండి 10 రోజులలోపు షెడ్యూల్ ఆస్తి నుండి, మీ వస్తువులన్నింటినీ తీసివేయమని ఇందుమూలంగా తెలయజేయడమైనది. లేనిపక్షములో పంచనామా నివేదికలో జాబితా చేయబడిన వస్తువులను టెండరు లేదా బహిరంగ వేలము నందు విక్రయించి, అట్టి విక్రయ ధనము మీ ఖాతాకు జమచేయబడును.
ది.25-08-2025 **సం/- అధీకృత అధికారి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.25/ఎ.టి.ఓ/నిట్ నం.646-650/2025-26, తేది : 23.08.2025
గ్రా.నీ.స మరియు పా. డివిజన్, బాపట్ల వారి కార్యాలయ పరిధిలో వేటపాలెం మండలంలోని రామాపురం బీచ్‌లో డ్రస్ చేంజింగ్ రూమ్స్, షవర్‌బాత్‌లు మియు త్రాగునీటి వసతుల నిర్మాణమునకు సంబంధించి 3 పనులకు **అంచనా విలువ** : రూ.80.00 లక్షలకు టెండర్లు ది.30.08.2025 నుండి **www.apeprocurement.gov.in** ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యపాలక ఇంజనీరు,
గ్రా.నీ.స మరియు పారిశుధ్య డివిజన్, బాపట్ల.
DIPRNo: 17342/CL/ADVT/1/1/2021-22

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ, విజయవాడ. ఫోన్: 0866-2468600
సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ రసాని భూషయ్య** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.8,79,900.55 (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **05.06.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **22.08.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, ఇబ్రహీంపట్నం బ్రాంచ్** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.01.07.2025 నాటికి రూ.8,79,912.35/-** + వడ్డీ మరియు కాస్ట్స్ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.
సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.
స్థిరాస్తి వివరములు:
ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, ఇంతకుముందు కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామ పంచాయితీ ఏరియా, దాములూరు గ్రామం, ఆర్.ఎస్ నెం.6/1 వద్ద విస్తీర్ణం 484 చ॥గ॥లు స్థలం నందు 782 చ॥అ॥లుతో ఆర్‌సిసి భవనం, 90 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో టైల్డ్ రూఫ్ లెట్రీన్ మరియు బాత్రూమ్ అసెస్‌మెంట్ నెం.197, డోర్ నెం. 3-149 తో అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** ఎన్. లక్ష్మయ్య గారి ఆస్తి, **దక్షిణం:** కృష్ణా నది, **పడమర:** ఆర్. భూషయ్య గారి మిగిలిన ఆస్తి, **ఉత్తరం:** పంచాయితీ బజార్.
తేది : 22.08.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ కెనరా బ్యాంక్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201.
ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699
స్వాధీనత ప్రకటన
రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ.23,99,668/-**(అక్షరాల ఇరవై మూడు లక్షల తొంబై తొమ్మిది వేల ఆరు వందల అరవై ఎనిమిది మాత్రమే) మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **శ్రీ బామనపల్లి దేవ్ ఆనంద్ (ఋణగ్రహీత),** తండ్రి: బి వెంకటప్ప మరియు **శ్రీ దర్శనపు అలెగ్జాండర్ (హామీదారు),** తండ్రి: రాంబాబు, వారిని కోరుతూ **ది. 02-06-2025** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.
రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.23-08-2025**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
స్థిరాస్తుల వివరములు:
ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పాయకపురం, సుందరయ్య నగర్, ప్లాట్ నం. 681, ఆర్.యస్ నం. 42పి, 43పి, 47పి, 159వ బ్లాక్ సమీపంలో 72 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ భూమి. దీని సరిహద్దులు :**తూర్పు:** రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.680, **పడమర:** బండ్ **ఉత్తరం:** ప్లాట్ నెం.682.
తేది : 25-08-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
1. **శ్రీమతి పాలుకుర్తి విజయలక్ష్మీ, భర్త: సుబ్బారావు లేటు,** డి.నెం.2-33, రామాలయం వెనుక, రాపరాల, పామర్రు, ఆంధ్రప్రదేశ్-521157.
2. **శ్రీ శీలం కృష్ణ కుమారి,** 43/8/3/14, చంద్ర టవర్స్, కె.ఎస్.ఎం. హైస్కూల్ ఎదురుగా, సుబ్బలక్ష్మీనగర్, విశాఖపట్నం-530016.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ పాలుకుర్తి విజయలక్ష్మీ, శీలం కృష్ణ కుమారి తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.46,80,488.58/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఎనభై వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 12.12.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 19.02.2025** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఆంధ్రప్రభ** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.21.02.2025న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **25.08.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.51,42,292.41/- (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై రెండు వేల రెండు వందల తొంభై రెండు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి.
దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 25.08.2025, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించాలి

ఐద్వా దేశవ్యాప్త ప్రచారం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను ఆర్థికంగా దోపిడీ చేసే మైక్రోఫైనాన్స్ సంస్థలను నియంత్రించాలని ఐద్వా డిమాండ్ చేసింది. మహిళలకు పెరుగుతోన్న అప్పులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల (ఎంఎఫ్ఐ) దోపిడీపై ఈ నెల 23, 24 తేదీల్లో న్యూఢిల్లీలోని హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో జాతీయ ప్రజా విచారణ (లోక్ అదాలత్)ను నిర్వహించింది. సూక్ష్మ రుణ సంస్థల వ్యాప్తి, వాటి అనైతిక పద్ధతుల ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయడానికి 21 రాష్ట్రాల నుండి సుమారు 100 గ్రామాల్లో 9 వేల మంది మహిళలపై ఏడాది పొడవునా నిర్వహించిన సర్వే ముగింపు ఈ జాతీయ ప్రజా విచారణ అని ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే తెలిపారు. మైక్రో సంస్థల రుణ ఉచ్చు కారణంగా అప్పుల్లో కూరుకుపోయిన మహిళలు తమ బాధలను వెల్లడించారు. వారి పరిస్థితిని అంచనా వేస్తూ 15 రాష్ట్రాల మహిళలు నిపుణుల జ్యూరీ ముందు తమ దుర్భరత్వాలను చెప్పారు. జ్యూరీ సభ్యులుగా ఉన్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకూర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ మైక్రో బదిలీ సంస్థల నియంత్రణను ఆర్‌బిఐ, ప్రభుత్వం నిర్ధారించాలని సూచించారు. మహిళలకు నాలుగు శాతం వడ్డీ రేటుతో రుణాలివ్వాలని, వడ్డీకి గరిష్ట చట్టపరమైన పరిమితిని నిర్ణయించాలని ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ డిమాండ్ చేశారు.

20 రాష్ట్రాల నుంచి దాదాపు 500 మంది మహిళలు విచారణలో పాల్గొన్నారు. రెండు రోజులపాటు వివిధ రాష్ట్రాల నుండి 16 మంది మహిళలు తమ సాక్ష్యాలను జ్యూరీ ముందు సమర్పించారు. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఒడిశా, పుదుచ్చేరి, బీహార్, త్రిపుర, హర్యానా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల నుంచి మహిళలు తమ ప్రత్యక్ష అనుభవాలను వివరించారు. కేరళలోని కుటుంబశ్రీ సహాయంతో అప్పుల నుండి తన జీవితాన్ని నిర్మించుకున్న అలప్పుజకు చెందిన జిజి ప్రదీప్ జీవిత కథ, తమిళనాడులోని మలర్ అసోసియేషన్ కార్యకలాపాలు, నాబార్డులను ప్రత్యామ్నాయాలుగా ప్రదర్శించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఐద్వా మద్దతుతో న్యాయం కోసం నాలాదాన్ని చేసిన పోరాటాన్ని వివరించారు. రాష్ట్రంలో ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో గిరిజన మహిళ బనవత్ పార్వతి (45) తన జీవితాన్ని ముగించుకున్న ఘటనను వివరించారు. సర్వే నివేదిక, జ్యూరీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా నిరసనలు, ప్రచారాలను నిర్వహిస్తామని మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మరియం ధావలే విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రభుత్వం నుండి మహిళలకు రుణాల హక్కు కోసం పోరాటాన్ని బలోపేతం చేస్తామని అధ్యక్షులు పికె శ్రీమతి ప్రకటించారు. స్వతంత్ర జర్నలిస్ట్ పమేలా ఫిలిపోస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి థామస్ ఫ్రాంకో, న్యాయవాది కీర్తి సింగ్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రమాదేవి, ఆల్ ఇండియా నాబార్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అనా మిత్రా, నాబార్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఇతర ప్రముఖ పౌరులు కూడా హాజరయ్యారు.

డిమాండ్స్

- కేంద్ర ప్రాయోజిత మైక్రో ఫైనాన్స్ గ్యారంటీ పథకం
- ఆత్మహత్యలు, ఆస్తి నష్టం కేసుల్లో పునరావాసం కోసం మైక్రో ఫైనాన్స్ నిధి
- కేంద్ర చట్టంతో రుణ హక్కును నిర్ధారించాలి
- ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, ఫాస్ట్ ట్రాక్ లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలకు నిధుల బదిలీని ఆపడానికి ఆదేశాలివ్వాలి
- ప్రతి ప్రభుత్వ స్టేట్ బ్యాంక్ శాఖలో మహిళా సెల్‌ను ఏర్పాటు చేయాలి
- జన్‌ధన్, సేవింగ్స్ బ్యాంక్, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఎస్‌హెచ్‌జి ఖాతాలపై వడ్డీ రేట్లను పెంచడానికి ఆదేశాలివ్వాలి
- బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలి. ఎస్‌హెచ్‌జి-బ్యాంక్ లింకేజ్ ప్రోగ్రామ్‌ను విస్తరించాలి. నాబార్డును బలోపేతం చేయాలి
- వ్యవసాయ బంగారు సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించాలి
- రుణగ్రస్తుల మూలకారణాన్ని పరిష్కరించడానికి సామాజిక రంగ పథకాలపై బడ్జెట్ వ్యయాన్ని పెంచాలి
- 2022 మాస్టర్ డైరెక్షన్‌లను కఠినమైన నిబంధనలతో భర్తీ చేయాలి
- ఎన్‌బిఎఫ్‌సిలు-ఎంఎఫ్‌ఐలు వసూలు చేసే వడ్డీ రేట్లపై గరిష్ట పరిమితిని విధించాలి
- ప్రాధాన్యతా రంగ రుణాల (పిఎస్‌ఎల్) పరిధి నుండి ఎన్‌బిఎఫ్‌సిలు-ఎంఎఫ్‌ఐలను తొలగించాలి
- ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎన్‌బిఎఫ్‌సిలు-ఎంఎఫ్‌ఐలకు చౌక రుణాలు ఇవ్వకుండా ఆపాలి
- ఆత్మహత్యల విషయంలో ఎక్స్ గ్రేషియా చెల్లింపు, పునరావాసం కోసం నియమాలను రూపొందించాలి
- బలవంతపు పద్ధతులు, దోపిడీలపై ఎన్‌బిఎఫ్‌సి, ఎంఎఫ్‌ఐలను ప్రాసిక్యూట్ చేయాలి
- వడ్డీ రేట్లను నియంత్రించే హక్కు ఉండాలి
- మనీలెండింగ్‌ను నియంత్రించే చట్టంలో ఎన్‌బిఎఫ్‌సి, ఎంఎఫ్‌ఐలను చేర్చాలి.
- వేధింపులు, ఆత్మహత్యలను ప్రోత్సహించడంపై ప్రాసిక్యూట్ చేయాలి
- వడ్డీ రాయితీ, తక్కువ వడ్డీ క్రెడిట్ కోసం బడ్జెట్ మద్దతును పెంచాలి
- బులా బిల్లు ఆపాలి
- ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం ఏర్పాటు చేయాలి

ముడి పత్తిపై దిగుమతి సుంకం రద్దు చేయొద్దు

- పత్తికి ఎంఎస్‌పి క్వింటాకు రూ.10,075 ప్రకటించాలి
- ఎస్‌కెఎం డిమాండ్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాకేష్ టికాయత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ముడిపత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతలు డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా (పిసిఐ)లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌కెఎం నేతలు రాకేష్ టికాయత్, హన్నన్ మొల్లా, రాజా క్రిరణాల్, ప్రేమ్ సింగ్ గెహ్లావత్, పి కృష్ణప్రసాద్ మాట్లాడారు. పత్తికి ఎంఎస్‌పి సి2ప్లస్50 శాతంతో క్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని, ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి రూ.25 లక్షలు చొప్పున పరిహారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టిఎ)లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పంచాయతీ గ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహించి, సి2ప్లస్50 శాతం ఎంఎస్‌పికి తీర్మానాలను గ్రామసభల్లో ఆమోదించాలని సూచించారు. మండల స్థాయిలో మహాపంచాయతీలు నిర్వహించాలని, పార్లమెంట్ సభ్యుల కార్యాలయాలను, నివాసాలకు మార్చ్‌లు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు 17, 18 తేదీల్లో ఎస్‌కెఎం ప్రతినిధులు విదర్భలో పర్యటించనున్నారని తెలిపారు.

1991 నుంచి వ్యవసాయాన్ని ప్రభావితం చేసే నవ ఉదారవాద సంస్కరణలు అమలు చేసిన తరువాత అప్పుల కారణంగా రైతుల ఆత్మహత్యలు సర్వసాధారణంగా మారాయని అన్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం ఇప్పటి వరకు 4.5 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం అటువంటి డేటాను ప్రచురించడం పూర్తిగా నిలిపివేసిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, కానీ గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు. కానీ రూ.16.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాన్ని మాత్రం రద్దు చేశారని అన్నారు. 2025 మార్చి-ఏప్రిల్ రెండు నెలల్లోనే మహారాష్ట్రలో 479 రైతు ఆత్మహత్యలు జరిగాయని మంత్రి మకరంద్ జాదవ్ 2025 జులై 4న రాష్ట్ర శాసనసభకు తెలియజేశారని గుర్తు చేశారు. 2025 మార్చిలో మరాఠ్వాడా ప్రాంతంలో 250 ఆత్మహత్యలు జరిగాయని మంత్రి తెలిపారన్నారు. 2025 ఏప్రిల్‌లో రాష్ట్రంలో 229 రైతు ఆత్మహత్యలు నమోదయ్యాయని అన్నారు. 2014 నుండి నష్ట పరిహారాన్ని వెంటనే రూ.25 లక్షలకు పెంచాలని ఎస్‌కెఎం.. కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను గట్టిగా డిమాండ్ చేస్తోందన్నారు.

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

శ్రీ. నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ. ఎన్.అన్నా రావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి బ్యాంక్రప్టీసీల విషయంలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు శ్రీ.నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ.ఎన్ అన్నా రావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి వ్యక్తిగత హామీదారుల విషయంలో IA (IBC) 2349/2024 in CP (IB) No. 333/95/HDB/2022, IA (IBC) 2348/2024 in CP (IB) No. 337/95/HDB/2022, IA (IBC) 2350/2024 in CP (IB) No. 331/95/HDB/2022 and IA (IBC) 2351/2024 in CP (IB) No. 329/95/HDB/2022లో గౌరవ ఎన్‌సిఎల్టీ, హైదరాబాద్ బెంచ్-1 ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ ఎన్ అన్నా రావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమలకుమారి (బ్యాంక్రప్టీసీల) ఆస్తులను ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రెగ్యులేషన్‌చ 2019లోని రెగ్యులేషన్ 27 ప్రకారం షెడ్యూల్ 2 లోని పార్ట్-ఏ ప్రకారం ఈ-వేలం ప్లాట్‌ఫామ్: https://bankeauctions.com ద్వారా విక్రయించాలని ప్రతిపాదించబడిందని ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

క్ర.సం.	ప్రత్యేకతలు	వివరాలు
1	ధరావత్తుతోపాటుగా బిడ్ పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది	20-09-2025 up to 5.00 p.m.
4	సైటు తనిఖీచేయు/ సైటు దర్శించు తేది	16-09-2025 to 20-09-2025 between 10.00 a.m. to 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2025 from 10.00a.m. to 1.00p.m. (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడగింపులతో)
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు, చిరునామా& ఇమెయిల్	మలిగి మధుసూదన రెడ్డి ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. Email: btprismack@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

క్ర.సం.	ఆస్తుల వివరణ	విస్తీర్ణం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు రూ.	బిడ్ పెంపుదల విలువ (రూ.)
1	ఎ) సర్వే నెం.లు 610/6బి, 9బి, 614/2ఏ & 2బి, ఆలూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లాలోని ఎక 3.86 సెంట్లు వ్యవసాయ భూమి ఎన్.ఎ. చౌదరి మరియు ఎన్.అన్నారావులకు చెందినది. బి) సర్వే నెం.లు 610/7బి, 1బి, 2ఏ, 2బి & 613/1సి, 2ఇ, 4, ఆలూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా లోని ఎక 2.935 సెంట్లు వ్యవసాయ భూమి ఎన్.చిట్టెమ్మలకు చెందినది. సి) సర్వే నెం.లు 610/3బి, 4, 6బి, 7బి& 8బి, ఆలూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లాలోని ఎక 2.825 సెంట్ల వ్యవసాయ భూమి ఎన్. లీలా కమల కుమారి & ఎన్. అన్నారావుకు చెందినది. డి) సర్వే నెం.609/1, ఆలూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లాలోని ఎక 1.86 సెంట్ల వ్యవసాయ భూమి ఎన్.చిట్టెమ్మలకు చెందినది.	11.48	1,93,38,040	19,33,804	2,00,000
2	సర్వే నెం.260/17, 263/8&9, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 1.33 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఎన్.ఎ.చౌదరి& శ్రీ ఎన్.అన్నారావులకు చెందినది.	1.33	1,04,00,600	10,40,060	1,50,000
3	సర్వే నెం.275/2ఏ, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 1.24 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్.అన్నారావులకు చెందినది.	1.24	1,13,83,200	11,38,320	1,50,000
4	సర్వే నెం.242/1, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 0.28 సెంట్ల స్థలం, దానిపై నిర్మాణాలతో పాటు శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్.అన్నారావుకు చెందినది.	0.28	1,40,40,000	14,04,000	1,50,000
5	సర్వే నెం.33/1ఏ, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 0.19 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్.అన్నారావు & శ్రీమతి ఎన్.చిట్టెమ్మకు చెందినది.	0.19	1,10,16,000	11,01,600	1,50,000
6	సర్వే నెం.31/4, 5&7, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 0.27 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఎన్.చౌదరి & శ్రీ ఎన్.అన్నా రావు & శీమతి ఎన్. చిట్టెమ్మ కు చెందినది.	0.27	1,51,20,000	15,12,000	1,50,000
7	సర్వే నెం.262/8బి, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 0.50 సెంట్ల ఖాళీ భూమి ఎన్. చిట్టెమ్మకు చెందినది.	0.5	53,10,000	5,31,000	1,00,000
8	సర్వే నెం.280/2, పొన్నూరు మునిసిపాలిటీ, గుంటూరు జిల్లాలోని ఎక 0.64 సెంట్ల ఖాళీ భూమి ఎన్.చిట్టెమ్మకు చెందినది.	0.64	73,72,800	7,37,280	1,00,000
9	సర్వే నెం.592/1ఏ & 2, అల్లూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లాలోని ఎక 2.57 సెంట్ల ఖాళీ భూమి ఎన్.చిట్టెమ్మకు చెందినది.	2.57	71,44,600	7,14,460	1,00,000
10	సర్వే నెం.261/1, 32/1, నిడుబ్రోలు (పొన్నూరు), గుంటూరు జిల్లాలోని ఎక 1.49 సెంట్ల ఖాళీ భూమి ఎన్. చిట్టెమ్మకు చెందినది.	1.49	1,36,78,200	13,67,820	1,50,000
11	సర్వే నెం.313/1, 314/2, నిడుబ్రోలు (పొన్నూరు), గుంటూరు జిల్లాలోని ఎక 3.28 సెంట్ల ఖాళీ భూమి ఎన్. చిట్టెమ్మకు చెందినది.	3.28	97,80,000	9,78,000	1,50,000
12	12) డి.నెం.9-1-12, వార్డు నెం.11, నిడుబ్రోలు పొన్నూరు, గుంటూరు జిల్లా లోని ఎక 0.25సెంట్ల నివాస ఆస్తి ఎన్.చిట్టెమ్మ & ఎన్ అన్నారావుకు చెందినది.	0.25	1,29,60,000	12,96,000	1,50,000

గమనికలు:
1) ఎలాంటి వారంటీలు మరియు నష్టపరిహారం అందించకుండానే విక్రయం నిర్వహించబడుతోంది.
2) అమ్మకం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే' ప్రాతిపదికన మరియు "రికోర్స్ రికోర్స్" ఆధారంగా నిర్వహించబడుతుంది.
3) బ్యాంక్రప్ట్ ఆస్తులు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నియమ & నిబంధనల గురించి పూర్తి మరియు వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉన్నాయి. విక్రయ ప్రకటన తప్పనిసరిగా https://bankeauctions.com లో అందుబాటులోఉన్న "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"తో పాటు చదవాలి లేదా ఇమెయిల్: btprismack@gmail.com లో సంప్రదించండి:
4) ఆసక్తిగల బిడ్డరుదారులు తప్పనిసరిగా "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో సూచించిన విధంగా సంబంధిత నియమ & నిబంధనలను తప్పనిసరిగా చదివి, అంగీకరించిన తర్వాత పాల్గొనాలి.
5) ఈ ఆహ్వానం కాబోయే బిడ్డరుదారులు ఆహ్వానించడానికి ఉద్దేశించబడిందని మరియు విక్రయాన్ని అమలు చేయడానికి బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్టసీ పక్షాన ఎలాంటి బిడ్డింగ్ బాధ్యతలను సృష్టించదని స్పష్టం చేయబడింది. బ్యాంక్రప్టసీ ట్రస్టీకి ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఇ-వేలాన్ని వాయిదా వేయడానికి /మార్పుచేయడానికి /రద్దు చేయడానికి లేదా ఏ దశలోనూ ఎటువంటి కారణం చూపకుండా వేలం నుండి ఏదైనా ఆస్తులను ఉపసంహరించుకోవడానికి సంపూర్ణ హక్కు ఉంది.
6) ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన నిబంధనలకు లోబడి ఉంటుంది.
7) ఏవైనా స్పష్టీకరణల విషయంలో, దయచేసి దిగువ సంతకందారు వారిని సంప్రదించండి.

తేది: 25-08-2025
ప్రదేశం: హైదరాబాద్

తేది: 25-08-2025
ప్రదేశం: హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

అంతర్ జిల్లా బదిలీల్లో రిక్వెస్ట్, ఇంటర్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీల్లో రిక్వెస్ట్, ఇంటర్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ ప్రసాద్ కోరారు. పలు అంశాలపై సాధారణ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజును, కళాశాల విద్య కమిషనర్ భరత్ గుప్తాను సోమవారం కలిసి వినతిపత్రాలు అందించారు. అర్హత గల ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. గిరిజన సంక్షేమశాఖలోని సిఆర్‌టిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని కేడర్ల ఉద్యోగోన్నతులు డిఎస్‌సి కంటే ముందు చేపట్టాలని, పండిట్, పిఇటిలకు 100 శాతం ఉద్యోగోన్నతి నిర్వహించాలని కోరారు. కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు.

అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసి కన్సాలిడేషన్ జీతాలు చెల్లించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన ఖర్చులు విడుదల చేయాలన్నారు. ఎర్రగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సరైన భవనాలు, వసతులు మంజూరు చేయాలని కోరారు.

మండలానికో జన ఔషధి స్టోర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్(బ్రేయిన్) కార్యక్రమాన్ని ప్రారంభించనునట్లు చంద్రబాబు చెప్పారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అంతర్భాగంగా ఈ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. ఏఐ, మెడ్‌టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వైద్య, ఆరోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతిక బదిలీ స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సహకారం అందించే అంశంపై గ్లోబల్ నిపుణులు, రాష్ట్రప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రత్యేకించి యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో వైద్యరంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలు సాధ్యమవుతాయని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే డిజినెర్వ్ సెంటర్ సేవలను విస్తరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, కమినర్ జి వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

వెనుజులా సరిహద్దుల్లో అమెరికా సైన్యం మోహరింపు

- మాదక ద్రవ్యాల నియంత్రణ పేరుతో బెదిరింపు
- చమురు నిల్వలపై కన్ను
- కరేబియన్ సముద్రంలో ఉద్రిక్తత

కరాకస్ : వెనుజులా సరిహద్దుల్లో అమెరికా సైన్యాన్ని మోహరించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించడానికి 3 యుద్ధనౌకలు, 2 వేల మెరైన్‌లతో సహా 4 వేల మంది సైనికులు, ఒక అణు జలాంతర్గామి, నిఘా విమానాలు వెనుజులాకి సమీపంలోని కరేబియన్ సముద్రంలో సిద్ధంగా ఉన్నాయని అమెరికా బెదిరించింది. దీనికి ప్రతిస్పందనగా వెనిజులా 45 లక్షల సభ్యులున్న జనరక్షక దళాన్ని (బొలివేరియన్ నేషనల్ మిలీషియా) పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసింది. అమెరికా చర్యను వెనుజులా అధ్యక్షుడు నికోలాస్ మాదురో ఖండించారు. ఇది అసంబద్ధమైన బెదిరింపుగా పేర్కొన్నారు. తమ అంతర్గత భద్రత రీత్యా జాతీయ ప్రతిఘటన దళాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మదురోకు మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేసే కార్టెల్ డి లాస్ సోల్స్‌తో సంబంధముందని, ఈ నెల మొదటి వారంలో మదురోను పట్టిస్తే 5 మిలియన్ డాలర్లు (సుమారు 40 కోట్ల రూపాయలు) బహుమానం ఇస్తామని అమెరికా ప్రకటించింది..

"మత్తుమందు" ఆరోపణలకు రుజువులేవీ?

అమెరికా ఆరోపణలకు విశ్వసనీయమైన రుజువులు లేవని అంతర్జాతీయ డేటా సూచిస్తోంది. అమెరికా డేటా సంస్థ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యుఎన్‌ఒడిసి) ప్రకారం ప్రపంచంలో మత్తుమందు ఉత్పత్తి, వ్యాపారం కొలంబియా, పెరూ, ఈక్వెడార్ దేశాల్లో అధికం.. వెనిజులాలో మత్తుమందు ఉత్పత్తి కేంద్రాలు లేవు. కొలంబియన్ మత్తుమందులో కేవలం 5% మాత్రమే వెనిజులా ద్వారా రవాణా అవుతుందని యుఎన్‌ఒడిసి నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలను వినియోగించేది, డిమాండ్ చేసేదీ అమెరికానే. సరఫరా చేసేది దక్షిణ అమెరికాలోని దాని మిత్రదేశాలని వెనుజులా వర్గాలు విమర్శిస్తున్నాయి.

అసలు కారణం ఏమిటి?

అమెరికా సైన్యం మోహరింపునకు రెండు ప్రధాన కారణాలున్నాయి. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలున్న దేశం. తన అనుకూల ప్రభుత్వాన్ని వెనుజులాలో అధికారంలోకి తీసుకొచ్చి, తద్వారా ఈ వనరులను కాజేయాలని అమెరికా చూస్తుంది. వెనుజులాలోని మదురో ప్రభుత్వం అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిలబడింది. తమ దేశ ప్రయోజనాలే ముఖ్యమని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రష్యా, చైనా వంటి అమెరికా ప్రత్యర్థులతో సంబంధాలు పెంచుకుంది. దీన్ని సహించలేకే అమెరికా తన సైన్యాన్ని మోహరించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అమెరికా చర్యలకు పలు దేశాల ఖండన

అమెరికా సైన్యాన్ని మోహరించడాన్ని పలు దేశాలు ఖండించాయి. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్బామ్ తీవ్రంగా నిరసించారు. "దురాక్రమణకు వ్యతిరేకం. ఇది మా రాజ్యాంగంలోనే ఉంది" అని స్పష్టం చేశారు. అమెరికా చర్యలను నిరసిస్తూ వెనిజులాలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. బ్రెజిల్, మెక్సికో, చిలీ కమ్యూనిస్టు పార్టీలు అమెరికా చర్యను ఖండించాయి. ఈ ఉద్రిక్తతలతో వెనుజులాతో ఆర్థిక, ఇంధన సంబంధాలున్న కరేబియన్ దేశాలు వాణిజ్యం, చమురు సరఫరాలకు అంతరాయం కలుగుతుందని, ఈ ప్రాంతంలో అస్థిరత ఏర్పడుతుందని ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

పింఛన్లు తొలగించి మా పొట్టకొట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన కార్యక్రమానికి ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామయ్య హాజరై మాట్లాడారు. కడప కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వద్ద వికలాంగులు ధర్నా చేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వై.నగేష్ పాల్గొని మద్దతు తెలిపారు. ఆదోనిలో మున్సిపల్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం వద్ద వికలాంగులు ధర్నా చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో కలెక్టరేట్ ఇరువైపులా గేట్లను పోలీసులు మూసివేసి వికలాంగులను లోపలికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. అనంతరం వికలాంగుల విజ్ఞప్తి మేరకు కొద్దిమందిని లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పలుచోట్ల ఆర్‌డిఒ కేంద్రాలు, మున్సిపల్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో కూడా వికలాంగులు ధర్నా చేశారు.

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఎస్ఎస్ ధ్వంసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో లక్షలాదిమందికి ఓటు హక్కు లేకుండా చేస్తున్నారని తెలిపారు. అదే తరహా పన్నాగాన్ని త్వరలో ఎన్నికలు జరగనున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్లో అమలుకు కుట్ర జరుగుతోందన్నారు. బీహార్‌లో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఇండియా వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓట్ల అంశంపై సుప్రీంకోర్టులో తమ పార్టీ ఇప్పటికే పిటిషన్ వేసిందని గుర్తు చేశారు. ఆధార్ ద్వారా ఓటు పొందాలన్న తీర్పును కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారు

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని రాజా ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టడం దీనికి నిదర్శనమన్నారు. వామపక్ష ఐక్యత, బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చండీగఢ్‌లో సిపిఐ 25వ జాతీయ మహాసభ జరగనుందని, పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ ప్రదర్శన, 24, 25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల జారీ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నాడో సమాచారం వెంటనే ప్రభుత్వానికి చేరుతుందని వివరించారు. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 29,797 చౌక ధరల దుకాణాల ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమలను ప్రజలకు అవసరాన్ని బట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇ-పోస్ మిషన్లను అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. కొండప్రాంతాలు, దూరప్రాంతాల వారికి సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తున్నట్టు తెలిపారు. కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం స్థానిక సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ తూర్పు, పెనమలూరు ఎంఎల్‌ఎలు గద్దె రామ్మోహనరావు, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణకు రూ.8 కోట్ల నిధులు

రాష్ట్ర వ్యాప్తంగా 1,46,21,223 ఉన్న రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్‌కార్డుల ముద్రణకు ప్రభుత్వం రూ.8 కోట్ల నిధులు మంజూరుకు పరిపాలనాపరమైన అనుమతులిచ్చింది. ఈ మేరకు సోమవారం జిఓ ఆర్‌టి నెంబరు 56ను విడుదల చేసింది. కొత్త కార్డులు నిరంతరంగా ముద్రించబడతాయని జిఓలో స్పష్టంగా పేర్కొంది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2025-26 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 25/08/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-09-2025 as shown below:

Br.Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital,Rajeswari Nagar, Kurnool, AP- 518 002, Ph.0851-274331:- 22986400017210,22986400016808,22986400017087,22986400017079,22986400016550,22986400016170,22986400016352,22986400016089,22986400005926,22986900000815,22986400017905,22986400017913,22986900001193,22986400019133,22986900000120,22986400018788,22986400018796.

Br. Narukullapadu: Door No. 3-106,Gandhi Bomma Veedhi, Narukullapadu Village, Amaravati Mandal, Guntur, Andhra Pradesh- 522 016, Ph. No. 08500228484 :- 22846400037719.

Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400083803,16836400087168,16836400086665,16836400085204,16836400084256,16836400083647,16836400087473,16836400084488,16836400086509,16836400085485,16836400084025,16836400087200,16836400087150,16836400087101,16836100077741,16836400087218,16836400076609,16836900003145,16836900001990.

Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Andhra Pradesh, Ph. No. 086628 22080 :- 22636400071259.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari, Andhra Pradesh- 533 101 Ph. No. 91-883-2461457 :- 13415600003276,13416100116329,13416100116337,13416400053875,13416400055615,13415600003102,13416400051473,13416400052943,13416400055748,13416400056621,13416400056639,13416400056647,13416400056654,13416400056662,13416400057355,13415600003342,13416100115222,13416900001630.

Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, Andhra Pradesh -522 503 Ph: 08645259113:- 22866900000157,22866100006079,22866400037204,22866400037477,22866400037618,22866100006681.

Br. Vizianagaram: Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446900000843,23446400031587,23446400030274,23446400032585,23446400030399,23446400027197.

Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh- 532001 Ph: 7012045140 :- 23436400029731,23436400037007,23436400034939,23436400036157,23436400024302,23436400040456,23436400038005,23436400036538,23436400024310,23436400043567,23436400038013,23436400040217,23436400033436,23436400040274,23436400038757,23436400037288,23436400037528,23436400040290,23436400040639,23436400037452,23436400034061,23436400037841,23436400036363,23436400036512,23436400020698,23436900000208,23436400037825,23436400037726,23436400040753,23436900000216,23436900000455,23436400044508,23436400035365,23436900000711,23436900000471,23436900000570,23436400038880,23436400041231,23436400037858,23436900000737,23436400033402,23436400016415,23436400024674,23436400037544,23436400032883,23436400040183,23436400027024,23436400040258,23436400035357,23436400040241,23436900000307,23436400039540,23436400034699,23436400022827,23436400041389,23436400039771,23436400033709,23436400022835,23436400031745,23436400040431.

Br. Nidumukkala: 6-212,Beside Anjaneya Swamy Temple, Main Road, Nidumukkala, Tadikonda Mandal, Guntur, Andhra Pradesh -522016 Ph. No. 9966295666 :- 22876400024219,22876400025521,22876400019862,22876400019870.

Br. Koppuravuru: 6-90, Opp to Ananjaneya Temple, Pedekakani Mandal, Koppururavuru, Guntur, Andhra Pradesh- 522 508:- 22856400067533,22856400086434,22856400051859,22856400088695,22856400088703,22856400077508,22856900000836,22856100002145.

Br. Visakhapatnam / Madhurawad: HIG -1262, PM Palem, Madhurwada, Visakhapatnam, Andhra Pradesh- 530 041 :- 23526400009665,23526400009681,23526400005754,23526400009673,23526400000279,23526900000099,23526400005887,23526400005895,23526400010564.

Br. Prodattur: Door No.22/296, Gandhi Road, Revenue Ward No.22, Prodattur, Cuddapah, AP- 516360 :- 23716400008821.

Br. Nandyal: Sujoy Paradise, H NO: 26/613E, Near Y Junction, Nandyal, Andhra Pradesh- 518 502 :- 23686400009287,23686900000240,23686900000646,23686400007844,23686400008057,23686400008420,23686400009246,23686400008172,23686400008180,23686400005988,23686400006010,23686400010210,23686400010202,23686400010269,23686400010517,23686400004353,23686400008875,23686400008644,23686400005038,23686400002894,23686400005681,23686400005707,23686400004346.

Br. Palamaner : Ground Floor, D. No. 6-1/2, Madanapalli Road, Sai Nagar, Gangavaram, Palamaner, Chittoor-517 408 :- 25026400003626,25026400004913,25026400004996.

Br. Visakhapatnam / Sujatha Nagar : Door No: 7 -190/1/15, Chankya Nagar, BRTS Road, Sujatha Nagar, Pendurthi Mandal, Visakhapatnam, AP-530 051:- 25496400002730,25496400003209,25496400002482,25496400003241,25496400003258,25496400004033,25496400004447,23436400041389,23976400027839,25495100000028,25496400000536,25496400001641,25496400006608,25496400002946,25496400006350,25496400006491,25496100000349.

Br. Dharmavaram: Geetha Nagar, Sri Sathya Sai Dt, Dharamavaram, Andhra Pradesh- 515 671 :- 25546400000322.

Br. Eluru: Door No: 23B-9-16/1,2 BKL Road, R.R Pet, Eluru, West Godavari, Andhra Pradesh- 534 002:- 25206400001370,25206400004523,25206400003798,25206400004614.

Bangalore 25-08-2025 Vice President & Zonal Head

జీవన సౌరభం

విలువ కోసం విలువలేని చోట ప్రయత్నించడం ఉన్న విలువను వదులుకోవడమే అవుతుంది.

మీ కోసం

వంకాయ కూర వండేటప్పుడు రెండు చుక్కల నిమ్మరసం పిండితే కూర రంగు మారదు, రుచిగా కూడా ఉంటుంది.

చందాల వసూలు

నగరంలో ఒక చోట ట్రాఫిక్‌లో రోడ్డుకు అడ్డంగా నిలబడి వచ్చి పోయే వాహనాలను ఆపుతూ పది పన్నెండేళ్ల వయస్సు గల పిల్లలు వినాయక చవితి చందాలు వసూలు చేస్తున్నారు. చాలామంది వాహనదారులు పిల్లలపై చిరాకు పడుతున్నారు. కొంతమంది వాహనాలు ఆపి డబ్బులు ఇస్తున్నారు. మరి కొంతమంది ఆపకుండా వెళ్ళిపోతున్నారు. ఇంతలో ఒక వాహనదారుడు చాలా వేగంగా వస్తున్నాడు. అతన్ని ఆపడానికి చందాలు వసూలు చేసే ఒక బాబు వాహనానికి ఎదురుగా వచ్చాడు. ఈ హఠాత్ పరిణామంతో వాహనదారు సడన్ బ్రేక్ వేశాడు. అంతే, బైక్ పైనుండి కింద పడిపోయాడు. రెప్పపాటు క్షణంలో జరిగిన సంఘటన వలన ఆ బాలుడు కూడా భయపడ్డాడు. అప్పుడు అక్కడే ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు రామచంద్రయ్య వచ్చి ఆ వాహనదారున్ని లేవనెత్తాడు. దెబ్బలేమీ తగల్లేదు గాని, వాహనానికి మాత్రం కొన్ని సొట్టలు పడ్డాయి.

ఆ వాహన దారు, చుట్టుపక్కల వాళ్ళ అంతా ఏకమై పిల్లలపై కోపగించుకున్నారు .రామచంద్రయ్య వారిని, నిలువరిస్తూ 'మీరు వెళ్లండి నేను పిల్లలతో మాట్లాడతానని' పంపించి వేశారు. అక్కడ చందాలు వసూలు చేస్తున్న పిల్లలతో 'మీరు వచ్చిపోయే వాహనాలను అలా రోడ్డుకు అడ్డంగా నిలబడి ఆపుతూ చందాలు వసూలు చేయడం సరికాదు. అనవసరమైన ప్రమాదాలు జరుగుతాయి. మనకు చేతనైన స్థాయిలో వినాయక చవితిని జరుపుకోవాలి. ఇలా వాహనదారులకు ఇబ్బందులు కలగజేస్తూ చందాలు వసూలు చేయకూడదు. మీకు అవసరమైన వినాయక విగ్రహాన్ని నేనే ఇస్తాను. ఇకపై రోడ్డుపైకి వచ్చి చందాలు వసూలు చేయకండి' అని హితబోధ చేశారు. పిల్లలు కూడా తాము చేస్తున్న తప్పును తెలుసుకున్నారు. 'అవును తాతయ్య! ఇకపై రోడ్డుపైకి వచ్చి వాహనాలు ఆపి చందాలు అడగం. మమ్మల్ని క్షమించండి' అంటూ అక్కడ నుంచి వెళ్లిపోయారు.

- మొర్రి గోపి, కవిటి, శ్రీకాకుళం జిల్లా.
88978 82202.

తెలుపంటే తెలుసుకో!

పాలు తెలుపు
పెరుగు తెలుపు
వరి అన్నం తెలుపు
వడియాలు తెలుపు

సుద్దముక్క తెలుపు
వెన్న ముద్ద తెలుపు
ముగ్గు తెలుపు
ముత్యం తెలుపు

వెండి గిన్నె తెలుపు

వెన్నెలెంతో తెలుపు
మరుమల్లెలు
తెలుపు
మరమరాలు
తెలుపు

చందమామ తెలుపు
చుక్కలు తెలుపు
పావురం తెలుపు
కుందేలు తెలుపు

మంచు వాగులు తెలుపు
మంచి మనసులు తెలుపు



శాంతికి సంకేతం తెలుపు
స్వచ్ఛతను తెలుపు, తెలుపు!

- జె.శ్యామల,
హైద్రాబాద్,
99896 01113.

నేను గీసిన బొమ్మ



దాసరి మన్విత బ్లెస్సీ, 3వ తరగతి,
సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కోవూరు మండలం, నెల్లూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సమాజం కోసం తమ వంతుగా ...

వృత్తి బాధ్యతల్లో తలమునకలవుతున్నా, కొంతమంది సమాజ సేవ కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తారు. మానవతకు అద్దం పట్టే పనులు చేస్తారు. అలాంటి వాటిలోని వారే ఈ ముగ్గురు వ్యక్తులు. తెలంగాణ ఆర్టీసీలో కండక్టర్, డ్రైవర్, స్టోర్ అటెండర్ బాధ్యతల్లో ఉన్న అనిత (48), సత్యనారాయణ (60), రాములు ఎవరికి వారే విశిష్ట వ్యక్తిత్వం గలవారు. వారి సేవకి డిపార్ట్‌మెంట్ నుండే కాక, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా సత్కారాలు అందుకున్నారు.

సత్యనారాయణ

ఖమ్మం జిల్లాకు చెందిన పొద్దుటూరి అనిత, తలసేమియా బాధిత పిల్లల కోసం స్వయంగా ఒక సంస్థనే నడిపిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం తన జీవితంలో జరిగిన ఓ సంఘటన ఆమెని ఈ సేవకి సిద్ధం చేసింది. తలసేమియాకి గురైన తన బంధువుల బిడ్డని కాపాడుకునేందుకు ఆ కుటుంబం పడిన కష్టాలు ఆమె స్వయంగా చూసింది. 'ఆ సమయంలో నేను ఏమీ చేయలేకపోయాను. ఆ తల్లిదండ్రులను మాత్రం ఎప్పటికీ మర్చిపోలేను. అప్పుడే బిడ్డ ఆరోగ్యం కోసం ఏ కుటుంబం ఇంతలా బాధపడకూడదని నిర్ణయించుకున్నాను' అని అనిత ఆ రోజులని గుర్తు చేసుకున్నారు.

2010లో అనిత, 'సంకల్ప్' పేరుతో ప్రారంభించిన సంస్థ ద్వారా వందలాది రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తం, ఔషధాలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. తనకు చేయూతనందించే భర్త రవిచంద్ర కూడా ఏకమయ్యారు. సంస్థ అందించే సాయంతో 248 చిన్నారులు తమ జీవితాలను బాగు చేసుకుంటున్నారు. ఆ పిల్లల బాగోగుల కోసం అనిత స్వయంగా వారు ఉండే గ్రామాలకు వెళ్లి మరీ సాయం చేస్తారు. సమయానికి రక్తమార్పిడి జరిగేలా చూస్తారు. పిల్లల వైద్యం కోసం తక్కువ ఖర్చుతో కూడిన ఎముక మజ్జ మార్పిడి కోసం వివిధ ఆస్పత్రులతో చర్చలు జరపడం అనిత దినచర్యలో ఒకటి. ఆమె చేసిన సేవలకు ప్రతిఫలంగా ఇప్పటికి 12 మంది పిల్లలు కొత్త జీవితాన్ని పొందారు. నిధులు కొరత వచ్చినప్పుడు తన సొంత జీతం నుంచి ఖర్చు చేసేందుకు కూడా అనిత వెనకాడరు.

కరీంనగర్ ఆర్టీసీ వర్క్‌షాప్‌లో స్టోర్ అటెండర్‌గా పనిచేసే పుల్లె సత్యనారాయణ పగలంతా వర్క్‌షాప్‌లో పనులు చేస్తారు. సాయంత్రం అయ్యేసరికి తన మోపెడ్‌పై మొక్కల సంచులు పెట్టుకుని నగరం అంతా తిరుగుతారు. బాల్యం నుంచి మొక్కల నాటడం అభిరుచిగా పెట్టుకున్న సత్యనారాయణకి అప్పుడది దినచర్యగా మారింది. దశ వదేళ్లలో లక్షకి పైగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోనే అతని పని ఆగిపోదు. అవి చిగురించేంత వరకు బాధ్యత తీసుకుంటారు. స్వయంగా వాటికి నీళ్లు పోస్తారు. చుట్టూ గ్రిల్స్ అమరుస్తారు. ఇవన్నీ సొంత డబ్బులతోనే చేస్తారు. అతను నాటిన మొక్కలు ఇప్పుడు కరీంనగర్‌లో చాలాచోట్ల కనిపిస్తాయి. మొక్కల పెంపకం, పర్యావరణ సంరక్షణపై తన మోపెడ్‌పై లౌడ్‌స్పీకర్ ద్వారా ప్రచారం కూడా చేస్తారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపార్ట్‌మెంట్ డ్రైవర్ రాములు, పగలు విధుల్లో సాయంత్రాలు కళారంగ బాధ్యతల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు. 2019లో మహాకవి సి నారాయణరెడ్డి పేరుతో కళాపీఠం ప్రారంభించారు. అందులో సాంస్కృతిక కార్యక్రమాలు, పలు సామాజిక సేవలకు పెద్ద పీట వేస్తున్నారు. ప్రతి ఏడాది వివిధ జిల్లాల నుంచి పది మంది కవులను సత్కరించడం విధిగా పెట్టుకున్నారు. అలాగే ఆర్టీసీ డ్రైవర్‌గా రిటైర్ అయి, యాక్సిడెంట్ ఫ్రీ హిస్టరీ వున్న వారిని ప్రత్యేకంగా సత్కరిస్తారు. ఈ ఏడాది జూన్‌లోనే సికింద్రాబాద్ డిపో నుండి 11 మంది డ్రైవర్లని రవీంద్ర భారతిలో సత్కరించారు.

రాములు గురించి ఇంతవరకు చెబితే సరిపోదు. కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళితే అంటే 2001లో తన సొంత జిల్లా నాగర్ కర్నూల్‌లోని రాచాలపల్లి ప్రభుత్వ బడిని దత్తత తీసుకున్నారు. ఏడాదికి రెండు సార్లు బట్టలు, పుస్తకాలు, పంపిణీ చేస్తున్నారు. కళారంగ ప్రయాణంలో 55 మంది కవులు, రచయితలను సత్కరించిన రాములు, సినారె 100వ పుట్టినరోజు కల్లా 100 మందిని పురస్కారాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ముగ్గురూ తమ విధి నిర్వహణ ముగిసిన క్షణం నుండే ఇలా సేవారంగంలో నిమగ్నమవ్వడం ఎంతో ఆదర్శనీయం. అనుసరణీయం.

భర్తతో అనిత

ఫ్రిజ్ నిర్వహణ ఇలా ...

ఫ్రిజ్, ఏసీ వంటి ఎలక్ట్రిక్ వస్తువులను సరైన విధానంలో వినియోగించుకోవాలి. అప్పుడే అవి ఎక్కువకాలం మన్నుతాయి.

ఖాళీగా ఉంచొద్దు : చాలామంది రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ సామాన్లు పెట్టడం వల్ల ఎలక్ట్రిసిటీ ఎక్కువ ఖర్చవుతుందని భావిస్తారు. అది కరెక్టు కాదు. ఫ్రిజ్‌కు థర్మల్ మాస్క్ చాలా అవసరం. థర్మల్ మాస్క్ సరిగ్గా ఉన్నప్పుడే కూలింగ్ సరిగ్గా ఉంటుంది. తక్కువ సామాన్లున్న ఫ్రిజ్‌ను ఓపెన్ చేసినప్పుడు బయట ఉండే వెచ్చదనం లోపలుండే ఆహార పదార్థాలను గ్రహిస్తుంది. దాంతో రిఫ్రిజిరేటర్ పనితీరు సరిగ్గా ఉండదు. ఫ్రిజ్‌లో పెట్టడానికి ఎక్కువ సామాన్లు లేకపోతే ఖాళీ బాటిల్సయినా ఉంచాలి. అప్పుడు థర్మల్ మాస్క్ పెరిగి ఫ్రిజ్ పనితీరు బాగుంటుంది.

క్లీనింగ్ : ఫ్రిజ్ నిర్వహణలో క్లీనింగ్ ప్రాసెస్ చాలా ముఖ్యం. మనకు తెలియకుండా ఎంతో దుమ్ము లోపల, బయట ఉండిపోతుంది. కాబట్టి మూడు నెలలకు ఒకసారైనా ఫ్రిజ్‌ను డీప్ క్లీన్ చేయాలి. ఫ్రీజర్‌కు పట్టిన ఐస్ మొత్తం కరిగే వరకు అలా వదిలేయాలి. చాకు, ఇతర వస్తువులతో ఐస్‌ను తొలగించే ప్రయత్నం చేయకూడదు.

కాయిల్స్ : బయట భాగంలో ఉండే కాయిల్స్ ఫ్రిజ్ లోపల ఉండే వేడిని బయటకు పంపుతాయి. ఈ కాయిల్స్ నిండా దుమ్ము చేరితే వేడి బయటకు వెళ్లదు. కాబట్టి కాయిల్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.

డోర్స్ : ఫ్రిజ్ తలుపులు ఎప్పుడూ మూసే ఉంచాలి. ఎక్కువ డస్ట్ పట్టినప్పుడు డోర్ సీల్ కావడానికి సమయం పడుతుంది. కాబట్టి డోర్ భాగంలోని సీల్స్‌ను పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. బేకింగ్ సోడాను నీటిలో కలిపి టూత్ బ్రష్‌తో శుభ్రం చేస్తే దానిపై ఉండే దుమ్ము తొలగిపోతుంది. డోర్ సులువుగా సీలవుతుంది. కరెంటు వృథా కాదు. ఫ్రిజ్ పనితీరు మెరుగవుతుంది.

టెంపరేచర్ చెక్ : రిఫ్రిజిరేటర్ పూర్తిగా ఉష్ణోగ్రతలపై ఆధారపడి పనిచేస్తుంది. ఫ్రిజ్ టెంపరేచర్ 37-38 డిగ్రీల ఫారెన్ హీట్‌లో ఉండాలి. ఫ్రీజర్ జీరో డిగ్రీలో ఉండాలి. అప్పుడే ఫ్రిజ్ సరైన తీరులో పని చేస్తుందని అర్థం. లోపలి భాగంలో ఉష్ణోగ్రతలను చెక్ చేస్తూ ఉండడం వల్ల ఫ్రిజ్ పనితీరును తెలుసుకోవచ్చు.

వెంట్స్‌ను బ్లాక్ చేయొద్దు : రిఫ్రిజిరేటర్‌లో చల్లదనాన్ని ఇవ్వడానికి కొన్ని రకాల వెంట్స్ ఉంటాయి. చాలామంది షీట్స్, ఇతర వస్తువులతో వెంట్స్‌ను మూసేస్తారు. అలా చేస్తే ఆహార పదార్థాలకు కూలింగ్ అందదు. కూలింగ్ తగ్గి టెంపరేచర్ పెరుగుతుంది. పదార్థాలు పాడవుతాయి.

– కొన్ని రకాల రిఫ్రిజిరేటర్లకు మెయింటెనెన్స్ గైడ్ ఇస్తారు. వాటిని తప్పక పాటించాలి. అన్ని రిఫ్రిజిరేటర్లు ఒకే విధంగా ఉండవు. కాబట్టి రిఫ్రిజిరేటర్ పనితీరుపై పూర్తి అవగాహనతో ఉండాలి.

కార్మికుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించండి

నిర్మాతలకు
తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి సూచన

'తెలుగు సినిమా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించండి. వారి మంచీ-చెడులను చూసుకోవాల్సిన బాధ్యత కూడా మీదే. త్వరలోనే కార్మికులతో కూడా భేటీ అవుతా. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. పరిశ్రమలోని అందరూ బాగుంటేనే మంచి జరుగుతుంది. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భావన ఉంటే అభివృద్ధి సాధించలేము. అందరూ కల్సి కష్టపడితేనే పరిశ్రమ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. అందుకనే నా వంతుగా కార్మికులు-మీ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించా. తెలంగాణా ప్రభుత్వం నుంచి ఇండస్ట్రీకి పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లింది. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించా. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఓ పాలసీ తీసుకొస్తే బాగుంటుంది. సినీ కార్మికులను, నిర్మాతలను మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదు. పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ సినిమాల షఉటింగ్ కూడా జరుగుతున్నాయి. తెలుగు చిత్రాల షఉటింగ్ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమని ఉంచడమే నా ధ్యేయం' అని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తనను కలిసి నిర్మాతలతో ఆయన కాసేపు మాట్లాడారు. సిఎంను కలిసిన వారిలో దిల్‌రాజు, అల్లు అరవింద్, సురేష్‌బాబు, డివివి దానయ్య, త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్‌రెడ్డి వంగా, అనిల్ రావిపూడి తదితరులు ఉన్నారు.

30న షార్జాలో 'గామా' వేడుకలు

ఈ నెల 30న దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో గామా (గల్ఫ్ అకాడమీ మూవీ అవార్డ్) -5వ ఎడిషన్ వేడుకలు జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఆకట్టుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా గామా సిఇఒ సౌరభ్ కేసరి తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కర్టన్ రైజర్ ఈవెంట్‌లో ఈ వేడుకలకు జ్యూరీ సభ్యులుగా దర్శకులు ఎ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్‌తోపాటుగా కథానాయికలు ఫరియా అబ్దుల్లా, మానస వారణాసి, దక్ష నాగర్కర్, నటుడు వైవా హర్ష తదితరులు హాజరయ్యారు. సౌరభ్ కేసరి మాట్లాడుతూ 'కళలు, కళాకారులపై ఉన్న అభిమానంతో మొదలైన వేడుకలను భవిష్యత్తులో ఇతర దేశాల్లోనూ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జ్యూరీ సభ్యుల సహకారంతో ప్రతిభావంతులకు పురస్కారాలను అందజేస్తామన్నారు. కథానాయకులు, దర్శకులు, సంగీత దర్శకులు, గాయకులతోపాటు ఇతర విభాగాలకు చెందిన సినీ ప్రముఖులు కూడా ఈ వేడకలకు హాజరవుతున్నారని వివరించారు.

విశ్రాంతి తీసుకుంటాను..

మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ తన డైరెక్షన్ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నట్టు ప్రకటించారు. 41 ఏళ్ల సినిమాటిక్ ప్రయాణం తర్వాత తన 100వ చిత్రంతో దర్శకత్వం నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. మలయాళంలో రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రియదర్శన్, హిందీ సినిమాలలో 'హేరా ఫేరీ', 'భూల్ భులయ్యా', 'హంగామా' వంటి అద్భుత హాస్య చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. తెలుగులోనూ అక్కినేని నాగార్జునతో 'నిర్ణయం', బాలకృష్ణతో 'గాండీవం' చిత్రాలు తెరకెక్కించారు. ప్రస్తుతం అక్షయ్ కుమార్, పరేష్ రావల్, సంజయ్ దత్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న 'హేరా ఫేరీ 3' సినిమాను ప్రియదర్శన్ డైరెక్ట్ చేస్తున్నారు. అలాగే అక్షయ్ కుమార్‌తో కలిసి 'ఒప్పం' హిందీ రీమేక్ 'హైవాన్' తెరకెక్కిస్తున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత, తన 100వ సినిమాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌తో కలిసి ఒక చిత్రం చేయనున్నట్టు చెప్పారు. 'మొదటి సినిమా నుంచి ఇప్పటివరకు 41 ఏళ్లు గడిచిపోయాయి. డైరెక్షన్ పరంగా నేను పూర్తిగా అలసిపోయాను. నా 100వ సినిమాతో ఈ ప్రయాణానికి ముగింపు పలికే సమయం వచ్చింది' అని ప్రియదర్శన్ ప్రకటించారు.

పసిడితో మెరిసిన మీరాబాయి

కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్

అహ్మదాబాద్: భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చానూ మరో పతకంతో మెరిసింది. కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్స్‌లో రికార్డు బ్రేకింగ్ ప్రదర్శనతో స్వర్ణం కొల్లగొట్టింది. సోమవారం జరిగిన 48 కిలోల విభాగం ఫైనల్లో మీరాభాయి 193 కిలోలు ఎత్తి పసిడి పతకం పట్టేసింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటాలనుకుంటున్న మీరాకు ఈ విజయం బూస్ట్‌లా ఉపయోగపడనుంది. పారిస్ ఒలింపిక్స్‌లో నిరాశపరిచిన మీరాబాయి ఏడాది కాలంగా వెయిట్ లిఫ్టింగ్‌కు దూరంగా ఉంది. కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్స్ కోసం మళ్లీ బరువులు ఎత్తిన ఆమె తన శక్తికి మించిన ప్రదర్శన కనబరచాలనుకుంది. తొలి ప్రయత్నంలో 84 కిలోలు ఎత్తిన మీరా.. రెండోసారి ఏకంగా 109 కిలోలు ఎత్తి విజేతగా నిలిచింది. 'స్వర్ణ పతకం గెలుపొందండం చాలా సంతోషంగా ఉంది. ఏడాది తర్వాత సొంతగడ్డపై గోల్డ్ మెడల్ సాధించ డం ఎంతో ప్రత్యేకంగా ఉంది. ప్రేక్షకులు ఇచ్చిన మద్దతు కొండంత బలాన్నిచ్చింది. నిరంతర శ్రమ వల్లనే ఈ విజయం సాధ్యమైంది. నా కోచ్ సూచనలు, దేశ ప్రజల మద్దతు నాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయి. మరింత ఆత్మవిశ్వాసంతో అక్టోబర్‌లో జరుగబోయే ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు సిద్ధమవుతా...' అని మీరాబాయి తెలిపింది. మలేషియాకు చెందిన ఇరెనే హెన్రీకి రజతం, నికోలే రాబర్ట్స్(వేల్స్)కు కాంస్యం దక్కాయి.

జకోవిచ్ శుభారంభం

మెద్వెదేవ్ ఔట్..
యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

న్యూయార్క్: రికార్డు గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ యుఎస్ ఓపెన్‌లో శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో జకోవిచ్ వరుససెట్లలో అన్‌సీడెడ్, అమెరికాకు చెందిన టెయిన్‌ను చిత్తుచేశాడు. రెండోసెట్ మినహా.. మిగిలిన రెండుసెట్లను సునాయాసంగా విజయం సాధించి రెండోరౌండ్‌కు చేరాడు. ఏకపక్షంగా సాగిన ఈ గేమ్‌లో 7వ సీడ్‌గా బరిలోకి దిగిన జకోవిచ్ 6-1, 7-6(7-3), 6-2తో ఎల్.టెయన్‌ను ఓడించాడు. ఇక ఐదుసెట్ల హోరాహోరీ పోరులో నకాషిమా(అమెరికా) 6-2, 6-7(5-7), 2-6, 6-2, 7-6((10-7)తో జెన్సరీ(ఫ్రాన్స్)ను చిత్తుచేశాడు. ఇక 13వ సీడ్ మెద్వదెవ్(రష్యా) 3-6, 5-7, 7-6(7-5), 6-0, 4-6తో అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే ఓటమిపాలయ్యాడు.

పోలిని, నవార్రో, పెగూలా ముందుకు..

మహిళల సింగిల్స్‌లో స్థానిక క్రీడాకారిణులు పెగూలా, నవార్రొతోపాటు పోలిని రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో అమెరికాకు చెందిన 4వ సీడ్ పెగూలా 6-0, 6-4తో షెరీఫ్(కజకిస్తాన్)ను, 10వ సీడ్ నవార్రో 7-6(11-9), 6-3తో వాంగ్(చైనా)ను చిత్తుచేయగా.. 7వ సీడ్, ఇటలీకి చెందిన పోలిని 6-2, 7-6(7-4)తో అలావా(ఆస్ట్రేలియా)ను ఓడించారు. ఇక టాప్‌సీడ్ అర్యానా సబలెంక(బెలారస్) 7-5, 6-1తో డెన్మార్క్‌కు చెందిన మసరోవాను ఓడించి రెండోరౌండ్‌లోకి ప్రవేశించింది.

డ్రీమ్ 11తో బిసిసిఐ కటీఫ్

న్యూఢిల్లీ : భారత క్రికెట్‌కు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11తో బిసిసిఐ ఒప్పందం రద్దు చేసుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో బిసిసిఐ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో సంబంధాలు కొనసాగించబోమని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. దేశంలో అమలులో ఉన్న చట్టాలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించబోమని, భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో బిసిసిఐకి ఎలాంటి సంబంధం ఉండబోదని స్పష్టం చేశారు. డ్రీమ్ 11 మూడేళ్ల కాలానికి 2023లో బిసిసిఐతో రూ.358 కోట్లతో ఈ ఒప్పందం చేసుకుంది. ఒప్పందం ప్రకారం చట్టపరమైన కారణాలతో మధ్యలో స్పాన్సర్‌షిప్‌ను వదిలేసినా.. ఎలాంటి జరిమానా పడకుండా నిబంధన ఉన్నట్లు సమాచారం. మరోవైపు పలు ఐపిఎల్ ఫ్రాంచైజీలకూ డ్రీమ్ 11 స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ జట్లు కూడా ఇప్పుడు సంబంధాలు తెంచుకునే అవకాశాలున్నాయి.

ఆద్యంతం.. ఉత్సాహభరితం

రెండోరోజూ హోరాహోరీగా క్రీడాపోటీలు
పర్యవేక్షించిన శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - ఎస్‌వి క్యాంపస్ (విశాఖ)

అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు రెండవ రోజు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఎస్‌వియులోని తారకరామా స్టేడియం, ఎస్‌వి స్కూల్ క్యాంపస్, ఎస్‌వియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వివిధ క్రీడాపోటీలను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సోమవారం పర్యవేక్షించారు. తొలుత తిరుపతి ఎస్‌వి స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో నాలుగు జోన్లు నుంచి 89 మంది మెన్ అండ్ ఉమెన్ ఆర్చర్‌లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కాంపౌండ్, రికర్వ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో జరిగిన పోటీలను శాప్ డైరెక్టర్లతో కలిసి శాప్ చైర్మన్ పర్యవేక్షించారు. అలాగే ఎస్‌వియు తారకరామా స్టేడియంలో రెండవ రోజు జరిగిన అథ్లెటిక్స్ పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో నాలుగు జోన్ల నుంచి 80 మంది మెన్ అండ్ ఉమెన్ అథ్లెట్‌లు పాల్గొన్నారు. 100 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్‌లో అథ్లెట్‌లు తమదైన శైలిలో ప్రతిభ కనబరిచారు.

రసవత్తరంగా బాక్సింగ్ పోటీలు..

ఎస్‌వియులోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ హాలులో బాక్సింగ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. శాప్ చైర్మన్ నాయుడు అధ్యక్షతన ప్రారంభించిన బాక్సింగ్ పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహ యాదవ్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. మెన్ బాక్సింగ్‌లో 42మంది, ఉమెన్ బాక్సింగ్‌లో 39 మంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ పోటీలు..

ఎస్‌వి క్యాంపస్ స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్ పోటీలు, ఆర్చరీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. అలాగే శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో కబడ్డీ పోటీలు ఆద్యంతం అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు రవీంద్రనాథ్, సంతోష్ కుమార్, రజినీ పాల్గొన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68